ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం — కొత్త వారికీ మీడియా అవకాశం

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

బుధవారం, 25 నవంబర్ 2026 | Wednesday 25 November 2026 | హైదరాబాద్

సంపుటి: 28 సంచిక: 213 | Vol.No 28 Issue No .213 | Hyderabad

పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

www.visionandhra.in



కాంగ్రెస్‌లో క్రమశిక్షణపై చర్చ

- ఒకే ప్రమాణం అందరికీ వర్తించాలని రాజకీయ వర్గాల్లో చర్చ
- అధిష్టానం నిర్ణయాలపై ప్రశ్నలు

సురేఖ, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాలపై భిన్న అభిప్రాయాలు,

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 24, విజన్ ఆంధ్ర:

రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు క్రమశిక్షణ అంశంపై విస్తృత చర్చకు దారితీశాయి. మాజీ మంత్రి కొండా సురేఖ విషయంలో తీసుకున్న నిర్ణయం, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యల విషయంలో జరుగుతున్న పరిణామాలను పోల్చి చూస్తూ రాజకీయ వర్గాల్లో భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

02



కృష్ణా జలాలపై
మళ్లీ ప్రతిష్టంభన..

తేలని నీటి వాటాల పంచాయితీ

తుది నిర్ణయం లేకుండానే ముగిసిన KRMB త్రిసభ్య కమిటీ సమావేశం

– 19 ఎం 21 టీఎంసీల డిమాండ్లతో సాగిన వాదనలు

పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై కూడా చర్చ – స్పష్టత ఇవ్వని ఏపీ అధికారులు

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 24, విజన్ ఆంధ్ర:

హైదరాబాద్‌లో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (KRMB) త్రిసభ్య కమిటీ సమావేశం ఎలాంటి తుది నిర్ణయం లేకుండానే ముగిసింది. కృష్ణా జలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నీటి కేటాయింపుల అంశం మరోసారి వాయిదా పడింది.

ఈ సమావేశంపై రెండు తెలుగు రాష్ట్రాల రైతులు, ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూశారు. తాగునీరు, సాగునీటి అవసరాలకు నీటి కేటాయింపులపై ఏదైనా స్పష్టత వస్తుందని భావించారు. కానీ మరోసారి నిరాశే ఎదురైంది.

02



హైదరాబాద్‌కు మరో సరికొత్త
రవాణా విప్లవం

- PRTS పై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష
- కూకట్‌పల్లి నుంచి బయోడైవర్సిటీ వరకు, బేగంపేట నుంచి రాణిగంజ్ వరకు PRTS ఫేజ్-1
- కోహెడ ఫ్రూట్ మార్కెట్, IIIT ఫుట్ బ్రిడ్జి, చెరువుల పునరుద్ధరణపై స్పష్టమైన ఆదేశాలు
- నాగ్‌తలో రాజీ వద్దు - మార్కెట్‌తో పాటు రోడ్లు కూడా పూర్తి చేయాలని సీఎం ఆదేశం

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 24, విజన్ ఆంధ్ర:

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & పట్టణాభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష ముగిసింది. సచివాలయంలో సుదీర్ఘంగా జరిగిన ఈ సమీక్షలో కోహెడలో ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్, IIIT జంక్షన్ వద్ద ఫుట్ బ్రిడ్జి, హైదరాబాద్‌లో PRTS



(Personal Rapid Transit System) ఫేజ్-1, చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, మెట్ల బావుల పునరుద్ధరణ వంటి కీలక అంశాలపై సీఎం చర్చించారు. ప్రతి అంశంపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

12



ప్రజాభవన్‌లో
అర్ధరాత్రి భేటీ

- నూతన ఏఐసీసీ కార్యదర్శి సందీప్‌తో రాజగోపాల్, అనిరుధ్ రెడ్డిల సమావేశం
- పార్టీని, ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించడం సరికాదని స్పష్టం చేసిన ఇన్‌చార్జి
- ఇకపై బహిరంగ వ్యాఖ్యలు చేయబోమని హామీ ఇచ్చిన ఇద్దరు ఎమ్మెల్యేలు



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 24, విజన్ ఆంధ్ర:

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ నూతన ఏఐసీసీ కార్యదర్శి సందీప్‌తో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి భేటీ అయ్యారు.

సోమవారం అర్ధరాత్రి ప్రజాభవన్‌లో కొత్త ఇన్‌చార్జి

02

పల్నాడు ప్రాజెక్టుపై
మౌనం ఎందుకు?

రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ఘాటు విమర్శలు

- కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆరోపణ
- గురుదక్షిణగా ప్రాజెక్టును ఒప్పుకున్నారా?

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 24, విజన్ ఆంధ్ర:



సోమవారం జరిగిన KRMB మీటింగ్ తర్వాత ఆంధ్రప్రదేశ్ జుచీజ నరసింహ మూర్తి సమావేశంలో ఎక్కడా పల్నాడు ప్రాజెక్టు గురించి ఎలాంటి చర్చలు జరగలేదని మీడియా సమక్షంలో చెప్పారని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. సోమవారం రేవంత్ రెడ్డి అంతసేపు ప్రెస్ మీట్ పెట్టి నాగార్జున సాగర్ వద్ద జరుగుతున్న పల్నాడు ప్రాజెక్టును ఆపుతానని ఎక్కడా చెప్పలేదని హరీష్ రావు విమర్శించారు. KRMB మీటింగ్‌లో ఈ పల్నాడు ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణ ఇంజనీర్లు చెప్పలేదని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి

02

తెలంగాణ మహిళలకు
చిలకపచ్చ చీరలు..

ఈ నెల 26న ప్రారంభించనున్న రేవంత్ రెడ్డి

నవంబర్ 26న తెలంగాణలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ చీరల పంపిణీ

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

02

రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు పైబడిన కోటి మంది మహిళలకు లబ్ధి

గొప్ప తండ్రుల వారసత్వాన్ని
బజారుకీడ్చుతున్న బిడ్డలు

- కవిత, షర్మిల రాజకీయాలపై సర్వత్రా చర్చ
- తండ్రి పేరుతో పదవులు పొంది, తండ్రి కట్టిన కోటనే కూల్చుతున్నారా?
- వారసత్వం అంటే పదవి కాదు, బాధ్యత అని చెబుతున్న ప్రజలు

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 24, విజన్ ఆంధ్ర:

ఇద్దరు గొప్ప తండ్రులకు పుట్టి, ఇద్దరూ తండ్రుల చరిత్రనే బజారుకీడ్చిన కథ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద చర్చగా మారింది.

ఒకరు తెలంగాణను తెచ్చిన ఉద్యమ నాయకుడి బిడ్డ.

ఇంకొకరు ఆంధ్రప్రదేశ్ ను ఏలిన మహానాయకుడి బిడ్డ.

ఇద్దరి తండ్రులు ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నారు. ఇద్దరి





బిడ్డలు మాత్రం ఆ గుడినే కూల్చే పనిలో ఉన్నారనే విమర్శలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఒకరు కవిత, ఇంకొకరు షర్మిల. ఇద్దరి రాజకీయ ప్రయాణాన్ని చూస్తే ప్రజలు ఇదే మాట అంటున్నారు.

తండ్రి కేసీఆర్ అంటే తెలంగాణ చరిత్ర

తండ్రి కేసీఆర్ అంటే తెలంగాణ చరిత్ర. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించి, రాష్ట్రాన్ని సాధించిన

02

కార్తీక పౌర్ణమి వేళ
కల్వకుర్తిలో భక్తి పరవశం

- నిత్య అన్నదానంలో పాల్గొన్న ఎస్పీ జానకి భిక్కు నాయక్ దంపతులు
- వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ
- స్వాములకు స్వయంగా అన్నం వడ్డించిన ఎస్పీ దంపతులు

కల్వకుర్తి, నవంబర్ 24, విజన్ ఆంధ్ర:

నిత్య అన్నదానంలో భాగంగా మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా కల్వకుర్తి పట్టణం భక్తి భావంతో నిండిపోయింది. కల్వకుర్తి పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ



02

హైదరాబాద్‌లో శాంతి భద్రతలు దిగజారాయి

- ప్రభుత్వ తీరుపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఘాటు విమర్శలు
- టెర్రర్ అటాక్ మెసేజ్ లీక్‌పై విచారణ జరపాలి
- మెటా ఆఫీసు దాడిపై సీఎం సమర్థనా?

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,
నవంబర్ 24, విజన్ ఆంధ్ర:

హైదరాబాద్‌లో టెర్రర్ అటాక్స్ ఉన్నాయని నవంబర్ 21, 2026 నాడు జాయింట్ కమిషనర్ పోలీస్ బ్రాంచ్ నుండి పోలీసులు అందరికీ మెసేజ్ పోయిందని బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్



కుమార్ తెలిపారు. ఈ మెసేజ్ కాన్ఫిడెన్షియల్‌గా ఉండాలని, కానీ ఈ మెసేజ్ అన్ని సామాజిక మాధ్యమాల్లోకి వెళ్లిపోయిందని ఆయన అన్నారు. ఈ ఇంటర్నల్ మెసేజ్ బయటికి రాగానే, హైదరాబాద్ పోలీసులు వచ్చి ఇలాంటి పుకార్లు నమ్మకండని చెప్పారని తెలిపారు. డీజీపీ గారు ఏమో ఈ మెసేజ్‌ను వెరిఫై చేయాలని చెప్పారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. అసలు అంతర్గతంగా ఉండాల్సిన మెసేజ్ సామాజిక మాధ్యమాల్లోకి ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇలా వస్తే ప్రజలు భయపడరా అని నిలదీశారు. దీనికి కారకులు ఎవరు? దీని మీద విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

02



అంతర్జాతీయ స్థాయిలో
తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా గ్లోబల్ సమ్మిట్

భారత్ ఫ్యూచర్ సిటీలో సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన శ్రీధర్ బాబు

డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026

సమ్మిట్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం

హైదరాబాద్ శివారులోని భారత్ ఫ్యూచర్ సిటీలో త్వరలో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' ఏర్పాట్లను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా

02



తిరుమల చరిత్రలోనే భారీ విరాళం..

చంద్రబాబు సమక్షంలో రూ. 160 కోట్ల స్వర్ణాభరణాలను సమర్పించనున్న భక్తుడు

తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాలు సమర్పించనున్న అజ్ఞాత భక్తుడు

ఆలయ చరిత్రలోనే అత్యంత భారీ వ్యక్తిగత విరాళంగా నిలవనున్న కానుక

నవంబర్ 26న సీఎం చంద్రబాబు సమక్షంలో టీటీడీకి ఆభరణాల అందజేత

02

కార్తీక పౌర్ణమి వేళ కల్వకుర్తిలో భక్తి పరవశం

జానకి భిక్కు నాయక్ దంపతులు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. శివ గురు స్వామి కార్వంగ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి భిక్కు నాయక్ దంపతులు పాల్గొనడంతో ఆలయ ప్రాంగణంలో భక్తులలో ఎంతో సంతోషం, ఉత్సాహం కనిపించింది. కార్తీక పౌర్ణమి పర్వదినాన జరిగిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తులందరికీ ఎంతో ఆనందాన్ని కలిగించింది. ముందుగా దేవాలయానికి వచ్చిన ఎస్పీ దంపతులను స్వాములు ఎంతో ఆప్యాయంగా స్వాగతం పలికారు. అనంతరం వారిని వెంకటేశ్వర స్వామి దర్శనానికి తీసుకెళ్లడం, అక్కడ పూజారి వేదమంత్రాలతో స్వామివారికి అర్చన చేయించి ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రాల ఘోషతో ఆలయ ప్రాంగణం మొత్తం భక్తిమయంగా మారిపోయింది. స్వామివారి దర్శనం చేసుకున్న తర్వాత ఆలయ చైర్మన్ కల్వ మనోహర్ దంపతులకు శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. అక్కడి నుండి అన్నప్రసాదం నిర్వహించే స్వాముల వద్దకు ఎస్పీ దంపతులు వచ్చారు. ముందుగా శివునికి ఎస్పీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. శివునికి పూలమాలలు వేసి, ధూప దీపాలు వెలిగించి, స్వామివారికి నైవేద్యం అర్పించి హారతులు ఇచ్చారు. ఎంతో భక్తి శ్రద్ధలతో ఎస్పీ దంపతులు పూజలు నిర్వహించడం అక్కడ ఉన్న భక్తులందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ ఎస్పీ దంపతులను శాలువాతో సన్మానించారు. నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహిస్తున్నందుకు ఆనంద్ గౌడ్ ను ప్రశంశించారు. ఈ కార్తీక పౌర్ణమి మంగళవారం రోజు కల్వకుర్తి పట్టణానికి చెందిన ముత్యం యాదవ్ అన్నదాతగా నిలిచారు. అన్నదాతగా నిలిచిన ముత్యం యాదవ్‌ను ఎస్పీ అభినందించారు. అన్నదానం వంటి పుణ్య కార్యక్రమానికి ముందుకు వచ్చినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అనంతరం స్వాములకు ఎస్పీ దంపతులు స్వయంగా అన్నం వడ్డించారు. ఎస్పీ హోదాలో కాకుండా సామాన్య భక్తురాలిగా వచ్చిన ఎస్పీని చూసి స్వాములు, దేవాలయంలో ఉన్న భక్తులు ఆశ్చర్యపోయారు. ఎస్పీగా హుందాతనంగా నడుచుకోకుండా సాధారణ వ్యక్తిగా పూజలు నిర్వహించి, స్వాములకు అన్నం వడ్డించారు. ఎస్పీ దంపతుల ఈ సాధారణత్వం, భక్తి భావం, సేవా గుణం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ ఎంతో ఆకట్టుకుంది. అన్నదానం వంటి పవిత్రమైన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, స్వాములకు అన్నం వడ్డించడం ద్వారా ఎస్పీ దంపతులు భక్తులందరికీ ఆదర్శంగా నిలిచారు. కార్తీక పౌర్ణమి రోజున జరిగిన ఈ కార్యక్రమం కల్వకుర్తి పట్టణ ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శివ గురు స్వాములు అయ్యప్ప గురు స్వాములు హనుమాన్ గురు స్వాములు, జిల్లెల్ల రవి గౌడ్, శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు..

హైదరాబాద్‌లో శాంతి భద్రతలు దిగజారాయి

మెటా ఆఫీసు మీద దాడిని సీఎం సమర్థించారా?

మెటా ఆఫీసు మీద దాడిని స్వయంగా ముఖ్యమంత్రి సమర్థించే స్థాయికి ఈరోజు రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగజారాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. గచ్చిబౌలిలోని మెటా ఆఫీసు మీద దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను పోలీసులు అరెస్ట్ చేసి 3 గంటల్లోనే విడుదల చేశారని ఆయన ఆరోపించారు. కేటీఆర్ మీద అశ్లీల థంబ్‌నెయిల్స్ పెట్టారని మహా న్యూస్ ఛానల్ ఆఫీసు అద్దాలు పగలగొడితే బీఆర్ఎస్ శ్రేణులను 16 రోజులు జైల్లో పెట్టారని గుర్తుచేశారు. రైతులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఒక మెసేజ్‌ను ఫార్వర్డ్ చేసినందుకు నల్ల బాలు అనే వ్యక్తిని అన్నం తింటుంటే లాక్కెళ్లి అరెస్టు చేశారని ఆయన అన్నారు. మెటా ఆఫీసు మీద దాడి చేసిన కాంగ్రెస్ గుండాలకు 3 గంటల్లోనే బెయిల్ వచ్చిందని, రేవంత్ రెడ్డి మెచ్చుకున్నాడని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.

న్జ సల్మాన్ అరెస్ట్‌పై ఆగ్రహం

ఎంఐఎం ఎమ్మెల్సీ వ్యవహారాన్ని బయటపెట్టినందుకే న్జ సల్మాన్‌ను జైలుకు పంపించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సదరు ఎమ్మెల్సీ ఓ అమ్మాయికి అన్యాయం చేశాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ న్జ సల్మాన్ డీజీపీకి ఫిర్యాదు చేశాడని తెలిపారు. అయితే ఈ కేసులో బాధిత మహిళనే అరెస్ట్ చేసి, ఆమెతో ఇవన్నీ సల్మాన్ చేయించాడని బలవంతంగా వాంగ్మూలం ఇప్పించి అతడిని అరెస్ట్ చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారని ఆయన ఆరోపించారు. జైల్లో సల్మాన్‌ను కలిసినప్పుడు తాను ఎవరిని బెదిరించలేదని, తనపై ఉన్న ఆరోపణలకు ఒక్క ఆధారమైనా చూపించాలని కోరుతున్నాడని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా గ్లోబల్ సమ్మిట్

వేదిక నిర్మాణం, ఎక్స్‌పో జోన్, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, అతిథుల వసతి తదితర అంశాలపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమ్మిట్ ఏర్పాట్లను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరిగేలా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పారిశ్రామిక, ఆర్థిక సామర్థ్యాన్ని చాటిచెప్పేందుకు ఈ వేదిక అత్యంత కీలకమని పేర్కొన్నారు. పనులన్నీ సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఈ సదస్సు జరగనుంది. ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా సుమారు 1,500 మందికి పైగా సీఈవోలు, పెట్టుబడిదారులు, దౌత్యవేత్తలు హాజరుకానున్నారు. అలాగే డిఫెన్స్, ఫార్మా, గేమింగ్, ఏఐ వంటి కీలక రంగాల నుంచి 1,000 కంటే ఎక్కువ కంపెనీలు పాల్గొనేలా మల్టీ సెక్టార్ ఎక్స్‌పోను కూడా ఏర్పాటు చేస్తున్నారు. భద్రతా పరంగా ఫేషియల్ రికగ్నిషన్ వంటి అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనుంది.

తిరుమల చరిత్రలోనే భారీ విరాళం..

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ఓ భక్తుడు ఏకంగా 121 కిలోల స్వర్ణాభరణాలను విరాళంగా సమర్పించనున్నారు. తిరుమల ఆలయ చరిత్రలోనే ఇది అత్యంత భారీ వ్యక్తిగత కానుకగా రికార్డు సృష్టించనుంది. ఈ నెల 26న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) ఈ ఆభరణాలను దాత అధికారికంగా అందజేయనున్నారు.ఈ స్వర్ణాభరణాల విలువ మార్కెట్లో సుమారు రూ. 150 కోట్ల నుంచి రూ.160 కోట్ల వరకు ఉంటుందని అంచనా. స్వామివారి నిత్య కైంకర్యాలు, ప్రత్యేక అలంకరణలకు అనుగుణంగా 45 నుంచి 46 రకాల ఆభరణాలతో తొమ్మిది సెట్లను ప్రత్యేకంగా చేయించారు. ఇందుకోసం టీటీడీ అధికారులతో సంప్రదింపులు జరిపి, ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం దాదాపు 15 నెలల పాటు శ్రమించి వీటిని సిద్ధం చేయించారు. ఓ ఎన్నారై పారిశ్రామికవేత్త తాను స్థాపించిన కంపెనీ లాభాల్లో భాగంగా బంగారాన్ని వేంకటేశ్వరస్వామికి ఇవ్వాలని నిర్ణయించారు. శ్రీవారి అనుగ్రహం వల్లే వ్యాపారంలో ఈ స్థాయికి చేరుకున్నానని నమ్మిన ఆయన, తన మొక్కు ప్రకారం లాభాల్లో వాటాను స్వామివారికి బంగారు రూపంలో చెల్లించాలని నిర్ణయించుకున్నారు. అయితే, తన పేరును ఎట్టిపరిస్థితుల్లోనూ బయటకు వెల్లడించవద్దని ఆయన ముఖ్యమంత్రికి విన్నవించి అజ్ఞాతంగా ఉండిపోయారు. ఈ అపూర్వ కానుక సమర్పణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నవంబర్ 26న తిరుమలకు రానున్నారు. స్వామివారి దర్శనం అనంతరం, రానున్న వైకుంఠ ఏకాదశి పర్వదిన ఏర్పాట్లపై టీటీడీ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

తెలంగాణ మహిళలకు చిలకపచ్చ చీరలు..

రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలకు 'ఇందిరమ్మ చీరల' పంపిణీ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి మంది మహిళలకు రామచిలుక రంగు (ప్యారెట్ గ్రీన్) చీరలను అందించనున్నారు. ఆహార భద్రత లేదా రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని 18 ఏళ్లకు పైబడిన మహిళలను ఈ పథకానికి లబ్ధిదారులుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 65 లక్షల మంది, పట్టణ ప్రాంతాలకు చెందిన 35 లక్షల మంది మహిళలు ఉన్నారు. మొత్తం కోటి చీరల్లో 6.30 మీటర్ల పొడవు కలిగిన పాలిస్టర్ చీరలు 95 లక్షలు కాగా, 9 మీటర్ల పొడవు ఉండే పాలీ-కాటన్ చీరలు 5 లక్షలు ఉన్నాయి. స్థానిక చేనేత రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు సిరిసిల్ల తదితర ప్రాంతాల్లోని నేత కార్మికులకు చేతినిండా పని కల్పించే ఉద్దేశంతో ఈ చీరల తయారీ బాధ్యతలను వారికి అప్పగించారు. ఈ పంపిణీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను వినియోగిస్తున్నారు. అర్హులైన మహిళలు తమ గ్రామాలు, వార్డుల్లోని పంపిణీ కేంద్రాల వద్ద రేషన్ కార్డు, ఆధార్ వివరాలను సమర్పించి చీరలను తీసుకోవచ్చు. వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని నవంబర్ 19న ప్రారంభించాలని తొలుత నిర్ణయించినప్పటికీ, అనివార్య కారణాలతో నవంబర్ 26కు రీషెడ్యూల్ చేశారు. జిల్లా కలెక్టర్లు, జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రుల పర్యవేక్షణలో ఈ పంపిణీ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది.

పల్నాడు ప్రాజెక్టుపై మౌనం ఎందుకు?

చంద్రబాబుకు గురు దక్షిణలో భాగంగా ఈ పల్నాడు ప్రాజెక్టును ఒప్పుకున్నారని హరీష్ రావు ఆరోపించారు. అందుకే రేవంత్ రెడ్డి దీనిపై మాట్లాడలేదని, తెలంగాణ ఇంజనీర్లు ప్రశ్నించలేదని ఆయన అన్నారు.

299 టీఎంసీలకు కారణం కాంగ్రెసేనని విమర్శ

అసలు తెలంగాణకు 299 టీఎంసీల నీళ్లు రావడానికి కారణమే కాంగ్రెస్ పార్టీ అని హరీష్ రావు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల్లో 299 టీఎంసీల నీళ్లు చాలు అని ఒప్పుకున్న పాపాత్ములు మీరే కదా అని ప్రశ్నించారు. ఆనాడు సంతకాలు చేసింది ఈరోజు నీ పక్కన ఉన్న మంత్రులే రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన 42 రోజులకే కేసీఆర్ గారు ఢిల్లీకి వెళ్లి ఆ 299 టీఎంసీల నీళ్లు కాకుండా ఇంకా 580 టీఎంసీల నీళ్లు కావాలని ఫిర్యాదు చేశారని హరీష్ రావు గుర్తుచేశారు. అసలు కృష్ణా జలాల్లో తెలంగాణకు మరణశాసనం రాసింది మీరే కదా అని హరీష్ రావు నిలదీశారు.

ఉరి వేయాల్సింది రేవంత్, ఉత్తమ్‌లనే - హరీష్ రావు

ఉరి వేయాల్సింది రేవంత్ రెడ్డిని, ఉత్తమ్ కుమార్ రెడ్డిని అని హరీష్ రావు ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ నాగార్జున సాగర్‌కు పొక్కగొట్టి నీళ్లు తీసుకుపోతుంటే కుంభకర్ణుడిలాగా నిద్రపోయినందుకు నిన్ను ఉరి వేయాలని అన్నారు. కల్వకుర్తిలో, శ్రీశైలంలో నీళ్లు ఉన్నా 24 గంటలు మోటార్లు నడపకుండా 750 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పానికి నీళ్లు పంపించినందుకు నిన్ను ఉరి వేయాలని విమర్శించారు. దేవాదులలో నీళ్లు ఉన్నా ఎత్తకుండా ఏపీకి నీ గురుదక్షిణగా చెల్లించినందుకు, వరంగల్ జిల్లాను కరువులోకి నెట్టినందుకు నిన్ను ఉరి వేయాలని హరీష్ రావు అన్నారు. కేసీఆర్ గారు అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కేంద్ర మంత్రిని నిలదీశారని హరీష్ రావు తెలిపారు. 7 ఏండ్లు అయినా ట్రిబ్యునల్ వేయడం లేదని, కృష్ణా నదిలో తెలంగాణ వాటా మాకు కావాలని అడిగారని చెప్పారు. మీరు నిర్ణయం తీసుకోకపోతే నేను సుప్రీం కోర్టుకు పోవాల్సి వచ్చిందని కేసీఆర్ గారు కేంద్ర మంత్రిని నిలదీశారని హరీష్ రావు అన్నారు.

లెక్కలతో రేవంత్‌పై విమర్శ

చిల్లరగా మాట్లాడే రేవంత్ రెడ్డికి చిల్లరగానే సమాధానం చెప్పాలని హరీష్ రావు అన్నారు. నిన్న రేవంత్ రెడ్డి అతి తెలివితేటలు చూపిస్తూ అతిగా మాట్లాడారని విమర్శించారు. 2024-25 సంవత్సరంలో కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీలు వాడితే, తెలంగాణ 286 టీఎంసీలు వాడిందని, అంటే 28 శాతం నీళ్లు వాడారని తెలిపారు. తెలంగాణ తాత్కాలిక కేటాయింపు 34 శాతమైతే 28 శాతం వాడి పర్సెంటేజ్ దాచి పెట్టి 286 టీఎంసీలు అని చెప్పారని ఆరోపించారు. 2025-26లో ఆంధ్రప్రదేశ్ 771 టీఎంసీలు వాడితే, తెలంగాణ 267 టీఎంసీలు వాడిందని, అంటే 25 శాతమని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అతి తక్కువ వినియోగం ఇదని హరీష్ రావు అన్నారు. 2024-25, 2025-26లో పర్సెంటేజ్ తక్కువగా ఉందని టీఎంసీలు మాట్లాడి, 2026లో పర్సెంటేజ్ ఎక్కువ ఉందని పర్సెంటేజ్ మాట్లాడుతూ అతి తెలివితేటలు చూపించారని విమర్శించారు.

తెలంగాణ వ్యతిరేక నిర్ణయాలపై పోరాడామన్న హరీష్

తెలంగాణ వ్యతిరేక నిర్ణయాలు ఆ నాడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటే మేము పోరాడామని హరీష్ రావు అన్నారు. రాజశేఖర్ రెడ్డి నిర్ణయాలు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని, ఆ నిర్ణయాల్లో మేము భాగస్వాములుగా ఉండదల్చుకోలేదని వెళ్లిపోయామని చెప్పారు. మీరు ఆ రోజు తెలంగాణ ఇస్తామని, రాష్ట్రపతితో ఉభయ పార్లమెంట్ సభలలో చెప్పించడం వల్ల, సోనియా గాంధీ రిక్వెస్ట్ చేయడం వల్ల మేము క్యాబినెట్‌లో చేరామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుందని పార్టీలో చర్చ జరిగితే వైదొలగాలని కేసీఆర్ ఆదేశిస్తే అర్ధరాత్రి అమెరికా నుండి ఫ్యాక్స్ పంపి మంత్రి పదవులను గడ్డి పూసల్లాగా త్యాగం చేశామని హరీష్ రావు అన్నారు. మేము రాజీనామా చేసిన తర్వాత 9 నెలలకు ఈ +ూ లు వచ్చాయని, ఇలాంటి తప్పుడు నిర్ణయాల వల్ల మేము రాజీనామా చేశామని చెప్పారు. మేము విసిరేసిన ఎంగిలి పదవులు తీసుకొని పెదవులు మూసుకుంది మీరని హరీష్ రావు విమర్శించారు.

గొప్ప తండ్రుల వారసత్వాన్ని బజారుకీడ్చుతున్న బిడ్డలు

నాయకుడిగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంది. ప్రజల కోసం పోరాడి, తెలంగాణను తెచ్చిన వ్యక్తిగా ఆయన పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయింది. కానీ కూతురు చేసే రాజకీయం చూస్తే, ఆ చరిత్రకే సిగ్గు వచ్చేలా ఉందని విమర్శకులు అంటున్నారు. ఎమ్మెల్సీ పదవి, పార్టీ పదవి, అధికారం... అన్నీ తండ్రి ఇచ్చిన భిక్షే. తండ్రి పేరు లేకపోతే ఆ పదవులు వచ్చేవా అని ప్రశ్నిస్తున్నారు. కానీ అధికారం పోయాక మొదలైంది అసలు నాటకం. ఇంటి గొడవను వీధికీడ్చడం, అన్నదమ్ముల మీద బహిరంగంగా విమర్శలు, తండ్రి కట్టిన పార్టీని తన అహంకారంతో చీల్చడం. ఇది ప్రజాసేవా? లేక కుటుంబ కలహాల లైవ్ షోనా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తండ్రి కట్టిన పార్టీని కాపాడాల్సిన బాధ్యత బిడ్డదే. కానీ ఆ పార్టీకే బరువైపోయిన పరిస్థితి ఏర్పడిందని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. కుటుంబంలోని విభేదాలను ఇంట్లోనే పరిష్కరించుకోవాల్సింది పోయి, వాటిని బహిరంగ వేదికల మీదకు తీసుకురావడం వల్ల పార్టీకి, తండ్రి ప్రతిష్టకు నష్టం జరుగుతోందని అంటున్నారు.

అటు చూడండి షర్మిల

అటు చూడండి షర్మిల. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు దేవుడు. ప్రజల కోసం పథకాలు తెచ్చి, ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు ఆయన. ఆయన చనిపోయాక, ఆయన పేరు మీద రాజకీయం చేసిన వాళ్లలో ముందు వరుసలో నిలబడింది ఈమే. అన్నను వదిలేసింది, సొంత పార్టీ పెట్టింది, చివరకు అన్నకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కండువా కప్పుకుంది. తండ్రి ఆశయం ఏమిటి? కుటుంబం కలిసి ఉండాలని, ప్రజలకు సేవ చేయాలని. కానీ కూతురు చేసింది ఏమిటి? కుటుంబాన్ని విడగొట్టి, తండ్రి శత్రువుల పంచన చేరడం అని విమర్శలు వస్తున్నాయి. తండ్రి పార్టీకే శత్రువైపోయిన పరిస్థితి షర్మిల విషయంలో కనిపిస్తోందని విమర్శకులు అంటున్నారు. తండ్రి పేరు చెప్పుకుని రాజకీయాలు చేస్తూ, తండ్రి ఆశయాలకు వ్యతిరేకంగా నడుస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇదేనా వారసత్వం?

తండ్రులు ప్రజల కోసం బతికారు. బిడ్డలు మాత్రం తమ కోసం తండ్రులను వాడుకుంటున్నారు. తండ్రి పేరు చెప్పుకుని ఓట్లు అడుగుతారు. తండ్రి ఫోటో పెట్టుకుని పోస్టర్లు వేసుకుంటారు. కానీ తండ్రి చెప్పిన ఒక్క మాట కూడా వినరు. ఒకరు తండ్రి పార్టీకే బరువైపోయారు. ఇంకొకరు తండ్రి పార్టీకే శత్రువైపోయారు. ఇదేనా వారసత్వం అని ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజలు అంటున్నారు... "అయ్యో, ఇలాంటి బిడ్డలు పుట్టడం కంటే, ఆ గొప్ప నాయకులు సంతానం లేకుండా ఉండాల్సింది" అని. ఈ మాట వెనుక ఉన్న ఆవేదనను అర్థం చేసుకోవాలని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. అందుకే అంటారు కాబోలు... గొప్ప ఇంట్లో పుట్టడం గొప్ప కాదు, గొప్పగా బతకడం గొప్ప. కానీ వీళ్లు గొప్పగా బతకడం మానేసి, గొప్ప తండ్రుల పేరును చెడగొట్టడాన్నే గొప్పగా ఫీలవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. చివరకు మిగిలేది ఏంటి? తండ్రుల చరిత్ర పుస్తకాల్లో ఉంటుంది. బిడ్డల వివాదాలు మాత్రం జోకులుగా మిగిలిపోతాయి. ఇది ఆడబిడ్డల తప్పు కాదు, అహంకారంతో పెరిగిన వారసుల తప్పు అని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. వారసత్వం అంటే పదవి కాదు, బాధ్యత. తండ్రి ఇచ్చిన పేరును నిలబెట్టుకోవడమే నిజమైన వారసత్వం. ఆ విషయాన్ని కవిత, షర్మిల ఇద్దరూ గుర్తుంచుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

కాంగ్రెస్‌లో క్రమశిక్షణపై చర్చ

కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం జరిగిందని చెబుతున్నారు. తన కుమార్తె వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని కొండా సురేఖ పదేపదే చెప్పిన విషయాన్ని ఆమె అనుచరులు గుర్తుచేస్తున్నారు. అయినా క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఆమెపై నిర్ణయం తీసుకున్నారని అప్పట్లో ప్రచారం జరిగింది.

మరోవైపు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేస్తున్న విమర్శలు కూడా రాజకీయంగా చర్చకు దారితీస్తున్నాయి. సుస్మిత వ్యాఖ్యల తరహాలోనే రాజగోపాల్ రెడ్డి కూడా ఘాటుగా విమర్శలు చేస్తున్నారని కొందరు అభిప్రాయపడుతున్నారు.

ఈ నేపథ్యంలో కొందరు రాజకీయ పరిశీలకులు, బీసీ వర్గాల నాయకులు కొన్ని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. సురేఖ విషయంలో చూపిన వేగం, రాజగోపాల్ రెడ్డి విషయంలో ఎందుకు కనిపించడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. బీసీ మంత్రి విషయంలో వివరణ అడగకుండానే నిర్ణయం తీసుకున్నారని, అదే స్థాయిలో ఇతర నాయకుల విషయంలో ఎందుకు వ్యవహరించడం లేదని వారు అడుగుతున్నారు.

అదే సమయంలో మరికొందరు నాయకులు భిన్నంగా స్పందిస్తున్నారు. ప్రతి వ్యవహారం వేరు వేరు పరిస్థితుల్లో జరిగిందని, వాటిని ఒకే గాటన కట్టలేమని వారు చెబుతున్నారు. సురేఖ విషయంలో పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయని, రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు పార్టీ అంతర్గత విషయాలకు సంబంధించినవని వారి వాదన.

కొండా సురేఖ విషయంలో గట్టిగా మాట్లాడిన కొందరు ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి విషయంలో మౌనంగా ఉన్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఆ ఎమ్మెల్యేల వర్గం ఇంకా స్పష్టంగా స్పందించలేదు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటివరకు బహిరంగంగా ఖండించలేదనే అంశం కూడా చర్చలో ఉంది.

సోదరుడి వ్యాఖ్యలకు తనకు సంబంధం లేదని కోమటిరెడ్డి చెప్పాలా, వద్దా అనే అంశంపై కూడా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అలాగే కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటివరకు రాజగోపాల్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోలేదని, కోమటిరెడ్డి నుంచి వివరణ కూడా కోరలేదని కొందరు గుర్తుచేస్తున్నారు.

బీసీ మహిళా మంత్రి విషయంలో వివరణ అడిగిన అధిష్టానం ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉందని కొందరు ప్రశ్నిస్తుండగా, పార్టీలో అంతర్గతంగా చర్చలు జరుగుతున్నాయని, తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటారని మరికొందరు చెబుతున్నారు.

మొత్తం మీద, క్రమశిక్షణ విషయంలో అందరికీ ఒకే ప్రమాణం ఉండాలనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యక్తమవుతోంది. ఈ అంశంపై కాంగ్రెస్ అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ప్రజాభవన్‌లో అర్ధరాత్రి భేటీ

సందీప్‌తో రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశం దాదాపు గంటకు పైగా కొనసాగినట్లు సమాచారం. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది.

ఈ సందర్భంగా తమకు ఎదురవుతున్న ఇబ్బందులను ఇన్‌చార్జి దృష్టికి తీసుకెళ్లిన ఇద్దరు ఎమ్మెల్యేలు. తమ నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, అభివృద్ధి పనుల్లో జాప్యం, ప్రభుత్వ పరంగా తమకు ఎదురవుతున్న ఇబ్బందులను వారు వివరంగా తెలియజేసినట్లు తెలుస్తోంది. అలాగే పార్టీలో తమ అభిప్రాయాలను వినిపించే విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను కూడా వారు ఇన్‌చార్జి ముందు ఉంచారు. వారి మాటలు సావధానంగా విన్న నూతన ఇన్‌చార్జి సందీప్, పార్టీని, ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించడం సరికాదని స్పష్టం చేశారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా చర్చించుకోవాలని, బహిరంగ వేదికలపై మాట్లాడటం వల్ల పార్టీకి, ప్రభుత్వానికి నష్టం జరుగుతుందని ఆయన వారికి సూచించారు. పార్టీ క్రమశిక్షణ అందరికీ వర్తిస్తుందని, నాయకులు, ఎమ్మెల్యేలు బహిరంగ వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సందీప్ వారికి తెలియజేసినట్లు సమాచారం. పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా ఇకపై బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయబోమని హామీ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి. తమ సమస్యలను పార్టీ వేదికపైనే చర్చిస్తామని, బహిరంగంగా ప్రభుత్వంపై విమర్శలు చేయబోమని వారు ఇన్‌చార్జికి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఇన్‌చార్జి సందీప్. ఇద్దరు ఎమ్మెల్యేలు లేవనెత్తిన సమస్యలను ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామని ఆయన చెప్పినట్లు సమాచారం.

ఈ భేటీతో ఇటీవల కొంతకాలంగా కొనసాగుతున్న అసంతృప్తి వ్యాఖ్యలకు తెరపడినట్లయిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. నూతన ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన సందీప్, అందరు ఎమ్మెల్యేలతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఈ సమావేశం తర్వాత రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి ఇద్దరూ సంతృప్తిగా బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీలో అంతర్గత చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయనే సంకేతాలు ఈ భేటీ ద్వారా వెలువడ్డాయని రాజకీయ పరిశీలకులు అ

సంపాదకీయం

ఈ ఏడాది జనవరిలో రికార్డు స్థాయిలో రూ. 1.80 లక్షలు దాటిన బంగారం ధర, ఇప్పుడు వరుసగా పతనమవుతూ సామాన్య కొనుగోలుదారులకు ఊరటనిస్తుండగా, ఇన్వెస్టర్లను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం ఎంసీఎక్స్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1.22 లక్షల స్థాయికి పడిపోయి, గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు 30 నుంచి 32 శాతం మేర దిగొచ్చింది. కమోడిటీ నిపుణుల విశ్లేషణ ప్రకారం, ఈ పతనానికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి: అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించడానికి బదులు మళ్లీ పెంచే అవకాశాలు ఉండటం, డాలర్ విలువ 19 నెలల గరిష్ఠానికి చేరి అమెరికా బాండ్ ఈల్డ్స్ పెరగడం, అలాగే డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి బలపడటం. వీటికి తోడు,అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లలో ఏఐ షేర్ల పతనం వల్ల నగదు అవసరాల కోసం ఇన్వెస్టర్లు బంగారం పెట్టుబడులను విక్రయించడం కూడా ధరలపై తీవ్ర ఒత్తిడి తెచ్చింది.అయితే, ఈ పతనం ఎక్కడ ఆగుతుందన్న అంశంపై మార్కెట్ నిపుణులు కీలక సాంకేతిక స్థాయిలను సూచిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధరకు 3,500 డాలర్ల వద్ద బలమైన మద్దతు ఉందని, ఒకవేళ ఆ స్థాయిని దాటి కిందికి పడిపోతే 3,300 డాలర్ల వరకు వెళ్లే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే జరిగితే దేశీయ మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర రూ. 1,17,500 స్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే,బంగారం ధర రూ. 1 లక్ష కంటే దిగువకు పడిపోయే అవకాశాలు తక్కువే ప్రస్తుత ధరలు ఓవర్ సోల్డ్ జోన్‌లో ఉన్నందున, పెళ్లిళ్ల సీజన్ కొనుగోళ్లు , వాల్యూ బయింగ్ వల్ల త్వరలోనే తిరిగి కోలుకునే అవకాశం ఉందని ఆయన చెబుతున్నారు.దీర్ఘకాలికంగా అంటే ఏడాది తర్వాత 2027 చివరి నాటికి బంగారం ధరలు మళ్లీ పైకి ఎగబాకుతాయని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అంచనా వేస్తున్నాయి. ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ సాక్స్ తాజా నివేదిక ప్రకారం, సమీప భవిష్యత్తులో ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు వల్ల ఒత్తిడి ఉన్నప్పటికీ, 2027 చివరి నాటికి వడ్డీ రేట్ల తగ్గింపు మొదలవుతుందని, అలాగే చైనా సహా వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లు కొనసాగుతుండటంతో 2027 నాటికి ఔన్సు బంగారం 4,650 డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది. ఇక దేశీయ మార్కెట్ అంచనాల ప్రకారం, 2027లో 10 గ్రాముల బంగారం ధర తిరిగి రూ. 1.60 లక్షల నుంచి రూ. 1.80 లక్షల శ్రేణిలోకి చేరే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు.బంగారం ధరల్లో ప్రస్తుత తగ్గుదల కేవలం అంతర్జాతీయ వడ్డీ రేట్లు, డాలర్ కదలికల వల్ల ఏర్పడిన తాత్కాలిక సర్దుబాటు మాత్రమేనని గోల్డ్ ఎక్స్‌పర్ట్స్ స్పష్టం చేస్తున్నారు. స్వల్పకాలంలో డిసెంబర్‌లో జరగబోయే అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశ నిర్ణయాల ఆధారంగా ధరల్లో మరికొంత ఒడిదుడుకులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి, స్వల్పకాలిక లాభాల కోసం కాకుండా దీర్ఘకాలిక పెట్టుబడిగా లేదా అవసరాల కోసం బంగారం కొనాలనుకునే వారికి, ప్రస్తుత ధరల తగ్గుదలను ఉపయోగించుకుని విడతల వారీగా కొనుగోలు చేయడం ఉత్తమ వ్యూహమని నిపుణులు సూచిస్తున్నారు. మరో వైపు బంగారం ధరలు తగ్గుతున్నాయని కొనుగోలుదారులు సంతోషపడుతూ ఉంటే పసిడి తనకా పెట్టి రుణాలు తీసుకున్న వారికి మాత్రం కొత్త కష్టాలు మొదలయ్యాయి. ధరలు భారీగా పడిపోవడంతో బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. అప్పుగా తీసుకున్న మొత్తానికి తనకా పెట్టిన బంగారం విలువకు మధ్య వ్యత్యాసం పెరగడంతో రుణ గ్రహీతలకు మార్జిన్ కాల్స్‌తో నోటీసులు పంపిస్తున్నారు. అదనంగా నగదు జమ చేయాలని లేదంటే మరికొంత బంగారం తనకా పెట్టాలని కోరుతున్నారు.గడిచిన 11 నెలల్లోనే బంగారం ధర 60,000కు పైగా తగ్గడంతో బ్యాంకులు దిద్దుబాటు చర్యలకు దిగుతున్నాయి. బంగారం భారతీయులకు కేవలం ఆభరణం మాత్రమే కాదు.. ఆపద సమయంలో ఆదుకొనే ఆర్థిక భరోసా కూడా. అవసరమైతే నగలు బ్యాంకుల్లోనూ, ఫైనాన్స్ సంస్థల్లోనూ తనకా పెట్టి అప్పు తీసుకుంటూ ఉంటారు. అలా బంగారంపై రుణాలు ఇవ్వడం దేశంలో భారీ వ్యాపారంగా ఎదిగింది. అయితే, ఇప్పుడు బంగారం ధరలు తగ్గుముఖం పట్టడంతో ఈ వ్యాపారానికి కొత్త చిక్కులు ఎదురవుతున్నాయి.పసిడి ధరలు పైపైకి వెళ్ళినప్పుడు బంగారంపై రుణాలు తీసుకున్న వారికి భారీగా నగదు అందింది. కానీ, ఇప్పుడు అదే బంగారం ధరలు దిగిరావడంతో రుణ గ్రహీతలకు కష్టాలు మొదలయ్యాయి. బంగారం తనకా పెట్టి అప్పులు ఇచ్చిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అప్రమత్తమయ్యాయి. అప్పు ఇచ్చినప్పుడు ఉన్న బంగారం విలువ ఇప్పుడు తగ్గిపోవడంతో రుణాల భద్రతపై ఆందోళన చెందుతున్నారు. గోల్డ్ ధరలు తగ్గడంతో బ్యాంకులు రుణ గ్రహీతలకు మార్జిన్ కాల్ నోటీసులు పంపిస్తున్నాయి. తీసుకున్న అప్పును పూర్తిగా చెల్లించాలని కోరుతున్నారు. లేదంటే అధనంగా బంగారాన్ని తనకా పెట్టాలి అని సూచిస్తున్నారు. ధర తగ్గిన మేరకు రుణ మొత్తాన్ని తగ్గించుకోవాలని కొంత నగదును వెంటనే జమ చేయాలని కోరుతున్నారు. అంటే అప్పు తీసుకున్నప్పుడు ఉన్న లెక్కలు ఇప్పుడు మారిపోవడంతో ఖాతాదారులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది.ఇక బంగారం ధరలో ఈ ఎడాది భారీగా ఒడిదుడుకులు కనిపిస్తున్నాయి. జనవరిలో 10గ్రాముల బంగారం ధర రూ.1,85,000 మార్కును తాకింది. అలాగే ఫిబ్రవరి ప్రారంభంలో 1,40,000కు పడిపోయింది. ఆ తర్వాత మళ్ళీ పుంజుకొని రూ.1,72,000కు చేరుకుంది. అనంతరం మరోసారి తగ్గుతూ వచ్చింది. ఇక ఆగస్టు చివరి వారం వరకు పెరుగుతూ వచ్చిన పసిడి ధర.. అక్కడి నుంచి మళ్ళీ పతనం బాటుపట్టింది. నవంబర్ ప్రారంభంలో రూ.1,50,000 స్థాయికి తగ్గగా తర్వాతి 20 రోజుల్లోనే రూ. 1, 25,000కు చేరింది. మొత్తంగా 11 నెలల్లో వ్యవధిలో రూ.60,000కుపైగా తగ్గడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇక భవిష్యత్తులో తులం ధర లక్ష రూపాయలకు చేరవచ్చన్న అంచనాలు రుణ సంస్థల్లో మరింత ఆందోళన పెంచుతున్నాయి.సాధారణంగా బ్యాంకులు తనకా పెట్టి బంగారం విలువలో 75శాతం నుంచి 80శాతం వరకు రుణంగా ఇస్తూ ఉంటారు. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం.. రుణ పరిమాణాన్ని బట్టి ఈ పరిమితులు మారుతాయి. అయితే బంగారం ధరలు తగ్గుముఖం పట్టడంతో బ్యాంకులు ఇచ్చిన రుణాలకు ప్రస్తుతం తనకా బంగారం విలువకు మధ్య వ్యత్యాసం తగ్గిపోయింది. దీనికి వడ్డీ కూడా తోడవుతుంది. ఒకవేళ రుణగ్రహీతలు అప్పు చెల్లించకపోతే తనకా బంగారాన్ని వేలం వేసిన ఇచ్చిన మొత్తాన్ని పూర్తిగా రికవరీ చేయలేని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది.అందుకే బ్యాంకులు ముందుగానే అప్రమత్తమయ్యాయి. మార్జిన్ కాల్స్ ద్వారా రుణ గ్రహీతలపై ఒత్తిడి పెంచుతున్నారు. ఇక మరోవైపు బంగారం ధరలు మరింత తగ్గితే కొంతమంది రుణ గ్రహీతలు అప్పు చెల్లించకుండా తనకా పెట్టిన ఆభరణాలు వదిలేసే ప్రమాదం ఉందన్న ఆందోళన కూడా బ్యాంకుల్లో వ్యక్తమవుతుంది. ఇక ఈ పరిస్థితుల్లో వేలం ద్వారా రుణాన్ని రికవరీ చేసుకోవడం కూడా కష్టంగా మారొచ్చు.

బంగారం ధర పతనం ఎన్నాళ్లు బ్యాంకులు షాక్

కల్వకుర్తి యువత భవిష్యత్తుకు సుంకిరెడ్డి కొత్త భరోసా – డిసెంబర్ 1 నుంచి 'సుంకిరెడ్డి స్కిల్ ఫ్యాక్టరీ' ప్రారంభం

నిరుద్యోగ యువత కోసం నాలుగేళ్ల నిరంతర ప్రయాణం - నైపుణ్య విప్లవానికి శ్రీకారం!

AI, ML, Python, Java, డిజిటల్ మార్కెటింగ్ సహా పలు ఆధునిక కోర్సుల్లో ఉచిత శిక్షణ



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,కల్వకుర్తి, నవంబర్ 24, విజన్ ఆంధ్ర:కల్వకుర్తి నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు & టాస్క్-సి.ఓ .ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

2022లో యువత అభిప్రాయ సేకరణతో మొదలైన ప్రస్థానం, ఉచిత కోచింగ్‌లు, జాబ్ మేళాల మీదుగా, 2026లో ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రం ఏర్పాటు వరకు చేరుకుందని ఆయన వెల్లడించారు.

2022లో నిరుద్యోగ వాణితో ప్రారంభం

2022లో నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలో యువత నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు "నిరుద్యోగ వాణి – ఐక్యత భరోసా" కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆమనగల్, కల్వకుర్తి, కడ్తాల్ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి యువత అవసరాలు, అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించినట్లు సుంకిరెడ్డి తెలిపారు.

యువత విజ్ఞప్తుల మేరకు 2023 జనవరి 29న ఆమనగల్‌లో ఉచిత గ×, కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి 60 మందికి శిక్షణ అందించగా, వారిలో 22 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయని తెలిపారు. ఇది తమ ప్రయత్నాలకు లభించిన పెద్ద విజయమని ఆయన అన్నారు.

అనంతరం 2023 ఏప్రిల్‌లో నియోజకవర్గవ్యాప్తంగా యువత నైపుణ్యాల గుర్తింపు కార్యక్రమం చేపట్టి, మే 6న జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసినట్లు వివరించారు.

మహిళలకు ప్రత్యేక జాబ్ మేళాలుమహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యేక మహిళా జాబ్ మేళాలు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

2026 ఏప్రిల్‌లో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఆరు ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 300 మందికి పైగా శిక్షణ, ఉచిత స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు, కల్వకుర్తిలో రెండవ బ్యాచ్ ద్వారా మరో 80 మందికి శిక్షణ అందించినట్లు తెలిపారు.

ఇప్పుడు స్కిల్ ఫ్యాక్టరీతో కొత్త అధ్యాయం

అయితే ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌లో కేవలం విద్యార్హతలు ఉంటే సరిపోవని, యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కంప్యూటర్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా ఎంతో అవసరమని గుర్తించినట్లు చెప్పారు.ఇందులో భాగంగా కల్వకుర్తిలో ×××× స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల అది ముందుకు సాగలేదని, యువతకు మరింత ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సొంతంగా "సుంకిరెడ్డి స్కిల్ ఫ్యాక్టరీ" ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

డిసెంబర్ 01 నుంచి, కల్వకుర్తిలో వీ=గా కార్యాలయం ఎదురుగా, ఓల్డ్ కృష్ణవేణి జూనియర్ కాలేజ్ బిల్డింగ్ లో ప్రారంభం కానున్న ఈ స్కిల్ ఫ్యాక్టరీలో ×ూతీఅటఅఎఱుశ్రీ x‌త్‌వశ్రీశ్రీఅస్రవఅఎవ (ూ×), మీ‌-ఎష్రఅఅవ ూమ్ఱుతీఅఅఅస్ర (మీూ),ూవ్‌ష్రశీఅ, ఱుఱుఱు ళీబశ్రీశ్రీ క్ష్ణుఎన, ణఅస్రక్ష్ణుశ్రీ మ్ఱితీనవ్‌అఅస్ర,ూానఱుఅఎవఎ ఱుఱఎవశ్రీ, +ూ, ఱుశ్రీశ్రీఎ వంటి ఆధునిక కోర్సులతో పాటు ఉద్యోగ సాధనకు అవసరమైన వివిధ నైపుణ్యాల్లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా ముందుగా అభ్యర్థుల నైపుణ్యాలను విశ్లేషించి, కోర్సుల్లో నమోదు, సైద్ధాంతిక శిక్షణ, కంప్యూటర్ ల్యాబ్‌లో ప్రాక్టికల్ శిక్షణతో పాటు రెజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ సాధన, ఉద్యోగ అవకాశాలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు వివరించారు.

గ్రామీణ ప్రాంత యువత ఖరీదైన శిక్షణ కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, మన ప్రాంతంలోనే ఆధునిక సాంకేతిక విద్యను ఉచితంగా నేర్చుకునే అవకాశం కల్పించాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు."యువతకు ఉద్యోగం రావాలంటే ముందుగా నైపుణ్యం రావాలి. నిరుద్యోగ యువతకు కేవలం ఉద్యోగ సమాచారం అందించడం మాత్రమే కాకుండా, ఉద్యోగం పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను కూడా అందించాలి. 2022లో యువత అభిప్రాయాలు తెలుసుకోవడంతో ప్రారంభమైన మా ప్రయాణం.. నేడు సుంకిరెడ్డి స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు వరకు చేరుకుంది. మన ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా మా ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయి" అని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్, గణేష్, శ్రీపతి, శ్రీనులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి, గిరిప్రదక్షిణ, స్వామివారి నిజరూప దర్శనానికి పోటెత్తిన భక్తులు





కరీంనగర్ బ్యూరో, నవంబర్ 24 (విజన్ ఆంధ్ర): కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం అత్యంత విశేషమైన మార్గశిర్ష దినం సందర్భంగా భక్తజన సందోహం నెలకొంది. కార్తీక పౌర్ణమి, ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరిప్రదక్షిణ, మంగళవారం, గురునానక్ జయంతి సందర్భంగా జాతీయ సెలవుదినం కావడం, అదేవిధంగా స్వామివారి నిజరూప దర్శనం కొనసాగుతుండటంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో కొండగట్టుకు తరలివచ్చారు. ఈ ప్రత్యేక సందర్భాలన్నీ ఒకేరోజు రావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. సుమారు లక్ష పైగా మంది వరకు భక్తులు కొండగట్టుకు విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా.యాదగిరిగుట్ట దేవస్థానం నుంచి స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణఅదేవిధంగా, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నుంచి శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకురావడం జరిగింది. ఆలయ సంప్రదాయాల ప్రకారం దేవస్థాన అధికారులు, అర్చకులు పట్టు వస్త్రాలను పూర్ణకుంభంతో సాదరంగా స్వీకరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీ స్వామివారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా విఠలేశ్వరుని జాతర.. మహిళల సందడి

ఆకట్టుకున్న అంతర్రాష్ట్ర మల్లయోధుల కుస్తీ పోటీలు



తానూర్, నవంబర్ 24: విజన్ ఆంధ్రమరో పండరీపురంగా ప్రసిద్ధిగాంచిన తానూర్ విఠలేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఘనంగా ముగిశాయి. మంగళవారం నిర్వహించిన జాతరకు తానూర్‌తో పాటు పరిసర గ్రామాలు, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. విఠల రుక్మాబాయి స్వామివార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో మహిళలు, చిన్నారుల సందడి నెలకొంది. ప్రధాన రహదారులు, పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన దుకాణాలు భక్తులతో కిటకిటలాడాయి.

వైభవంగా రథోత్సవంకార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఆశీనులను చేసి రథోత్సవం నిర్వహించారు. విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించిన రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. పురవీధుల్లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మల్లయోధుల కుస్తీ పోటీలు ప్రత్యేక ఆకర్షణజాతరలో నిర్వహించిన అంతర్రాష్ట్ర మట్టి కుస్తీ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్, నాందేడ్, పర్భణి, బిలోలి, ముద్‌ఖేడ్‌తో పాటు కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి మల్లయోధులు తరలివచ్చి తమ ప్రతిభను చాటుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను తిలకించేందుకు గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 11,551 నగదుతో పాటు వెండి కడియం, ద్వితీయ బహుమతిగా రూ. 9,051 నగదుతో పాటు వెండి కడియం అందజేసి ఘనంగా సత్కరించారు.పోలీసుల బందోబస్తుజాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై షేక్ జుబేర్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగంధ మాధవరావు పాటిల్, ఉప సర్పంచ్ ఫారూక్, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు దొంతుల పోశెట్టి, మాజీ సర్పంచులు విఠల్, రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుండ్లిక్, ఆలయ ఉపాధ్యక్షుడు అనిల్, క్యాషియర్ పోశెట్టి, మాజీ అధ్యక్షులు పండరి, గోవింద్ పాటిల్, శివాజీ పాటిల్, సోమనాథ్, విఠల్, ఆలయ పూజారి సచిన్ పాఠక్, ఆలయ కమిటీ, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి వేళ కల్వకుర్తిలో వెలుగుల పండుగ – వెంకటేశ్వర ఆలయంలో అఖండ జ్యోతులు

గుడిలో శివ గురుస్వామి ఆనంద్ గౌడ్

365 జ్యోతులతో ప్రత్యేక పూజలు



కల్వకుర్తి, నవంబర్ 24, విజన్ ఆంధ్ర:కార్తీక పూర్ణిమ సందర్భంగా కల్వకుర్తి పట్టణం భక్తి పారవశ్యంతో వెలిగిపోయింది. పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు అఖండ జ్యోతులను, దివ్య జ్యోతులను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో కల్వకుర్తి పట్టణంలోని శివ స్వాములు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జ్యోతులు వెలిగించి స్వామివారికి అర్పించారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీపాలు, పూలు, పండ్లతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీక మాసం అంటేనే దీపాల మాసం. ఈ మాసంలో దీపం వెలిగిస్తే పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. అందుకే కార్తీక పౌర్ణమి రోజున ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో, ఆలయంలో దీపాలు వెలిగించి స్వామివారిని ఆరాధిస్తారు. కల్వకుర్తిలో కూడా అదే భక్తిభావం కనిపించింది.గుడిలో 365 జ్యోతులు వెలిగించిన ఆనంద్ గౌడ్ఇదిలా ఉండగా, ఇంట్లో శివ గురుస్వామి ఆనంద్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆయన గుడిలో 365 జ్యోతులను వెలిగించడం జరిగింది.365 రోజులు, 365 జ్యోతులు అన్నట్లుగా సంవత్సరం పొడవునా శుభం కలగాలని, కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటూ ఆనంద్ గౌడ్ ఈ జ్యోతులను వెలిగించారు. గుడిలో , వరునగా దీపాలు వెలిగించడంతో దీపకాంతులతో వెలిగిపోయిందిఆనంద్ గౌడ్ తో పాటు కుటుంబ సభ్యులు, శివ స్వాములు, చుట్టుపక్కల భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, భజనలు, కీర్తనలతో భక్తిని చాటుకున్నారు.కార్తీక పౌర్ణమి రోజున జ్యోతులు వెలిగించడం వల్ల పాపాలు తొలగిపోతాయని, మనసుకు శాంతి లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. కల్వకుర్తిలో జరిగిన ఈ కార్యక్రమాలు ఆ భక్తిభావాన్నే మరోసారి చాటిచెప్పాయి.

బొరంపేటలో గ్యాస్ సిలిండర్ల నుంచి గ్యాస్ చోరీ

86 సిలిండర్లు, మూడు ఆటోలు స్వాధీనం

నిజాంపేట్‌కు చెందిన హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీపై పోలీసుల దర్యాప్తు



హైదరాబాద్ దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బొరంపేటలో అక్రమంగా గ్యాస్ సిలిండర్ల నుంచి గ్యాస్ చోరీ చేస్తున్న ముఠా గుట్టును స్థానికులు రట్టు చేశారు. సతీష్ సొసైటీలోని ఓ రహస్య గోదాంలో డెలివరీ బాయ్స్ సిలిండర్ల నుంచి గ్యాస్ తీస్తుండగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న దుండిగల్ పోలీసులు 86 హెచ్‌పీ గ్యాస్ సిలిండర్లతో పాటు మూడు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో ఈ వ్యవహారం నిజాంపేట్‌కు చెందిన శ్రీ లలిత గాయత్రి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీకి సంబంధించి ఉన్నట్లు గుర్తించారు. ఎస్ఐ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అత్యాధునిక కవచ్ పనులు

కాకినాడ నవంబరు 24,ఏపీ రైల్వే మౌలిక సదుపాయాల కల్పనలో దక్షిణ కోస్తా రైల్వే మరో ముందడుగు వేసింది. రూ.4,299 కోట్లకు పైగా భారీ ఖర్చుతో బిక్కవోలు–దువ్వాడ మధ్య మూడో, నాలుగో బ్రాడ్‌గేజ్ రైల్వే లైన్ల నిర్మాణానికి ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ విధానంలో టెండర్లను ఆహ్వానించింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా మొత్తం 151.08 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే ట్రాక్‌లను నిర్మించనున్నారు.చెన్నై?కోల్‌కతా ప్రధాన రైల్వే మార్గంలో ఉన్న ఈ సెక్షన్‌పై ఇటీవల ప్రయాణికుల రైళ్లతో పాటు సరకు రవాణా రైళ్ల రద్దీ విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం ఉన్న రెండు లైన్లు ఈ ఒత్తిడిని తట్టుకోలేకపోతుండటంతో అదనంగా మరో రెండు ట్రాక్‌లను నిర్మించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. బిక్కవోలు నుంచి ప్రారంభమై సామర్లకోట మీదుగా దువ్వాడ వరకు సాగే ఈ మార్గంలో.. రద్దీని నివారించేందుకు ప్రస్తుత తుని, అనకాపల్లి రైల్వే స్టేషన్లను బైపాస్ చేస్తూ అలైన్‌మెంట్ రూపొందించడం జరిగింది. అదే విధంగా ఈ కొత్త ట్రాక్‌లను అనకాపల్లి–కొత్తవలస కొత్త బ్రాడ్‌గేజ్ లైన్‌కు అనుసంధానం చేయనున్నారు.ఈ భారీ ప్రాజెక్ట్ కింద కేవలం పట్టాలు వేయడమే కాకుండా సివిల్, ఎలక్ట్రికల్, సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్, పూర్తిస్థాయి విద్యుదీకరణతో పాటు అత్యాధునిక రైలు రక్షణ వ్యవస్థ 'కవచ్' పనులను కూడా చేపట్టనున్నారు.

అభివృద్ధిపై చర్చకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం

కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ నవంబర్ 24 (విజన్ ఆంధ్ర)కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ జోగులాంబ దేవి అమ్మవారు ,శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే ని ఆహ్వానించారు. స్వామి అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి దీప్తి రెడ్డి గారు, అలంపూర్ మున్సిపల్ చైర్మన్ పిండి జయరాముడు,ఆలయ అధికారులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామునాయక్ తండా నూతన నాయక్‌గా కైలాష్ తండ్రి స్థానంలో పాగడి పట్టాభిషేకం



ఆసిఫాబాద్, నవంబర్ 24 (విజన్ ఆంధ్ర): కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం రామునాయక్ తండా నూతన నాయక్‌గా చౌహన్ కైలాష్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. తండా నాయక్‌గా 40 ఏళ్లపాటు సేవలందించిన దివంగత చౌహన్ రామునాయక్ తెర్పి పెద్దకర్మ సందర్భంగా మంగళవారం బంజారా సంప్రదాయాల ప్రకారం పాగడి పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గోర్ బంజారా సంప్రదాయం ప్రకారం తండా నాయక్ మరణానంతరం ఆయన కుమారుడికి నాయకత్వ బాధ్యతలు అప్పగించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా రామునాయక్ చిన్న కుమారుడైన కైలాష్‌ను కుల పెద్దల సమక్షంలో నూతన నాయక్‌గా ప్రకటించి పాగడి పట్టాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత చౌహన్ రామునాయక్ చిత్రపటానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏఐబీఎస్ఎస్) జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామునాయక్ తన 40 ఏళ్ల నాయకత్వంలో గ్రామ ప్రజలకు న్యాయం, సమన్యాయం అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన సేవలు తండా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. అనంతరం రామునాయక్ కుటుంబ సభ్యులకు సంఘం తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. నూతన నాయక్‌గా బాధ్యతలు చేపట్టిన కైలాష్ నాయక్ తండా ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నాయక్‌లు, కారోభారీలు, డావ్‌లు, భజన మండలి సభ్యులు, కవి గాయకులు, కుల పెద్దలు, గ్రామస్తులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కైలాష్ నాయక్‌ను ఆశీర్వదించారు.

క్రాకర్స్" షార్ట్ ఫిల్మ్ ట్రైలర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు



కాగజ్‌నగర్, నవంబర్ 24 (విజన్ ఆంధ్ర): సిర్పూర్ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు సాహారే సాగర్ కుమార్ నిర్మించిన "క్రాకర్స్" షార్ట్ ఫిల్మ్ ట్రైలర్‌ను సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు విడుదల చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిర్పూర్ పట్టణానికి చెందిన యువకుడు సాగర్ కుమార్ అధునాతన సాంకేతికతను ఉపయోగిస్తూ నూతన కాన్సెప్ట్‌తో షార్ట్ ఫిల్మ్ నిర్మించడం అభినందనీయమని అన్నారు. స్థానిక యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి ప్రయత్నాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సినిమా రంగంపై ఆసక్తి ఉన్న యువకులు తమ ప్రతిభను చాటుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. "క్రాకర్స్" షార్ట్ ఫిల్మ్‌లో నటించిన యువకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. చిన్న పట్టణాల నుంచి కూడా మంచి ఆలోచనలు, వినూత్న కథాంశాలతో సినిమాలు రూపొందించడం సంతోషకరమని తెలిపారు. యువత సృజనాత్మకతకు ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలు వెలువడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షార్ట్ ఫిల్మ్ నిర్మాత సాహారే సాగర్ కుమార్, చిత్రంలో నటించిన యువకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి నూతన ఎస్సైకి ఘన స్వాగతం

చింతలమానెపల్లి: నవంబర్ 24(విజన్ ఆంధ్ర) చింతలమానేపల్లి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి చింతలమానెపల్లి మండల సర్పంచులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎస్సైకి కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల సేవలు ఎంతో కీలకమని సర్పంచులు పేర్కొన్నారు. ప్రజలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి పోలీసుల సహకారం అవసరమని తెలిపారు. పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మండలంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపడతాయని అన్నారు. నూతన ఎస్సై తన విధుల్లో విజయవంతంగా ముందుకు సాగాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సర్పంచులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతలమానెపల్లి మండలానికి చెందిన పలువురు గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

సవాల్ విసిరి ముఖం చాటేసిన బీఆర్ఎస్ నేతలు! పదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పే ధైర్యం ఉందా? ఆధారాలతో చర్చకు వచ్చాం.. కేటీఆర్ సమాధానం చెప్పాలి కాంగ్రెస్ నాయకులు

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (విజన్ ఆంధ్ర)వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు విసిరిన బహిరంగ సవాల్‌కు సమాధానం చెప్పలేక, మధ్యలో మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు ప్రతిసవాళ్లు విసరడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. అభివృద్ధిపై చర్చకు సిద్ధమంటూ ప్రకటించిన బీఆర్ఎస్ నేతలు, తాము ఇచ్చిన పిలుపు మేరకు అనుమకొండ చౌరస్తాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.నిన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వరంగల్ అభివృద్ధి జరిగిందని నిరూపించే ధైర్యం ఉంటే, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పోటీకి రావాలని, అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. దీనికి స్పందించాల్సిన కేటీఆర్ మౌనం వహించగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు ప్రెస్‌మీట్ పెట్టి సాయంత్రం ఐదు గంటలకు హనుమకొండ చౌరస్తాకు రావాలని ప్రతిసవాల్ విసిరారు.దీంతో బీఆర్ఎస్ నేతల ప్రతిసవాల్‌ను స్వీకరించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున డీసీసీ భవన్ నుంచి ర్యాలీగా అనుమకొండ చౌరస్తాకు చేరుకున్నాయి. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తరపున చర్చకు నాయిని అన్న రావాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమే చర్చకు సరిపోతామని నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. నాయిని



రాజేందర్ రెడ్డి కేటీఆర్‌కు సవాల్ విసిరితే మధ్యలో మాజీ ఎమ్మెల్యేలు ఎందుకు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. కేటీఆర్‌కు సమాధానం చెప్పడానికి నాయిని రాజేందర్ రెడ్డి ఒక్కరే కాదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉండి వరంగల్ నగరానికి, హనుమకొండకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రారంభించిన ప్రాజెక్టులు ఎన్ని పూర్తిచేశారు? ఎన్ని శిలాఫలకాలు వేశారు? ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు ఎన్ని చేపట్టారు? అనే ప్రశ్నలకు బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని నిలదీశారు.గత పదేళ్ల పాలనలో భూకబ్జాలు, ల్యాండ్ సెటిల్మెంట్లు, కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల వసూళ్లు తప్ప వరంగల్ అభివృద్ధికి ఆశించిన స్థాయిలో పనులు చేయలేదని ఆరోపించారు. అనేక కీలక ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేసి, ఉమ్మడి వరంగల్ జిల్లాను తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆరు జిల్లాలుగా విభజించారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని నాయకులు తెలిపారు. తాము చర్చకు వస్తే కేవలం మాటలతో రాలేదని, జీవోలు, నిధుల కేటాయింపులు, ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన ఆధారాలతో వచ్చామని పేర్కొన్నారు.కాళోజీ కళాక్షేత్రం నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కూడా, పర్యాటక శాఖల సమన్వయంతో సుమారు రూ.80 కోట్లతో పనులు చేపట్టి, నిర్మాణ నాణ్యత, భవన పటిష్టత అంశాలను పరిశీలిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి అదనంగా 253 ఎకరాల భూసేకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.205 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసిందని వెల్లడించారు. నగర ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించేందుకు సుమారు రూ.550 కోట్లతో వాటర్ వర్క్స్ ఆధునీకరణ పనులు చేపట్టారు. పాత నాలుగు అంగుళాల పైపుల స్థానంలో ఎనిమిది అంగుళాల పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నారు.పాలిటెక్నిక్, ఐటీఐ సంస్థల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు.హనుమకొండలో ఐటీ టవర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు.వరంగల్‌ను విద్యా, వైద్య, ఐటీ, పారిశ్రామిక, రవాణా రంగాల్లో అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులకు కొత్త ఊపిరి పోస్తూ, నగరానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు.బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకులు మరోసారి బహిరంగ సవాల్ విసురుతూ.. కేటీఆర్‌కు నిజంగా తన పదేళ్ల పాలనపై నమ్మకం ఉంటే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి వచ్చి పోటీ చేయాలని, అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. మధ్యలో నాయకులు ప్రకటనలు చేయడం కాదని, ప్రజల ముందుకు వచ్చి పదేళ్ల పాలనకు సంబంధించిన లెక్కలు చెప్పాలని అన్నారు.హనుమకొండ నడిబొడ్డున మాటలతో కాకుండా అభివృద్ధి పనులు, నిధులు, ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రాజెక్టుల స్థితిగతుల ఆధారంగా చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ మార్క విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, విజయశ్రీ, రాజాలి, మామిండ్ల రాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,మైనారిటీ సెల్ చైర్మన్ అజీజ్, ఎస్సీ అధ్యక్షులు సాంబయ్య,నాయకులు పెరుమాండ్ల రామకృష్ణ,పులి అనిల్,అంబేద్కర్ రాజు,పులి రాజు,బంక సంపత్,తోట పవన్, తడక సుమన్,సమత, తబ్బు, రహిమున్నీస, వినయ్, అల్వార్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఎస్ నీటి విడుదలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ చర్చలు...!

ఆర్డీఎస్ రైతులకు సాగునీరు అందించాలి మల్లమ్మ కుంట భూ నిర్వాసితులకు భూ సేకరణ పరిహారం విడుదల చేయాలి

అలంపూర్ నవంబర్ 24 (విజన్ ఆంధ్ర)ఆర్డీఎస్ (రాజోలిబండ డైవర్షన్ స్కీమ్) నీటి విడుదల, మల్లమ్మకుంట భూ నిర్వాసితుల పరిహారం, భూసేకరణ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అలంపూర్ మాజీ శాసనసభ్యులు, మాజీ ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్, ఆర్డీఎస్. మాజీ చైర్మన్ జి సీతారామ రెడ్డి తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు.రాయలసీమకు సంబంధించిన నాలుగు టీఎంసీల నీరు హోస్పేట్ డ్యామ్ వద్ద అందుబాటులో ఉన్న నేపథ్యంలో, ఈ నెల 28 తేదీలోపు అలంపూర్ నియోజకవర్గ రైతులకు సాగునీటి అవసరాల కోసం కనీసం రెండు నుంచి రెండున్నర టీఎంసీల నీటిని విడుదల చేయాలని డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ మంత్రిని కోరారు.ఈ విషయంపై సంబంధిత ఆంధ్రప్రదేశ్ ఈఎన్ సి. ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి, రైతులకు సాగునీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని విజ్ఞప్తి చేశారు.మల్లమ్మకుంట ప్రాజెక్టు పరిధిలో సుమారు 600 ఎకరాల భూ నిర్వాసితులకు సాంకేతిక సమస్యల కారణంగా పరిహారం అందకపోవడంతో, ఈ సమస్యను సంపత్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియాతో చరవాణి ద్వారా మాట్లాడటంతో పాటు, లేఖ రూపంలో కూడా సమస్యను వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమస్యను మరికొద్ది రోజుల్లో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.అలంపూర్ నియోజకవర్గంలోని మల్లమ్మకుంట ప్రాజెక్టుకు సంబంధించి 1.05 టీఎంసీల సామర్థ్యానికి ఆమోదం ఉన్న నేపథ్యంలో, భూసేకరణ అవసరం లేకుండా ప్రాజెక్టు సామర్థ్యాన్ని 2.05 టీఎంసీలకు పెంచే ప్రతిపాదనపై కూడా డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్; ఆర్ డి ఎస్. మాజీ చైర్మన్ జి సీతారామ రెడ్డి మంత్రితో చర్చించారు.ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఈ సందర్భంగా రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా పాలనలో ఏ ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకూడదని డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ పేర్కొన్నారు. రైతే రాజు అనే నినాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ముందుకు సాగుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్, ఆర్డీఎస్ మాజీ చైర్మన్ జి.సీతారాం రెడ్డి, రైతు నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బయో రిసోర్స్ సెంటర్లను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి

అనుముల శ్రీనివాస్ సమిష్టి ఐక్యత అవసరం : రామ్మూర్తి సీఈవో వ్యవసాయ సాగులో ఈ బయో రిసోర్స్ సెంటర్లో వనరులను సద్వినియోగం పరుచుకోవాలి ఇన్నారెడ్డి ప్రాజెక్టు మేనేజర్



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్ 24(విజన్ ఆంధ్ర) ;- గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు బయో రిసోర్స్‌సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చి, వాటి ద్వారా లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజ్వల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్. పర్వతగిరి పి యు మేనేజర్ గటిక మృదుల ఆధ్వర్యంలో మారి క్షేత్ర కార్యాలయం నందు పర్వతగిరి, నర్సంపేట, గీసుగొండ క్లస్టర్ గ్రామాల నుండి వచ్చిన మహిళ గ్రూపు సభ్యులకు బయో ఇన్పుట్ సెంటర్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రజ్వల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ పెద్దపెల్లి రామ్మూర్తి మాట్లాడుతూ మహిళలు సంఘటితమై బయో ఇన్పుట్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించడం జరిగినది అనుముల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. అత్యంత ప్రమాదకరమైన పురుగుమందుల వినియోగం వల్ల రైతులు, వ్యవసాయ కూలీల ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని వివరించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సురక్షిత వ్యవసాయ పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ విధానాలను రైతులు పాటించాలని సూచించారు. అలాగే మహిళాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో బయో రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేసుకొని జీవ ఎరువులు, వర్మీ కంపోస్ట్, జీవ పురుగుమందుల తయారీ చేసుకొని తమ తమ క్షేత్రాలలో వినియోగించుకొని తదుపరి విక్రయించాలని దీనికి మహిళలు సంఘాలుగా ఏర్పడి బయో ఇన్పుట్స్ తయారీ, మార్కెటింగ్ వంటి వ్యాపార కార్యకలాపాలను చేపట్టడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ వై ఇన్నారెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి దీనికి గల కారణాలు రైతులు వాడుతున్నటువంటి రసాయనాల ప్రభావాల వల్ల అనేక సమస్యలకు దారి తీస్తున్నాయి వీటి ద్వారా పర్యావరణమే కాకుండా మానవాళికి అనారోగ్య పరిస్థితి దిగజారడం ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని సూచించారు. ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బయో రీసెర్చ్ సెంటర్ల ద్వారా మహిళలు వనరులను తయారు చేసుకొని సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయంలో విస్తరింపజేసి పర్యావరణం కాపాడుకోవచ్చు అని దీని ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చు అని సూచించారు, సామాజిక చైతన్యం ద్వారా మార్పు రావాలంటే మహిళల ద్వారానే సాధ్యం అని అన్నారు అందుకు భూమిని కాపాడడం అంటే మనిషిని కాపాడడం పర్యావరణాన్ని కాపాడడం అంటే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం వాతావరణం న్యాయం కోసం పోరాడడం అంటే సామాజిక న్యాయం కోసం పోరాడినట్లు భూమిని మన పూర్వీకుల నుండి వచ్చిన ఆస్తి మాత్రమే కాదు భవిష్యత్తు తరాలకు అందించవలసిన బాధ్యత కూడా భూమిని కాపాడడం అంటే జీవనాన్ని కాపాడినట్టు నీటిని సౌరక్షిద్దాం భవిష్యత్తును నిర్మిద్దాం శాస్త్రీయ ఆలోచనలను పెంపొందిద్దాం అని సూచించారు. ఇందులో భాగంగా గతంలో ఏర్పాటు చేసిన బయో ఇన్పుట్ సెంటర్లు నిర్వహించిన వారి యొక్క పనితీరును గుర్తించి సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ అధ్యక్షుడు ప్రకాష్ రావు ప్రజ్వల్, డైరెక్టర్ సరస్వతి, నర్సంపేట పియు మేనేజర్ శ్రీధర్,గీసిగొండ పి యు మేనేజర్ అయిషా, టెక్నికల్ కోఆర్డినేటర్ సాయిచంద్, ఎం ఐ ఎస్ రమేష్, వెంకన్న, స్కైలాబ్, సుజాత, యాకయ్య, బద్రు, మౌనిక,మమత, సరస్వతి, కోమల,సతీష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

అమ్మవారిని దర్శించుకున్న ట్రాఫిక్ ఏసీపీ



కీసర, నవంబర్ 24, విజన్ ఆంధ్ర : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కీసరగుట్ట శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం లో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ రాజశేఖర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా, గోలి సుధాకర్ గుప్తా, జూపూడి లక్ష్మణ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేనలో చేరికలు జైనూర్ నుంచి 20 మంది గిరిజన యువకులు పార్టీలోకి



ఆసిఫాబాద్, నవంబర్ 24 (విజన్ ఆంధ్ర): ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలానికి చెందిన సుమారు 20 మంది గిరిజన యువకులు యువజన నాయకుడు షేక్ శిరాజ్ నేతృత్వంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రక్షణ సేన పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కిర్మీల వినోద్ చారి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్ మహుల్కర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అధినేత్రి కవిత ప్రతిపాదించిన పంచజన్య సూత్రాలు తమను ఆకర్షించడంతోనే తెలంగాణ రక్షణ సేనలో చేరినట్లు యువకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వినోద్ చారి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ ఇతర పార్టీలలోని అసంతృప్త కార్యకర్తలు చాలామంది తమతో సంప్రదింపులు జరుపుతున్నారని, త్వరలో మరిన్ని చేరికలు ఉండనున్నాయని వెల్లడించారు. కొత్త పార్టీ అయినప్పటికీ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని అన్నారు. పార్టీ ఆదివాసీ జిల్లా అధ్యక్షుడు కొట్నాక కిషన్, జాయింట్ సెక్రటరీ పెందూర్ ధర్ము మాట్లాడుతూ ఇప్పటివరకు అన్ని పార్టీలు ఆదివాసీలను మోసం చేశాయని, తెలంగాణ రక్షణ సేన తమకు న్యాయం చేస్తుందన్న నమ్మకంతో పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో ఆత్రం విశ్వనాథ్, గణేష్, తోడసం గంగారాం, ఆత్రం శేకు, సిడం ఇస్రు, పూసం శంభు, కుమ్ర ఇస్రు, కేంద్రే తుకారాం, తోడసం దుర్గాప్రసాద్, బాలాజీ, సిడం సుధాకర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆత్రం వినోద్, సంయుక్త కార్యదర్శి సాయి, కార్యవర్గ సభ్యుడు నైతం తిరుపతి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆత్మకూరి సాయి బ్రహ్మచారి, నాయకుడు చాపిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సిద్ధి టోంకిని ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు



సిర్పూర్ (టి), నవంబర్ 24 (విజన్ ఆంధ్ర): సిర్పూర్ (టి) మండలంలోని ప్రసిద్ధ శ్రీ సిద్ధి టోంకిని ఆంజనేయ స్వామి ఆలయాన్ని మాజీ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు అయ్యప్ప స్వాములతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆంజనేయ స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. సిర్పూర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నారు. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కలగాలని ప్రార్థించారు. ప్రజలందరూ ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో జీవించాలని కోరుకున్నారు. ఆంజనేయ స్వామివారి కృపతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని అన్నారు. ఆలయానికి విచ్చేసిన అయ్యప్ప స్వాములతో కలిసి స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, ఆలయ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మే నెల నుంచి తొలి బుల్లెట్ ట్రైన్

హైదరాబాద్, నవంబరు 24దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ ప్రయాణం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుభవార్త అందించారు. ప్రతిష్ఠాత్మక అహ్మదాబాద్-ముంబై హైస్పీడ్ రైల్ కారిడార్ పనులు శరవేగంగా తుది దశకు చేరుకుంటున్నాయని, వచ్చే ఏడాది మే లేదా జూన్ నెలలో బుల్లెట్ ట్రైన్ ట్రయల్ రన్ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు బెంగళూరులోని బీఈఎంఎల్ , ఐసీఎఫ్ సంస్థలు స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిస్తున్న 'బీ28' (ఽ28) బుల్లెట్ రైలు కోచ్‌లు వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి సూరత్ డిపోకు చేరుకోనున్నాయి.మొత్తం 8 కోచ్‌లతో, 202 మీటర్ల పొడవు ఉండే ఈ రైలులో ఒకేసారి 557 మంది ప్రయాణించే వీలుంటుంది. అహ్మదాబాద్ నుంచి ముంబై మధ్య 508 కిలోమీటర్ల మేర నిర్మాణంలో ఉన్న ఈ కారిడార్ ప్రాజెక్టు తాజాగా మరో కీలక మైలురాయిని అధిగమించింది. గుజరాత్‌లోని సూరత్ నుంచి బిలిమోరా మధ్య సుమారు 50 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్‌పై ట్రాక్ నిర్మాణంతో పాటు 25 కేవీ ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్ విద్యుదీకరణ పనులను నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ విజయవంతంగా పూర్తి చేసింది. అప్, డౌన్ రెండు లైన్లలోనూ విద్యుత్ సరఫరాను పరీక్షించారు. ట్రయల్ రన్ సమయంలో ఈ బుల్లెట్ రైలు గంటకు 250 కిలోమీటర్ల వేగంతో (గరిష్ఠంగా 280 కి.మీ. సామర్థ్యం) పట్టాలపై దూసుకెళ్లనుంది.మే నెలలో ప్రారంభమయ్యే సాంకేతిక పరీక్షలు రెండు నుంచి నాలుగు నెలల పాటు కొనసాగనున్నాయి. అన్నీ సవ్యంగా సాగితే వచ్చే ఏడాది ఆగస్టు 15 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా సూరత్-బిలిమోరా మధ్య తొలి దశ బుల్లెట్ రైలు సేవలను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలి

ప్రతి కుటుంబానికి ఎంపిక చేసిన నామినీ వివరాలను పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్ 24(విజన్ ఆంధ్ర) ;-ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లబ్ధిదారుల నమోదు ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు, లబ్ధిదారుల నమోదు కేంద్రాల పనితీరుపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ ఈ నెల 19వ తేదీన ప్రారంభమై డిసెంబర్ 18వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి బీమా పొందేందుకు ఎంపిక చేసిన వ్యక్తి వివరాలతో పాటు, వారి నామినీ పేరును తప్పనిసరిగా పథకం పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.బీమా పొందే వ్యక్తి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని, నమోదు సమయంలో లబ్ధిదారుల ఆధార్, కుటుంబ వివరాలు, నామినీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నామినీలకు కేటాయించే వాటాల శాతం మొత్తం 100 శాతం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పోర్టల్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో ఎలాంటి తప్పులు జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నమోదు చేసిన వివరాలను మరోసారి పరిశీలించి ధృవీకరించాలని ఆదేశించారు. నమోదు కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రయోజనం అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, జెడ్పీ సీఈవో వసంత, డీపీవో కల్పన, సీపీవో చంద్రకళ, డీఆర్డీవో నాగపద్మజ, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మూడు రోజుల పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణారావు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన వివిధ ట్రాన్సిట్ బూత్‌లను సందర్శించి, అక్కడ చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అలాగే కార్యక్రమానికి సంబంధించిన ప్రోగ్రామ్ అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో పర్యటిస్తూ ఇంటింటి సర్వే, పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.మూడవ రోజు మొత్తం 416 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. అదేవిధంగా 75,387 ఇళ్లను సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహించారు.జిల్లా పల్స్ పోలియో కార్యక్రమం లక్ష్యం 84,654 మంది చిన్నారులు కాగా, తుది రోజు నాటికి మొత్తం 84,816 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 100.2 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.అలాగే ఇతర శాఖల సమన్వయం, సిబ్బంది అంకితభావం, సమిష్టి కృషి వల్లే నిర్దేశించిన లక్ష్యానికి మించి 100.2 శాతం ప్రగతి సాధించడం సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

పంచాయతీ ఎన్నికల్లో ఒంటరిగా జనసేన పోటీ

విజయవాడ, నవంబరు 24,ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల పోరులో భాగంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విడిగా పోటీ చేసేందుకు జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తరహాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు , స్థానాల పంపకాలు ఉండవని, పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు ఎవరైనా ఎలాంటి రాజకీయ అడ్డంకులు లేకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేయవచ్చని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదివారం అధికారికంగా ప్రకటించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా, స్థానిక సంస్థలను బలోపేతం చేసే లక్ష్యంతో జరిగేవని జనసేన నాయకత్వం పైకి చెబుతున్నప్పటికీ, దీని వెనుక క్షేత్రస్థాయి రాజకీయ సమీకరణాలు, క్యాడర్ ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తున్నాయి.నిజానికి, ఇటీవల జరిగిన మున్సిపాలిటీలు, పరిషత్ ఎన్నికల వరకు టీడీపీ?జనసేన?బీజేపీ కూటమి పొత్తు విజయవంతంగానే పనిచేసి, మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. అయితే, గ్రామస్థాయికి వచ్చేసరికి కూటమి పార్టీల మధ్య సర్దుబాటు సాధ్యం కాదని తేలిపోయింది. మున్సిపల్, పరిషత్ ఎన్నికల సమయంలోనే కొన్ని స్థానాల్లో తమకు అన్యాయం జరిగిందని, టీడీపీ గ్రామ , మండల స్థాయి నేతలు తమ డిమాండ్లను పట్టించుకోవడం లేదని జనసేన కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామాల్లో బలంగా ఉన్న జనసైనికులకు సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అవకాశాలు దక్కకపోతే పార్టీ బలహీనపడే ప్రమాదం ఉందని గుర్తించిన పవన్ కళ్యాణ్, కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తూ వారికి ఫ్రీ హ్యాండ్ ఇచ్చారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.మరోవైపు, కూటమిలోని మూడో భాగస్వామి అయిన బీజేపీలోనూ స్థానిక ఎన్నికల ఫలితాలు, పదవుల పంపకాల విషయంలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతపురం కార్పొరేషన్‌తో పాటు కొన్ని మున్సిపల్ స్థానాల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపం వల్లే తమ అభ్యర్థులు ఓడిపోయారని, జడ్పీ చైర్మన్లు , కీలక పదవుల విషయంలో తమకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని బీజేపీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. భీమవరం వంటి చోట్ల కూటమి ధర్మాన్ని ఉల్లంఘించారంటూ బీజేపీ నేతలు బహిరంగంగానే అసమ్మతి గళం వినిపించిన పరిస్థితి కనిపించింది. ఆది నారాయణ రెడ్డి రాజీనామా ప్రకటన ఈ అసంతృప్తిని మరింత పెంచింది.ఇటీవల జరిగిన ఉమ్మడి మీడియా సమావేశంలో సైతం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జనసేన మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్థానిక ఎన్నికల్లో కొన్ని చోట్ల కూటమి పార్టీల మధ్య స్వల్ప సమన్వయ లోపాలు తలెత్తాయని అంగీకరించారు. పైస్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అగ్రనేతల మధ్య అద్భుతమైన అవగాహన ఉన్నప్పటికీ, కిందిస్థాయి కార్యకర్తలు , గ్రామ నాయకుల మధ్య ఆ స్థాయి సమన్వయం ఇంకా పూర్తిస్థాయిలో రాలేదని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. రెండు విడతల పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత జనసేన నుంచి ఈ ప్రకటన రావడంపై సోషల్ మీడియాలో భిన్న స్పందనలు వ్యక్తమవుతున్నప్పటికీ, రాబోయే విడతల్లో గ్రామాల్లో పోటీ మరింత ఆసక్తికరంగా మారనుంది. పార్టీ గుర్తులు లేని ఎన్నికలు కావడంతో కూటమి పార్టీల మద్దతుదారులు స్నేహపూర్వక పోటీ పేరుతో బరిలోకి దిగితే, ఆ ఓట్ల చీలిక కొన్ని చోట్ల అయినా సమస్యలు సృష్టించే అవకాశం ఉంది.

సగరుల న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా వినతిపత్రం సమర్పణ!



శేరిలింగంపల్లినవంబర్ 24 : (విజన్ ఆంధ్ర) సగర ఫెడరేషన్ ను కార్పొరేషన్గా మార్చి పాలక మండలిని నియమించాల్నిజి. ఓ. 59 ని సవరణ చేసి ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో సగరులకు రిజర్వేషన్ శాతాన్ని పెంచాల్నిసగరులను నిర్మాణ రంగ కార్మికులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వడంతో పాటు పెన్షన్ వధకం అమలు చేయాల్నిహైదరాబాద్ ట్యాంక్ బండ్ పై శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని నెలకొల్పాలిబిసి-డి నుంచి బిసి ఏ లోకి మార్చాతెలంగాణ రాష్ట్ర సగర సంఘం పిలుపు మేరకు, రాష్ట్ర సగర సంఘం ఆమోదించిన తీర్మానాల ప్రకారం, వారి సమస్యలు, పలు అభివృద్ధి పనుల పై తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉపరి శేఖర్ సగర గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర ఆధ్వర్యంలో,శేరిలింగంపల్లి లోని ప్రాంతీయ నంఘాలైనా అంజయ్య నగర్,హఫీజ్ పేట్, కొండాపూం ,లింగంపల్లి,రాయదుర్గం,తదితర సంఘాల నాయకులు,నియోజకవర్గ సగర బంధువులు కలిసి, సగరుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినదిఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఉపరి శేఖర్ సగర మాట్లాడుతూ ఉపర సగర కులస్తులు ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గాని, ఇప్పుడు ఏర్పడ్డ నూతన తెలంగాణ రాష్ట్రంలో కానీ సగరుల నుంచి ఒక వ్యక్తి కూడా చట్టసభలలో సగరులు లేరని,సగరుల గురించి,సగర కులం గురించి సగరుల బాధల గురించి,హక్కుల గురించి పోరాడే వ్యక్తి చట్టసభలలో లేడు అలాంటి పేద ఉపర కులస్తుల గురించి ఇప్పటికీ ప్రభుత్వాలు సగరుల బాధలను గుర్తించడం లేదని.కావున సగరులకు రావలసిన, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో అన్యాయం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజక వర్గంలో ఉన్న సగరులు నాకు ఎంతగానో అండగా నిలిచారు అని ,సగరుల అభ్యున్నతి కి ఎంతగానో కృషి చేశానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, మీ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం కోశాధికారి కానుగంటి శ్రీనివాస్ సగర,గ్రేటర్ ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్రాములు సగర,గ్రేటర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర,నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రాంతీయ సంఘాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కోశాధికారులతో పాటు పెద్ద సంఖ్యలో నియోజకవర్గ సగర బంధువులు పాల్గొన్నారు.

13 శాతం రేషన్ కార్డులు ఇన్‌క్లూజన్ ఎర్రర్

హైదరాబాద్, నవంబరు 24,దేశవ్యాప్తంగా కోట్లాది మంది పేదల ఆకలి తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థలో భారీ ఎత్తున అవకతవకలు జరుగుతున్నట్లు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' కింద లబ్ధి పొందుతున్న వారిలో పెద్ద సంఖ్యలో అనర్హులు ఉన్నారని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం నిర్వహించిన తాజా అధ్యయనంలో బట్టబయలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 51,303 లబ్ధిదారుల కుటుంబాలపై ఈ సమగ్ర సర్వే నిర్వహించగా, మొత్తం లబ్ధిదారుల్లో 13.2 శాతం 'ఇన్‌క్లూజన్ ఎర్రర్' (అనర్హులను జాబితాలో చేర్చడం) ఉన్నట్లు అధికారులు గుర్తించారు.నిబంధనల ప్రకారం కేవలం ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు మాత్రమే ఉచిత రేషన్ అందాల్సి ఉండగా, సంపన్న వర్గాలు సైతం ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు సర్వేలో తేలింది. సొంత కార్లు ఉన్నవారు, ఇళ్లలో ఏసీలు (ఎయిర్ కండిషనర్లు) వినియోగిస్తున్నవారు, మూడు లేదా అంతకంటే ఎక్కువ గదులు ఉన్న పక్కా భవనాల్లో నివసిస్తున్నవారు కూడా ఉచిత రేషన్ బియ్యం తీసుకుంటున్నారు. వీరితో పాటు కుటుంబ సభ్యుల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నవారు కూడా పేదల కోటాలో ఉచిత ఆహార ధాన్యాలు పొందుతున్నట్లు వెల్లడి కావడం విస్మయానికి గురిచేస్తోంది. పట్టణ ప్రాంతాల్లో 15.6 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 12.5 శాతం మేర ఈ అనర్హులు ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది.ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ (39.5 శాతం), త్రిపుర, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ లోపాలు అత్యధికంగా నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా సుమారు 81.35 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్న నేపథ్యంలో, అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరగకుండా ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆదాయపు పన్ను, రవాణా శాఖ, కార్పొరేట్ వ్యవహారాల శాఖల డేటాబేస్‌లతో రేషన్ కార్డుల వివరాలను అనుసంధానించి అనర్హులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేసింది. త్వరలోనే దేశవ్యాప్తంగా బోగస్, అనర్హుల రేషన్ కార్డులను తొలగించి, వారి స్థానంలో నిజమైన అర్హులకు కొత్త కార్డులు మంజూరు చేసేందుకు కేంద్రం కార్యాచరణ సిద్ధం చేసింది.

రష్యా విమానాల చొరబాటు

దక్షిణ కొరియా: దక్షిణ కొరియా తూర్పు తీరంలో మంగళవారం ఉదయం స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. రష్యన్ సైనిక విమానాలు తమ ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్ (ఏడీఐజడ్)లోకి ప్రవేశించడంతో, దక్షిణ కొరియా వైమానిక దళం తక్షణమే స్పందించి తమ ఫైటర్ జెట్లను రంగంలోకి దించింది. రష్యన్ విమానాలు జోన్‌లోకి ప్రవేశించక ముందే వాటి కదలికలను గుర్తించిన దక్షిణ కొరియా సైన్యం అప్రమత్తమైంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా తమ ఫైటర్ జెట్ల ద్వారా 'టాక్టికల్ మాన్యువర్స్' నిర్వహించింది. కొద్దిసేపటి తర్వాత రష్యన్ విమానాలు ఆ ప్రాంతం నుంచి వెనుదిరిగాయి. అయితే, రష్యన్ విమానాలు దేశ సార్వభౌమ గగనతలంలోకి ప్రవేశించలేదని, కేవలం ఏడీఐజడ్ పరిధిలోనే ఉన్నాయని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ (జేసీఎస్) స్పష్టం చేశారు. ఒక దేశ గగనతలంలోకి సమీపించే విమానాలను గుర్తించి, స్పందించేందుకు ఏర్పాటు చేసుకునే ప్రత్యేక జోన్‌నే ఏడీఐజడ్ అంటారు. ఇది సార్వభౌమ గగనతలం కిందికి రాదు. ఈ ఘటన సమయంలో స్వల్ప గందరగోళం కూడా నెలకొంది. మొదట, రష్యన్ విమానం గగనతలంలోకి చొరబడిందనే సమాచారంతో అధికారులు తూర్పు తీరంలోని ఉల్లెంగ్ ద్వీపానికి ఖాళీ చేయాలంటూ హెచ్చరిక జారీ చేశారు. అయితే, కేవలం మూడు నిమిషాల్లోనే అది పొరపాటని గ్రహించి హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. ఉత్తర కొరియా విమానం ఉల్లెంగ్ ప్రాంతానికి సమీపంలో ఉందనే తప్పుడు సమాచారంతో స్థానిక ప్రభుత్వం ఈ హెచ్చరిక జారీ చేసినట్లు యోన్‌హాప్ వార్తా సంస్థ నివేదించింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, రష్యన్ విమానాలు జోన్ నుంచి పూర్తిగా నిష్క్రమించాయని సైన్యం తెలిపింది. ఈ ఘటనపై రష్యా రక్షణ శాఖ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

రైస్ మిల్లర్ల అక్రమాలు రూ. 6,700 కోట్లు

హైదరాబాద్, నవంబరు 24, తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్ పేరిట ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించిన అక్రమార్కులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణను మరింత వేగవంతం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ధాన్యాన్ని కాజేసి, బియ్యం తిరిగి అప్పగించని రైస్ మిల్లర్లపై ఈడీ మరిన్ని మనీలాండరింగ్ కేసులు నమోదు చేస్తూ కఠిన చర్యలకు ఉపక్రమించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం, 2021?22 ఖరీఫ్ సీజన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 6,700 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టినట్లు విచారణ సంస్థలు గుర్తించాయి. ఈ భారీ కుంభకోణం వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీలు, అక్రమ ఆస్తుల కూడబెట్టడంపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది.రైతుల నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ మిల్లింగ్ కోసం రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. అయితే, నిబంధనల ప్రకారం బియ్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వానికి అప్పగించాల్సిన పలువురు మిల్లర్లు ఆ ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించుకుని సొమ్ము చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో రాష్ట్ర విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, పౌరసరఫరాల శాఖ నిర్వహించిన తనిఖీల్లో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలు మాయమైనట్లు తేలడంతో, రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఆ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ, భారీ స్థాయిలో నిధుల మళ్లింపు జరిగినట్లు ఆధారాలు సేకరించింది.ప్రస్తుతం ఈడీ అధికారులు తెలంగాణలోని కీలక జిల్లాలైన నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, మెదక్ తదితర ప్రాంతాల్లోని డిఫాల్టర్ రైస్ మిల్లుల జాబితాను జల్లెడ పడుతున్నారు. ధాన్యాన్ని అమ్ముకుని ఆ డబ్బుతో బినామీ పేర్లతో కొనుగోలు చేసిన స్థిరాస్తులు, బ్యాంకు ఖాతాల వివరాలను ఆరా తీస్తున్నారు. ఇప్పటికే పలువురు బడా మిల్లర్లకు సమన్లు జారీ చేసి విచారణ జరుపుతుండగా, అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేసే దిశగా ఈడీ కసరత్తు ముమ్మరం చేసినట్లు సమాచారం. ఇందులో కొందరు అధికారులు, రాజకీయ నేతల ప్రమేయం ఉందా అనే కోణంలోనూ విచారణ కొనసాగుతోంది.ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించిన రైస్ మిల్లింగ్ మాఫియాపై ఈడీ దూకుడు పెంచడంతో అక్రమార్కుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బకాయిల వసూలుకు కఠిన నిబంధనలు అమలు చేస్తుండగా, మరోవైపు ఈడీ మనీలాండరింగ్ కేసులతో ఉచ్చు బిగిస్తుండటంతో?రాబోయే రోజుల్లో ఈ కుంభకోణంలో మరిన్ని సంచలన అరెస్టులు, ఆస్తుల జప్తు చర్యలు ఉండే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బ్రాండ్లపై తనిఖీలు

ముంబై, నవంబరు 24, బిస్లరీ సంస్థ ఉత్పత్తుల్లో హానికారక రసాయనాలు ఉన్నట్లు వెలువడిన నివేదికలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బ్రాండ్లపై తనిఖీలు చేపట్టాలనే నిర్ణయానికి వచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు రాయిటర్స్ వార్తా సంస్థకు వెల్లడించాయి. భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ బిస్లరీ ఇంటర్నేషనల్ మధ్య తలెత్తిన వివాదంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. బిస్లరీ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ నమూనా ఒకటి సురక్షితం కాదని తేలడంతో ఆ సంస్థపై విచారణకు ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతించింది.అయితే, ఆ తర్వాత నిర్వహించిన పరీక్షల్లో బిస్లరీ నమూనాలు ఆహార భద్రతా నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని తేలినట్లు ప్రభుత్వ వర్గాలు రాయిటర్స్‌కు తెలిపాయి. అంతకుముందు, సురక్షితం కాదని గుర్తించిన కంపెనీ ప్యాకేజ్డ్ వాటర్ బ్యాచ్‌లను వెనక్కి తీసుకుంది.నాణ్యత ప్రమాణాలను అందుకోని ఉత్పత్తులు సెప్టెంబర్ 2025లో తమ గోవా ప్లాంట్‌లో తయారైన ఒక బ్యాచ్‌కు సంబంధించినవని బిస్లరీ వివరణ ఇచ్చ్చింది. సేకరించిన ఆరు నమూనాల్లో ఐదు నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని, అయితే ఒక దాంటో మాత్రమే 'బ్రోమేట్' స్థాయిలు నిర్దేశిత పరిమితి కంటే ఎక్కువగా నమోదయ్యాయని కంపెనీ తెలిపింది.దీనిపై తాము అప్పీల్ చేయగా, ఆ నమూనాను రిఫరల్ ల్యాబొరేటరీకి పంపారని బిస్లరీ వెల్లడించింది. అక్కడ జరిగిన పరీక్షల్లో బ్రోమేట్ స్థాయిలు పరిమితికి లోబడే ఉన్నాయని తేలినప్పటికీ, 'పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్స్' ఉన్నట్లు ల్యాబ్ ప్రత్యేకంగా గుర్తించిందని పేర్కొంది.అదే నమూనానుఆమోదించిన మరో ల్యాబ్‌లో స్వతంత్రంగా పరీక్షించగా, అందులో కూడా బ్రోమేట్ స్థాయిలు నిర్దేశిత పరిమితిలోనే ఉన్నాయని బిస్లరీ స్పష్టం చేసింది. ఈ పరీక్షా ఫలితాలను ఫిబ్రవరి 2026లో నియంత్రణ సంస్థకు సమర్పించామని, ఆ తర్వాత వారి నుంచి ఎటువంటి సమాచారం రాకపోవడంతో ఆ వివాదం ముగిసిపోయిందని తాము భావించినట్లు బిస్లరీ వివరించింది.కాగా, బిస్లరీతో పాటు మరికొన్ని సంస్థలకు చెందిన ఆహార ఉత్పత్తులపై ప్రాసిక్యూషన్‌కు ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతించింది. వీటిలో వసంత్ మసాలా, టిట్-బిట్ ఫుడ్స్ ఇండియా, మిమాంస ఇండస్ట్రీస్, ఆశా కన్ఫెక్షనరీ వంటి సంస్థలలు ఉన్నాయి. దీంతో పాటుగా ఆహార ప్రమాణాలు పాటించని ఉర్మి లైఫ్‌సైన్సెస్ ఎల్ఎల్పీ, గౌర్ ఆయుర్వేదిక్ స్టోర్ లైసెన్స్‌లను కూడా తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. నిర్దేశిత భద్రతా ప్రమాణాలను అందుకోని ఆ ఉత్పత్తులు సురక్షితం కాదని తేలడంతో, ఆహార భద్రత ప్రమాణాల చట్టం, 2006 కింద బిస్లరీ సహా ఈ సంస్థలపై విచారణకు అనుమతి మంజూరు చేసింది.

కమలం గూటికి తలసాని ఫ్యామిలీ

హైదరాబాద్, నవంబరు 24ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడినట్లు నిరూపితం కావడంతో

కమలంలో పెరుగుతున్న అసహనం

విశాఖపట్టణం, నవంబరు 24,ఏపీ బీజేపీలో అసంతృప్తి బాహాటం అవుతోంది. తమకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన అవకాశాలు దక్కలేదని కాషాయం పార్టీలో చర్చ సాగుతోంది. చాలా మంది మౌనంగా ఉంటే కొంత మంది బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. మొన్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ భీమవరంలో తమకు తక్కువ వార్డులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తే నిన్న జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి జెడ్పీ చైర్ పర్సన్ పదవి ఇవ్వలేదని ఆగ్రహించారు. తాజాగా జీవీఎంసీలో డిప్యూటీ మేయర్ పదవిని బీజేపీకి కేటాయించక పోవడం పట్ల ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మీడియా ముందే అసహనం వ్యక్తం చేశారు ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మిత్రుల పట్ల పెద్దన్న టీడీపీ వ్యవహరించిన తీరు మీద చర్చ సాగుతోంది. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది, ఉత్తరాదిన ఆ పార్టీకి బలం ఉంది, కానీ ఏపీలో లేదు, ఈ సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఏ పార్టీ అయినా బలం పెంచుకోవడానికే పొత్తు పెట్టుకుంటాయి. కానీ అదేమిటో తెలియదు కానీ బీజేపీ ఎపుడు పొత్తు పెట్టుకున్నా కూడా ఎత్తిగిల్లలేకపోతోంది. ఇక తాజాగా చూస్తే జనసేన కూడా మిత్రపక్షంగా ఉంది. చిత్రమేంటి అంటే జనసేన కంటే కూడా బీజేపీని తక్కువ చేసి చూస్తున్నారు అని కాషాయ దళం ఆవేదన వ్యక్తం చేస్తోంది. తమ పార్టీకి కోరుకున్న సీట్లు ఇవ్వడం లేదని ఆవేదన చెందుతున్నారు.: విశాఖలో చూస్తే 120 వార్డులకు గానూ 20 వార్డులు బీజేపీ పొత్తులో భాగంగా అడిగింది. అయితే 11 మాత్రమే ఆ పార్టీకి ఇచ్చారు. అందులో 8 మంది గెలిచారు. అయితే ఆ మిగిలిన మూడు సీట్లలో కూడా ఇండిపెండెంట్లని దించి ఓడించారని బీజేపీ నాయకులు అంటున్నారు. మేయర్ పదవి అడిగితే డిప్యూటీ మేయర్ అయినా ఇవ్వలేదని ఆగ్రహిస్తున్నారు. ఇలాగైతే ఎలా అని వాపోతున్నారు. తాము పొత్తు ధర్మాన్ని కూటమి ఐక్యతను మనసులో ఉంచుకుని సర్దుకుని పోతున్నామని విష్ణు కుమార్ రాజు అయితే మీడియా ముందు ఓపెన్ అయిపోయారు.ఇలాగైతే 2029 ఎన్నికల్లో ఎమ్మెల్యే సీట్లు కూడా తమకు దక్కుతాయా అని బీజేపీ నేతలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఆనాటికి ఏవో కారణాలు చెప్పి అయినా తమను పక్కన పెడితే తమ పరిస్థితి ఏమిటి అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా బీజేపీలో చర్చ సాగుతూంటే జాతీయ నాయకత్వం కానీ రాష్ట్ర నాయకత్వం కానీ కూటమి పెద్దలతో చర్చించడం లేదా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. అయితే బీజేపీకి సీట్లు బాగానే ఇచ్చామని వారి బలం బట్టే అది కూడా అని కూటమిలో వినిపిస్తున్న మాట. అయితే సీట్లు ఇచ్చినా పొత్తులలో భాగంగా ఓట్ల బదలాయింపు అయితే కొన్ని చోట్ల సరిగ్గా జరగలేదని కాషాయదళంలో వినిపిస్తోంది. అందుకే తాము ఓటమి చెందామని అంటున్నారు. విజయనగరం జిల్లాలోని నెల్లిమర్లలో మునిసిపల్ చైర్ పర్సన్ సీటుని బీజేపీకి కేటాయించారు. కానీ టీడీపీ నుంచి రెబెల్ పోటీ చేసి బీజేపీని అభ్యర్థిని ఓడించారు అని గుర్తు చేస్తున్నారు. అలాగే అనంతపురం కార్పోరేషన్ విషయంలో కూడా మిత్రుల నుంచి పూర్తి సహకారం దక్కడంలేదని బీజేపీ నేతలు అంటున్నారు. మొత్తంగా చూస్తే ఏపీ బీజేపీలో అయితే అసంతృప్తి అధికంగానే ఉంది. పార్టీలో జరుగుతున్న ఈ పరిణామాలను జాతీయ నాయకత్వం అయినా గమనించి చక్కదిద్దుతుందా లేదా అన్నదే చర్చగా ఉంది మరి.

కార్తీక దీపం వివాదం.. మదురై జిల్లావ్యాప్తంగా నిషేధాజ్ఞలు

మదురై తమిళనాడులోని మదురై జిల్లాలో కార్తీక దీపోత్సవం నేపథ్యంలో అధికారులు జిల్లావ్యాప్తంగా నిషేధాజ్ఞలు విధించారు. తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న స్తంభంపై దీపం వెలిగించే అంశంపై ఘర్షణలు తలెత్తే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నిషాంత్ కృష్ణ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షలు ఈనెల 23 రాత్రి 9 గంటల నుంచి 25 ఉదయం 10 గంటల వరకు అమల్లో ఉంటాయి. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ఈ నిషేధాజ్ఞలు కొనసాగుతాయి. తిరుప్పరంకుండ్రం కొండపై దీపం వెలిగించాలంటూ ఒక వర్గం, అందుకు వ్యతిరేకంగా మరో వర్గం జననవిూకరణకు ప్రయత్నిస్తున్నట్లు మదురై నగర పోలీసు కమిషనర్, జిల్లా ఎస్పీ, తిరుమంగళం రెవెన్యూ డివిజనల్ అధికారి నివేదికలు సమర్పించారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఇరు వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. దీంతో ఘర్షణలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ముందుజాగ్రత్త చర్యగా నిషేధాజ్ఞలు విధించారు.

ఈ కార్యకలాపాలపై నిషేధం: నిషేధాజ్ఞలు అమల్లో ఉన్న సమయంలో మదురై జిల్లావ్యాప్తంగా సభలు, ఆందోళనలు, నిరసనలు, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహించరాదు. తిరుప్పరంకుండ్రం కొండపైకి ఎవరూ ఎక్కరాదు. అయితే, అధికారుల అనుమతితో నిర్వహించే సమావేశాలు, ఊరేగింపులకు మినహాయింపు ఇచ్చారు. వివాహాలు, అంత్యక్రియలు వంటి వాటికి అనుమతి ఇచ్చారు. అరుళ్మిగు సుబ్రమణ్య స్వామి ఆలయానికి చెందిన సిబ్బంది నిర్వహించే మతపరమైన కార్యక్రమాలు, సంప్రదాయ పండుగ ఆచారాలకూ మినహాయింపు కల్పించారు. కాగా.. తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న స్తంభంపై కార్తీక దీపం వెలిగించేందుకు ఈనెల 20న సుప్రీంకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాలను పునఃపరిశీలించాలని కోరుతూ తమిళనాడు ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఈ పిటిషన్ ఇంకా విచారణకు రాలేదు. కార్తీక దీపోత్సవం మంగళవాం జరగనున్న నేపథ్యంలో ప్రత్యేక విచారణకు అత్యవసర అనుమతి పొందితే తప్ప ఆ పిటిషన్‌పై విచారణ జరిగే అవకాశాలు లేవు. ఈ నేపథ్యంలో తిరుప్పరంకుండ్రం కొండ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

రోడ్డు ప్రమాదంలో కేసీఆర్ అటెండర్ మృతి

రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామ సమీపంలోని హనుమాన్ నగర్ చౌరస్తా వద్ద రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వెంకయ్యకుంట వద్ద బైక్‌ను ఉనుక లారీ ఢీకొట్టగా.. బైక్‌పై ప్రయాణిస్తున్న యువకులకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో కస్తూరి మహేందర్ రెడ్డి అలియాస్ మణికుమార్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన భరత్‌ను ఆసుపత్రికి తరలించగా, రాత్రి 2 గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మణికుమార్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా పని చేస్తున్నాడు.

వంగవీటికి సమస్యలు స్వాగతం

కాకినాడ నవంబరు 24,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న విజయవాడ నగరానికి కొత్త పాలకవర్గం కొలువుదీరింది. జనసేన పార్టీ నాయకుడు వంగవీటి రాధాకృష్ణ నగర మేయర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు 86 మంది కార్పొరేటర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. కొన్ని రాజకీయ విమర్శలు, వివాదాల మధ్య ఈ కార్యక్రమం పూర్తయి నగరంలో కొత్త పాలనకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాధా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటివరకు ఉన్న పరిస్థితులకు భిన్నంగా విజయవాడ రూపురేఖలను మార్చేలా పనిచేస్తామని ఆయన సంకేతాలు ఇవ్వడంతో నగరవాసుల్లో కొత్త ఆశలు మొదలయ్యాయి.అయితే మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన రాధాకు ముందున్న పనులు అంత తేలికైనవి కావు. నగరంలో చాలా కాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య విజయవాడ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. అమరావతి రాజధాని ప్రాంతానికి విజయవాడ ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉండటంతో నిత్యం వేలాది వాహనాలు నగరంలోకి వస్తుంటాయి. దీంతో ప్రధాన రహదారులపై రద్దీ పెరుగుతోంది. బెంజ్ సర్కిల్ విస్తరణ ప్రతిపాదన చాలాకాలంగా చర్చల్లో ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చలేదు. అలాగే ఏలూరు రోడ్డు లో కొత్త వంతెన నుంచి బస్టాండ్ వరకు రహదారి విస్తరణ పనులు కూడా ముందుకు సాగాల్సి ఉంది.నగరంలో ఫ్లైఓవర్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపైనా కొత్త మేయర్ దృష్టి పెట్టాల్సి ఉంటుంది. శివారు ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పటికీ ప్రధాన నగరంలోని కొన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు ఆశించిన స్థాయిలో లేవనే అభిప్రాయాలు ఉన్నాయి. పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రహదారుల నిర్వహణ వంటి సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.మరో కీలకమైన అంశం కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇళ్ల పట్టాల పంపిణీ. సుమారు 2.3 లక్షల మందికి పట్టాలు అందించాల్సి ఉందనే అంశం ప్రస్తావనలో ఉంది. ఈ ప్రక్రియను సంబంధిత ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లడం మేయర్‌కు మరో ముఖ్యమైన బాధ్యతగా మారనుంది. ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అక్కడి ప్రజలు ఆశిస్తున్నారు.అభివృద్ధి పనులతో పాటు రాజకీయ సమన్వయం కూడా రాధాకు పెద్ద పరీక్ష కానుంది. విజయవాడ కార్పొరేషన్‌లో జనసేనకు 19 మంది కార్పొరేటర్లు ఉండగా, తెలుగుదేశం పార్టీ కి 53 మంది సభ్యులున్నారు. ఈ నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య సమన్వయం కొనసాగించడం కీలకం. నగర అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాల్లో అందరినీ కలుపుకొని వెళ్లాల్సి ఉంటుంది.వంగవీటి రంగా వారసుడిగా రాధాకు విజయవాడలో ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఆ గుర్తింపును మించి తన పనితీరుతో ప్రజల మనసులు గెలుచుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు ఆయనపై ఉంది. రాజకీయ వారసత్వం పదవిని అందించవచ్చు కానీ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే అభివృద్ధి పనులే కొలమానం. విజయవాడకు కొత్త రూపు తీసుకురావాలన్న లక్ష్యాన్ని రాధా ఎంతవరకు నెరవేరుస్తారో రాబోయే రోజుల్లో తేలనుంది.రాధాకృష్ణన్ అందుకేవంగవీటి రాధా క్రిష్ణ అంటే అందరికీ తెలుసు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా 2004లో గెలిచిన రాధా క్రిష్ణ దివంగత నేత వంగవీటి రంగా కుమారుడు అన్నది ఇంకా బాగా తెలుసు. షార్ట్ కట్ లో రాధా అని కూడా బాగా పాపులర్. కానీ విజయవాడ మేయర్ గా ఆయన ప్రమాణం చేస్తున్నప్పుడు తన పేరు వంగవీటి రాధాకృష్ణన్ అని పలికారు. దాంతో సభలో ఉన్న వారు ఏమిటి ఆయన తప్పు చదువుతున్నారా లేక తాము తప్పుగా విన్నామా అన్న డౌట్ లో పడిపోయారు. అయితే రాధా తన పేరుని కరెక్ట్ గానే చదివారు అని అంతా కరెక్ట్ గానే విన్నారు అన్నది తరువాత తెలిసింది. మరి రాధా క్రిష్ణ అన్న తెలుగు పేరు కదా ఈ తమిళ్ కలిసిన క్రిష్ణన్ అన్న పేరు ఎలా వచ్చింది అన్నదే ఇపుడు అంతా ఆలోచిస్తున్నారు. అయితే ఈ పేరు వెనక ఒక స్టోరీ ఉంది. అది ఇంట్రెస్టింగ్ గానే ఉంది. జనాలందరికీ రాధా క్రిష్ణగా పేరుతో పరిచయం ఉన్నా ఆయన పూర్తి పేరు వంగవీటి రాధాక్రిష్ణన్. అలాగే ఆయన పేరు ప్రభుత్వ రికార్డుల్లో ఉంది. అందుకే విజయవాడ నగర పాలక సంస్థ నూతన మేయర్‌గా ఆయన ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వంగవీటి రాధాకృష్ణన్ అనే నేను అని పలికారు. అయితే ఈ కొత్త పేరుపై చర్చ అంతటా మొదలైంది. కానీ దీని వెనుక ఉన్న అసలు కారణం ఉంది. స్కూల్ రికార్డుల ప్రకారం అదే పేరు ఉంది. రాధా తల్లిదండ్రులు మొదట వంగవీటి రాధాకృష్ణ అనే పేరు పెట్టారు. అది రాధా పెద నాన్న పేరు. అయితే రాధాని ఆయన చిన్నతనంలో తమిళనాడులోని ఊటీలో పాఠాశాలలో చదివించారు. అలా ఆయన చదువుకునే సమయంలో అక్కడ పాఠశాల అధికారులు తమిళ శైలిలో ఆయన పేరు చివర 'న్' చేర్చి రాధాకృష్ణన్ గా స్కూల్ రికార్డులలో నమోదు చేశారు.ఆ తరువాత అదే కొనసాగుతూ అధికారిక ధృవపత్రాలలోనూ ఉంది. అప్పటి నుంచి ఆయన చదువుకున్న సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్, ఎన్నికల అఫిడవిట్లు ఇతర ప్రభుత్వ రికార్డులన్నింటిలోనూ అదే పేరు కొనసాగుతోంది. ఇక బయట ప్రజలకు, రాజకీయ వర్గాలకు ఆయన వంగవీటి రాధా లేదా రాధాకృష్ణగా సుపరిచితులైనప్పటికీ, చట్టపరమైన నిబంధనల ప్రకారం మేయర్ ప్రమాణ స్వీకారంలో తన అధికారిక పేరునే ఉపయోగించారు. అదన్న మాట సంగతి. మొత్తం మీద చూస్తే వంగవీటి రాధా క్రిష్ణన్ అన్నది ఆయన అసలు పేరు అని మేయర్ ప్రమాణం సందర్భంగా అంతా సరి కొత్తగా తెలుసుకున్నారు. దేశ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాక్రిష్ణన్ ఉన్నారు. అలాగే . ఇపుడు విజయవాడ మేయర్ గా రాధాక్రిష్ణన్ ఉన్నారు అని అంతా అంటున్నారు. తమిళనాడులో పుట్టి దేశానికి రాష్ట్రపతి అయిన రాధాక్రిష్ణన్ స్ఫూర్తితో అనేక మంది ఆ పేరుని పెట్టుకుంటారు ఇది ఎక్కువగా తమిళనాడులో జరుగుతుంది.

లక్షల డాలర్లకు ఆశపడి.. దేశ రహస్యాలు అమ్మేసిన చైనా అధికారికి మరణశిక్ష!

- విదేశీ మహిళా స్పై వలలో చిక్కినట్లు వెల్లడి
- లక్షలాది యువాన్లు తీసుకుని రహస్యాలు లీక్
- 'మా' ఇంటిపేరు గల అధికారికి శిక్ష పడినట్లు ప్రకటన
- సోషల్ మీడియా ద్వారా వివరాలు బయటపెట్టిన చైనా ఏజెన్సీ

చైనా: విదేశీ గూఢచారి సంస్థలకు దేశ రహస్యాలను లీక్ చేశాడన్న తీవ్ర ఆరోపణలపై చైనాలో ఓ ప్రభుత్వ అధికారికి మరణశిక్ష విధించారు. ఈ సంచలన విషయాన్ని చైనాకు చెందిన నేషనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ స్టేట్ సీక్రెట్ ప్రొటెక్షన్ (బామిగువాన్) సోషల్ మీడియా ద్వారా నవంబర్ 23న అధికారికంగా వెల్లడించింది. ఈ ఘటన చైనా అధికార వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఏజెన్సీ కథనం ప్రకారం, శిక్ష పడిన అధికారి ఇంటిపేరు 'మా'. గతంలో విదేశాల్లో పనిచేస్తున్న సమయంలో 'కైలిన్' అనే మారుపేరు గల ఓ విదేశీ మహిళా గూఢచారితో ఆయనకు పరిచయం ఏర్పడింది. చైనీస్ భాష నేర్చుకోవాలనే నెపంతో ఆమె 'మా'తో సాన్నిహిత్యం పెంచుకుని, ఆ తర్వాత 'టాంగ్ జెంగ్' అనే మరో నిఘా అధికారికి పరిచయం చేసింది. కొంతకాలానికి, గతంలో 'మా' చేసిన కొన్ని నిబంధనల ఉల్లంఘనలను అడ్డుపెట్టుకుని, వారు ఆయనను బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించారు. తమతో సహకరించకపోతే ఆ వివరాలను చైనా ప్రభుత్వానికి అందిస్తామని బెదిరించారు. ఈ ఒత్తిడికి లొంగిపోయిన 'మా', గూఢచర్యానికి అంగీకరించాడు. వారు ప్రత్యేకంగా ఇచ్చిన ల్యాప్‌టాప్ ద్వారా డజన్ల కొద్దీ జాతీయ రహస్యాలను విదేశీ ఏజెన్సీకి చేరవేశాడు. ఈ సమాచారం అందించినందుకు ప్రతిఫలంగా 'మా' మిలియన్ యువాన్లకు పైగా (సుమారు 1,50,000 డాలర్లు) అందుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేరం రుజువు కావడంతో కోర్టు అతడికి మరణశిక్ష విధించింది. జీవితాంతం రాజకీయ హక్కులను రద్దు చేయడంతో పాటు, వ్యక్తిగత ఆస్తులన్నింటినీ జప్తు చేయాలని ఆదేశించింది. అయితే, ఈ గూఢచర్యం వెనుక ఏ దేశం ఉంది? నిందితుడి పూర్తి వివరాలు ఏంటి? శిక్ష ఎప్పుడు అమలు చేస్తారు? అనే అంశాలను చైనా ప్రభుత్వం గోప్యంగా ఉంచింది. కీలక పదవుల్లో ఉన్న అధికారులను లక్ష్యంగా చేసుకుని విదేశీ ఏజెన్సీలు ఇలాంటి వలలు పన్నుతాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఈ ఘటన ద్వారా తమ దేశ పౌరులను, అధికారులను చైనా ప్రభుత్వం హెచ్చరించింది.

గోల్డ్ మ్యాన్ వ్యవహారంపై ఐటీ దృష్టి

హైదరాబాద్, నవంబరు 24, సోషల్ మీడియా వేదికలపై కిలోల కొద్దీ బంగారు ఆభరణాలు ధరించి, విలాసవంతమైన జీవనశైలితో యువతను ఆకర్షిస్తున్న 'గోల్డ్ మ్యాన్'ల వ్యవహారంపై ఇప్పుడు ఐటీ శాఖ దృష్టి సారించింది. తెలంగాణ గోల్డ్ మ్యాన్ గా గుర్తింపు పొందిన యాదగిరి చిన్న గౌడ్ అలియాస్ దర్గా చిన్న పహిల్వాన్ కేసు ఇప్పుడు సంచలనంగా మారింది. ఇటీవల ఆదాయపు పన్ను శాఖలోని బినామీ ఆస్తుల నిరోధక విభాగం రాయదుర్గంలోని ఓ భారీ నివాస భవనాన్ని, దాని అద్దె ఆదాయాన్ని తాత్కాలికంగా అటాచ్ చేయడం ఈ కేసులో కీలక మలుపు.శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ నవ్ ఖల్సా గ్రామంలోని 222 చదరపు గజాల స్థలాన్ని 2019 జూలై 1న యాదగిరి ప్రణయ్ గౌడ్ పేరు మీద రిజిస్టర్ చేశారు. ఆ సమయంలో ప్రణయ్ కేవలం ఒక విద్యార్థి. ఎలాంటి పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం లేని వ్యక్తి రూ. 26.70 లక్షల విలువైన స్థలాన్ని ఎలా కొనుగోలు చేశారన్నది ఐటీ అధికారుల ప్రధాన ప్రశ్న. రిజిస్ట్రేషన్ పత్రాల ప్రకారం రూ. 1.7 లక్షలు నగదు రూపంలో, మిగిలిన రూ. 25 లక్షలు మూడు బ్యాంకు లావాదేవీల ద్వారా చెల్లించారు. ఆ తర్వాత ఆ స్థలంలో గ్రౌండ్ ప్లోర్‌తో పాటు ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. ప్రతి అంతస్తులో రెండు 2ఱఱఐ ఫ్లాట్లు చొప్పున ఈ భారీ భవంతిని కట్టారు.ఈ వ్యవహారంలో అసలు ట్విస్ట్ ఏమిటంటే.. ప్రణయ్ గౌడ్, చిన్న గౌడ్ కుమారుడి బావమరిది. విచారణలో భాగంగా ప్రణయ్ తన బావ ద్వారానే ఈ నిధులు సమకూరాయని, తనకు సొంతంగా ఆస్తి కొనే స్తోమత లేదని స్పష్టం చేశారు. మరోవైపు, ప్రణయ్ బావ ఇచ్చిన వాంగ్మూలంలో తానే స్థలం కొనుగోలుకు, భవన నిర్మాణానికి అవసరమైన డబ్బు ఇచ్చానని, నిర్మాణదారులకు చెల్లించడానికి తనఖా రుణం కూడా సేకరించానని అంగీకరించారు. అయితే ఈ ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఎలాంటి రుణ ఒప్పంద పత్రాలు లేకపోవడం అధికారుల అనుమానాలకు బలం చేకూర్చింది.ఈ భవనం ద్వారా నెలకు రూ. 3.20 లక్షల అద్దె ఆదాయం వస్తోంది. ఆస్తి పత్రాల ప్రకారం ప్రణయ్ యజమాని అయినప్పటికీ, అద్దె డబ్బులు మాత్రం ప్రణయ్ బావ భార్యకు చెందిన సిటీ యూనియన్ బ్యాంక్ ఖాతాలోకి జమయ్యాయి. ఆ ఆస్తిపై ఆమెకు ఎలాంటి యాజమాన్య హక్కులు లేకపోయినా, ఆమె ఖాతా నుంచి తిరిగి ఆమె భర్త ఖాతాలకు ఆ నగదు బదిలీ అయినట్లు ఐటీ అధికారులు ఆధారాలు సేకరించారు. తాను ఇచ్చిన అప్పుకు బదులుగా నెలకు రూ. 1.76 లక్షల చొప్పున అద్దె రూపంలో తీసుకుంటున్నానని ప్రణయ్ బావ చెప్పిన సమాధానాన్ని అధికారులు తోసిపుచ్చారు. ఉమ్మడి లీజు ఒప్పందాలు, నగదు బదిలీ మార్గాలను విశ్లేషించిన ఐటీ విభాగం, బినామీ ఆస్తుల లావాదేవీల నిషేధ చట్టం ప్రకారం నవంబర్ 17న జాయింట్ కమిషనర్ అనుమతితో ఈ ఆస్తిని నిషేధిత జాబితాలో చేర్చారు. తెలంగాణ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు సమాచారం అందించి, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆస్తిని విక్రయించకుండా లేదా బదిలీ చేయకుండా నిషేధం విధించారు.ఈ మొత్తం వ్యవహారం వెలుగులోకి రావడానికి ప్రధాన కారణం చిన్న గౌడ్ ఇచ్చిన టీవీ, యూట్యూబ్ ఇంటర్వ్యూలే. 2026 ఏప్రిల్ 3న ఐటీ అధికారులు ఆదాయపు పన్ను చట్టం కింద ఆయన నివాసంలో సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో ఆయన వద్ద లభించిన 900 గ్రాముల బంగారంలో, 700 గ్రాములకు సరైన లెక్కలు లేకపోవడంతో అధికారులు వాటిని జప్తు చేశారు. ఆ బంగారం విలువ సుమారు రూ. కోటి ఉంటుందని, అద్దెలు, భూలావాదేవీల ద్వారా అది సమకూరిందని చిన్న గౌడ్ పేర్కొన్నప్పటికీ, సరైన ఆధారాలు చూపలేకపోయారు. విద్దూరమేమిటంటే, కోట్ల రూపాయల ఆస్తులు, కిలోల కొద్దీ బంగారం ప్రదర్శించే ఆయన తన ఐటీ రిటర్నుల్లో మాత్రం కేవలం రూ. 4 లక్షల ఆదాయాన్ని మాత్రమే చూపించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో పన్ను ఎగవేతదారులను పట్టుకోవడానికి దర్యాప్తు సంస్థలు కేవలం బ్యాంకు ఖాతాలపైనే ఆధారపడటం లేదు. సోషల్ మీడియా పోస్టులు, యూట్యూబ్ వీడియోలు, జీవనశైలి ప్రదర్శనలను కూడా ఆధారాలుగా తీసుకుని 'డేటా అనలిటిక్స్' ద్వారా విశ్లేషిస్తున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులను బినామీ పేర్లతో దాచిపెట్టవచ్చనే పాతకాలపు ఆలోచనలకు ఈ కేసు ఒక గట్టి హెచ్చరిక. పారదర్శకమైన ఆర్థిక లావాదేవీలు లేకపోతే, అక్రమ మార్గంలో కూడబెట్టిన సంపద ఏదో ఒకరోజు చట్టం ఉచ్చులో చిక్కక తప్పదని ఈ ఘటన మరోసారి రుజువు చేస్తోంది.

పథకాలపై నిఘూ ప్రచారం

తిరుపతి, నవంబరు 24,ఏపీపై కేంద్ర ప్రభుత్వం నిఘూ పెట్టిందని.. నివేదికలు కోరిందని.. కూటమి సర్కారులో తమకు అన్యాయం జరుగుతోందని బీజేపీ భావిస్తోందని అందుకే ఇలా సమాచారం తెప్పించుకునే ప్రయత్నంలో ఉందని జగన్ మీడియా సహా వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. వైసీపీ అనుకూల మీడియాలో కూడా పెద్ద ఎత్తున ఈ కథనాలు వస్తున్నాయి. మరి దీనిలో నిజం ఉందా? లేక.. బీజేపీ నాయకులను రెచ్చగొట్టే కార్యక్రమం ఏదైనా చేపట్టారా? అనేది చర్చకు దారితీస్తోంది.కేంద్ర ప్రభుత్వం నివేదికలు తెప్పించుకునే స్థాయిలో కూటమి ప్రభుత్వం లేదు. పైగా.. కేంద్రం లోని బీజేపీ పెద్దలకు ఉన్న ప్రధాన అలవాటు.. విపక్షాలు.. లేదా.. తమకు ఎదురుతిరిగే నాయకులు ఉన్న రాష్ట్రాల్లో ని ప్రబుత్వాల పైనే కన్నేస్తాయి. ప్రస్తుతం ఇలాంటి వాతావరణం.. మనకు తెలంగాణలో కనిపిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీని నేరుగా టార్గెట్ చేస్తున్న సీఎం రేవంత్‌తో పాటు.. తమకు అత్యంత ప్రత్యర్థి పక్షమైన కాంగ్రెస్ పార్టీ ఇక్కడ అధికారంలో ఉంది. దీనికితోడు.. తాము ఒకింత కష్టపడితే.. అధికారం దక్కించుకోవచ్చన ఆశ కూడా బీజేపీకి కనిపిస్తోంది. దీంతో తెలంగాణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. నివేదికలు కూడా తెప్పించుకుంటోంది స్వయంగా కూటమిలో బీజేపీ భాగస్వామ్య పార్టీ. అంతే కాదు.. టీడీపీ, జనసేనల అండ తోనే కేంద్రంలో ప్రబుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇక, ఏపీలోనూ తమ పార్టీ నాయకులు మంత్రులు గాఉన్నారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిలో బీజేపీ పాత్ర కూడా ఉందని చంద్రబాబు స్వయంగా చెబుతున్నారు. ఇక, పవన్ సంగతి ప్రత్యేకంగా చెప్పే పనేలేదు. ఆయన ఎక్కడ ఏమైకు దొరికినా.. ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపిస్తూనే ఉన్నారు. సో.. బీజేపీకి అనుమానం వచ్చేటంత రాజకీయాలు కానీ.. ఆ పార్టీ గ్రాఫ్ ను తగ్గించే రాజకీయ వ్యూహాలు కానీ లేవు. కాబట్టి నివేదికలు కోరే పరిస్థితి లేదని అంటున్నారు పరిశీలకులు. వైసీపీ గురించే నివేదికలు తెప్పించుకునే పరిస్థితి ఉందని విశ్లేషకులు అంటున్నా రు. 2024 తర్వాత.. వైసీపీ ఏమేరకు పుంజుకుంది? వచ్చే ఎన్నికల నాటికి ఆ పార్టీ పరిస్థితి ఏంటి?

చెక్ డ్యామ్ కట్టేశారు పవర్ ఆఫ్ పబ్లిక్

కరీంనగర్, నవంబరు 25, పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం రైతుల సహనానికి పరీక్ష పెట్టింది. ఏడాది కాలంగా దెబ్బతిన్న చెక్‌డ్యామ్‌కు మరమ్మతులు చేయాలంటూ ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకపోవడంతో అన్నదాతలే నడుం బిగించారు. ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా, తలా ఒక చేయి వేసి సొంత నిధులతో చెక్‌డ్యామ్ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల, కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తణుగుల గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్ వద్ద ఈ స్ఫూర్తిదాయక సంఘటన చోటుచేసుకుంది.ఈ ప్రాంతంలోని వ్యవసాయ బావులు, బోర్లు అడుగంటిపోతుండటంతో భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో 2022లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రూ.19 కోట్ల వ్యయంతో మానేరు వాగుపై ఈ చెక్‌డ్యామ్‌ను నిర్మించింది. దీనివల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులకు సాగునీటి భరోసా దక్కింది. అయితే, సరిగ్గా ఏడాది క్రితం అంటే 2025 నవంబర్ 21న ఈ చెక్‌డ్యామ్ భారీగా దెబ్బతింది. ఇసుక మాఫియా ఆగడాల వల్లే చెక్‌డ్యామ్‌ను పేల్చివేశారని ఆ సమయంలో ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేసింది. కారణమేదైనా, చెక్‌డ్యామ్ తె

గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ నూతన ఏఐసీసీ ఇన్‌చార్జ్ బీఎం సందీప్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 24 (విజన్ ఆంధ్ర)హైదరాబాద్ గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ఏఐసీసీ ఇన్‌చార్జ్‌గా నియమితులైన బీఎం సందీప్ కుమార్ ను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌చార్జ్ బీఎం సందీప్ కుమార్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీని విస్తరించడం, నాయకులు, కార్యకర్తల సమన్వయం, రాబోయే రాజకీయ కార్యాచరణ తదితర కీలక అంశాలపై వారితో సవివరంగా చర్చించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయడంలో సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా చర్చించారు.

హైదరాబాద్‌లో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు, రాజ్యసభ సభ్యుడు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గార్లతో డి సి సి అధ్యక్షులు,నరేశ్ జాదవ్ కంది శ్రీనివాస రెడ్డి లు మర్యాదపూర్వక భేటీ.



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్‌లో జరిగిన ముఖ్య సమావేశం సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపూరావు, డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ లతో కలిసి ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని..

హన్మకొండ బ్యూరో ఛిఫ్24 నవంబర్(విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ లోని బొక్కలగడ్డ లో యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఫిర్దోస్ హుస్సేన్ ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన మహమ్మద్ ఫిర్దోస్ హుస్సేన్ ను అభినందించారు.ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారని యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఫిర్దోస్ హుస్సేన్ తెలిపారు.

కార్తీక పౌర్ణమి వేడుకలు - భక్తులకు ఘనంగా పులిహోర పంపిణీ

- జాతీయ రహదారి పక్కన నూతన శివాలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు

- తరలివచ్చిన శివ భక్తులు

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 24 (విజన్ ఆంధ్ర)లికార్తీక పౌర్ణమి సందర్భంగా జిల్లా కేంద్రంలో భక్తి వాతావరణం నెలకొంది. జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 170 కి ఆనుకొని ఉన్న నూతనంగా వెలిసిన శివాలయంలో మంగళవారం ఉదయం భక్తులకు ఘనంగా పులిహోర పంపిణీ చేశారు. కార్తీక మాసం అంటేనే శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి రోజున శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరుగుతాయి. అందులో భాగంగానే ఈ నూతన శివాలయంలో తెల్లవారుజాము నుండే భక్తులు తరలివచ్చారు. ఉదయం నుండి శివాలయంలో శివునికి ప్రత్యేక అభిషేకం, బిల్వార్చన, హారతులు నిర్వహించారు. భక్తులు "ఓం నమః శివాయ" అంటూ శివ నామస్మరణ చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు దీపాలు వెలిగించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, దాతల సహకారంతో భక్తులకు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా వందలాది మంది భక్తులు పులిహోర ప్రసాదాన్ని స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, కార్తీక పౌర్ణమి రోజున అన్నదానం చేయడం ఎంతో పుణ్యఫలమని, భక్తుల సేవలోనే దైవ సేవ ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఏటా మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజయభాస్కర్ రెడ్డికి సేవారత్న పురస్కార్-2026



హైదరాబాద్, నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) : భారత జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మలక్‌పేట హస్మాన్‌ఘడ్‌కు చెందిన ప్రముఖ సంఘ సేవకుడు మడిగాల విజయభాస్కర్ రెడ్డిని సేవారత్న పురస్కార్-2026కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ తెలిపారు. నవంబర్ 26న మాసబ్ ట్యాంక్‌లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ టి.రజిని, ఉన్నత విద్యా మండలి చైర్మన్ సీనియర్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందజేయనున్నారు. గత రెండు దశాబ్దాలుగా మానవ హక్కులు, పర్యావరణ పరిరక్షణ, మతసామరస్యం, జాతీయ సమైక్యత, పేదలకు వైద్య, విద్యా సహాయం తదితర సేవలు అందిస్తున్నందుకు ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఇటీవల తెలంగాణ శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ చేతుల మీదుగా జాతీయ ఐక్యత అవార్డును కూడా అందుకున్నారు.

డా. మురళీ మనోహర్ జోషి అవార్డ్స్--2026తో సత్కరించబడిన ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ టి. కిషోర్ కుమార్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం ప్రొఫెసర్ (హెచ్ఏజీ), అంతర్జాతీయ సంబంధాలు మరియు పూర్వ విద్యార్థుల వ్యవహారాల విభాగం డీన్ ప్రొఫెసర్ టి. కిషోర్ కుమార్‌కు ప్రతిష్ఠాత్మక డా. మురళీ మనోహర్ జోషి అవార్డ్స్--2026 లభించింది. సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. 2026 నవంబర్ 22న న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో నిర్వహించిన 9వ ఎఫ్‌డబ్ల్యూఏ వార్షిక సదస్సులో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.పద్మవిభూషణ్ డా. మురళీ మనోహర్ జోషి చేతుల మీదుగా ఈ అవార్డును అందించారు. అడాప్టివ్, స్పీచ్ మరియు బయోమెడికల్ సిగ్నల్ ప్రాసెసింగ్ రంగాల్లో విశేష కృషితో పాటు, స్పీచ్, ఇమేజింగ్ మరియు ఆరోగ్య సంరక్షణ రంగాల్లో కృత్రిమ మేధస్సు (ూ×) అనువర్తనాల అభివృద్ధికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆయనకు ఈ పురస్కారం లభించింది. ఎలక్ట్రానిక్స్ విద్య మరియు డాక్టోరల్ పరిశోధకుల శిక్షణలో ఆయన చేసిన సేవలను కూడా ఈ సందర్భంగా గుర్తించారు.ఈ గౌరవాన్ని అందుకున్న సందర్భంగా ప్రొఫెసర్ కిషోర్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్, సంస్థ పరిపాలనా విభాగం, సహచర అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు మరియు విద్యార్థులు అందించిన ప్రోత్సాహం, సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.

డి-అడిక్షన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

- గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ

- వ్యసనగ్రస్తులకు వైద్య చికిత్స కల్పించి, గంజాయి రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యం

- గంజాయి కి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచన

- వ్యసనాన్ని మర్చిపోవాలని క్రీడా సామాగ్రి అందజేత.

- గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం అందించిన వారికి నగదు రివార్డు అందజేస్తానని ప్రకటన.



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 24 (విజన్ ఆంధ్ర)గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ చట్టపరమైన చర్యలతో పాటు వ్యసనగ్రస్తులకు వైద్య చికిత్స అందించి వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళవారం స్థానిక డి-అడిక్షన్ సెంటర్ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వైద్య సదుపాయాలు, చికిత్సా విధానాలు, వ్యసనగ్రస్తులకు అందించనున్న కౌన్సెలింగ్, పునరావాస సేవలపై వైద్య బృందంతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి సరఫరా, విక్రయం, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు గంజాయికి బానిసైన వారిని గుర్తించి వారికి శాస్త్రీయ పద్ధతిలో వైద్య చికిత్స, మానసిక కౌన్సెలింగ్ అందించడం ద్వారా శాశ్వతంగా వ్యసనం నుంచి బయటపడేలా చేయడం అత్యంత అవసరమని అన్నారు. శిక్షతో పాటు సంస్కరణ కూడా సమాజానికి అవసరమని, అందుకే జిల్లా పోలీస్ శాఖ సమక్షంలో డి-అడిక్షన్ చికిత్సను పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి సేవించే వ్యక్తులను గుర్తించి, మత్తు పదార్థాలకు బానిస అయిన వారిని గుర్తించి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో స్వచ్ఛందంగా డి-అడిక్షన్ సెంటర్‌కు తరలించి చికిత్స అందించే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. చికిత్స అనంతరం మళ్లీ మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా నిరంతర కౌన్సెలింగ్, పర్యవేక్షణ కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా వైద్య అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గంజాయి రహిత ఆదిలాబాద్ జిల్లాను నిర్మించగలమని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. గంజాయి వ్యసనాలకు దూరంగా ఉండే విధంగా బాధితులకు క్రీడ సామాగ్రి అందజేసి ప్రోత్సహించారు అదేవిధంగా గంజాయి పై సమాచారం అందించిన వారి కి నగదు రివార్డులను అందజేస్తూ ప్రశంసించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, సీఐ బి.డి. ప్రేమ్ కుమార్, టూ టౌన్ ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి, నూతన శిక్షణా డీఎస్పీలు సామ సాత్విక, సిద్ధోజి రాణి, ఆర్. ఆదిత్య, నాతి యువిక మిత్ర, డి-అడిక్షన్ సెంటర్‌కు చెందిన సిబ్బంది చంద్రశేఖర్ రెడ్డి, దేవేంద్ర, కల్పన, వైద్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్‌లో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ కలిసి సన్మానించారు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ లతో పాటు, మాజీ ఎంపీ సోయం బాపు రావు, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి , బోత్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ , ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి,మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత , మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, మాజీ డిసిసి సాజిద్ ఖాన్ ,మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ పీఏసీ సమావేశంలో చర్చించి, ప్రతిపాదించిన పలు కీలక అంశాలను ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లి, వాటిపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, ప్రజలకు మరింత చేరువ కావడం, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు. అదేవిధంగా, ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కావడంతో పాటు అధిక సంఖ్యలో ఆదివాసీ, గిరిజన ప్రజలు నివసిస్తున్న నేపథ్యంలో, జిల్లాలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఆదిలాబాద్ జిల్లాకు అదనంగా ఇళ్లను కేటాయించాలని డి సి సి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలోని నిరుపేద కుటుంబాలు, గిరిజన ప్రాంతాల ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకొని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆదిలాబాద్ జిల్లాకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అలాగే, జిల్లా పీఏసీ సమావేశంలో చర్చించిన ఇతర ప్రజా సమస్యలు, పార్టీ సంస్థాగత బలోపేతానికి సంబంధించిన అంశాలను కూడా పీసీసీ అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి రాష్ట్ర పార్టీ నాయకత్వం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పీఏసీ (పొలిటికల్ అఫైర్స్ కమిటీ) సభ్యులు, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేష్,బోత్ ఆత్మ కమిటీ చైర్మన్ రాజు యాదవ్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ పరమేశ్వర్, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ బెజ్జంకి అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు మునిగేల నర్సింగ్,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి, సోనాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల పోతన్న ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ జూఖ సభ్యులు ఉన్నారు.

ఇందిరమ్మ భీమ ప్రతి ఇంటికి ధీమా

- ఏఎంసిచైర్మన్ దేవులపల్లి యాదగిరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర నవంబర్ 24 : ఇందిరమ్మ భీమ ప్రతి ఇంటికి ధీమా అని నంగునూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం తోపాటు మండలం లోని రాంపూర్,బద్దిపడగా సిద్ధన్నపేట, నాగరాజుపల్లి గ్రామాలలో ఇందిరమ్మ జీవిత భీమ పథక నమోదు కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జీవిత బీమా పథకం కొండంత భరోసా నిస్తుందని చైర్మన్ యాదగిరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హత గల ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ రోజు ఐదు గ్రామలలో జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయబడిందన్నారు. దరఖాస్తు ఫారానికి ఎలాంటి తప్పులు లేకుండా పూరించాలని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబంలోని 18 నుండి 59 సంవ త్సరాల వరకు వయస్సు ఉన్న వ్యక్తి బీమా వ్యక్తిగా ప్రతి పాదించబడతారని, బీమా పొందే వ్యక్తి స్వయంగా దరఖాస్తుపై సంతకం చేసి, నామిని వివరాలను తెలియజేసి స్వయంగా అందించాలని తెలిపారు. స్వీక రించిన దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్ పోర్టల్ లో స్పష్టంగా నమోదు చేయవలన్నారు . ఈ పథకం కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని, దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసి నామిని ఎంపిక విషయంలో సంబంధిత లబ్దిదారుల నుంచి భౌతికంగా సంతకాలు చేయడానికి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓశ్రీనివాస్,సిద్దన్నపేట సర్పంచ్ సంగు పురేందర్,నాగరాజు పల్లి సర్పంచ్ ముక్కెర లింగం యాదవ్, రాంపూర్ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి, బద్దిపడగా సర్పంచ్ మంద లక్ష్మి, రాజు మాజీ ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్, చెలికాని యాదగిరి,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ,ఎనగందుల యాదగిరి,బోడిగేశ్రీనివాస్,గుంటిపల్లి మాధురి సాయిరాం, దేవులపల్లి రాజు ఉపసర్పంచ్ లు,చేర్యాలరాజు, మార్కెట్కమిటీ డైరెక్టర్కుమ్మాల యాదగిరి,కాంగ్రెస్ నాయకులు కందికట్ల రాజు బంగారు నర్సింలు పంగరాజశేఖరరెడ్డి,పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలి

- గిరిజన గ్రామాల్లో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ.. రక్తదాన శిబిరం నిర్వహించాలి

- నషా ముక్త్ భారత్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేసి, నిరుపేదలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర గవర్నర్ సూచనల మేరకు చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గిరిజన గ్రామాల్లో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. డిసెంబరులో ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించి, జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెడ్‌క్రాస్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి, రక్తదానం, ఆరోగ్య సేవలు, విపత్తుల సమయంలో సహాయక చర్యల్లో యువత, ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్ల నమోదును విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక నమోదు కార్యక్రమంలో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలన్నారు. 14 నుంచి 18 ఏళ్ల వయస్సు గల పాఠశాల విద్యార్థులు జూనియర్ రెడ్‌క్రాస్‌లో, 18 నుంచి 30 ఏళ్ల యువత యూత్ రెడ్‌క్రాస్‌లో సభ్యులుగా చేరవచ్చని తెలిపారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల విద్యార్థులు, యువత ఽఽఽ.తీవఽఽతీశీం.ఽస్త్రష్ట్ర.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు, పోటీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి, జనవరి 12, 2027న లోక్‌భవన్‌లో గవర్నర్‌తో జరిగే కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. విద్యార్థుల ఎంపిక బాధ్యతలను డీఈవో, డీఐఈవో, ప్రాంతీయ సంచాలకులు సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రచారం, రక్తదాన అవగాహన, ప్రథమ చికిత్స, విపత్తులపై సన్నద్ధత, పర్యావరణ పరిరక్షణ తదితర సేవా కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యాసంస్థలకు 'రెడ్‌క్రాస్ లోక్‌భవన్ స్వామి వివేకానంద యూత్ అవార్డ్స్--2026' అందించనున్నట్లు తెలిపారు. జనవరి 12న గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ పాత భవనానికి అవసరమైన మరమ్మతులను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి కేటాయించిన స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలన్నారు. సంస్థ సేవలను మరింత బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, వైస్ చైర్మన్, కార్యవర్గ సభ్యులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఆర్. క్రాంతి కుమార్, వైస్ చైర్మన్ మనోహర్, సభ్యులు కె. పార్థసారథి, సంజీవరావు, రాజు, రూపేష్ రెడ్డి, ఉషా విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సాగుతున్న వడ్ల కొనుగోలు.. ఆనందంగా రైతులు

- జీర్ణించుకోలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

- ఎమ్మెల్యేగా నీ బాధ్యత విమర్శలు చేయడమేనా?

- మండిపడ్డ ఏఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర నవంబర్ 24 : సిద్దిపే నియోజకవర్గం వ్యాప్తంగా వడ్ల కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుంటే, జీర్ణించుకోలేక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తప్పుడు ఆరోపణలు చేయడం దురదృష్టకరమని చైర్మన్ దేవులపల్లి యాదగిరి విమర్శించారు. ఆదివారం నంగునూర్ సిద్దన్నపేట మార్కెట్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ రైతుల కోసంబాధ్యతాయుతంగా ఉండాల్సిన ఎమ్మెల్యే హరీష్ రావు, రైతులు తీవ్రంగాబాధపడుతున్నారని తప్పుడు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నీసొంతనియోజకవర్గంలో నీకు ఓట్లేసిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటే, అది నీ చేతగానితనానికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. మీ పార్టీ వారే, మీ మనుషులే పాక్స్ చైర్మన్లుగా ఉండి కూడా, ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడాన్ని బట్టే రైతుల పైన మీ చిత్తశుద్ధి ఏంటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మీ ప్రభుత్వ హయాంలో మీ అండదండలతో ప్రభుత్వ వడ్లను అమ్ముకున్న మిల్లర్లే, ఇప్పుడు వడ్లు భర్తీ చేయడానికి పెద్ద ఎత్తున సొంతంగా కొ

భక్తిశ్రద్ధలతో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



నాంపల్లి,నవంబర్, 24(విజన్ ఆంధ్ర):కార్తీక పౌర్ణమి, గురు పౌర్ణమి పర్వదినాలను పురస్కరించుకుని మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో రుద్ర హోమం, కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు ఉప్పల యశ్వంత్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంగేపు పరంధాములు, భారతమ్మ దంపతులు, ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి కిరణ్ కుమార్, కల్పన దంపతులు, నక్క భువనేశ్వర్, యాదమ్మ దంపతులు, నక్క వెంకటరమణ, పద్మ దంపతులతో పాటు మహిళలు పున్న పద్మ, విరమళ్ళ అనూష తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు. భక్తులు సతీసమేతంగా హాజరై స్వామివారి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కార్తీక దీపోత్సవంలో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు గ్రామంలో ఆధ్యాత్మిక ఐక్యతను చాటుతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పూజా కార్యక్రమాలను మరింత అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తులు



హైదరాబాద్, నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) : నాణ్యత, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా టాటా ఉత్పత్తులు తయారు చేస్తున్నట్లు టాటా సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ వినియోగదారులకు సహజ ఖనిజాలతో కూడిన నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. సహజసిద్ధమైన ఆహార పదార్థాలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో టాటా సాల్ట్ హిమాలయన్ రాక్ సాల్ట్‌కు ఆదరణ పెరుగుతోందని వెల్లడించారు. ఈ ఉప్పులో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి సహజ ఖనిజాలు స్వల్ప పరిమాణంలో ఉంటాయని పేర్కొన్నారు. ఉప్పులో కనిపించే సహజ రంగులకు ఖనిజ కణాలే కారణమని, తమ ఉత్పత్తిలో కృత్రిమ ఆహార రంగులు లేవని ప్రయోగశాల పరీక్షల్లో నిర్ధారణ అయినట్లు తెలిపారు. రోజువారీ వంటకాల తయారీలోనే కాకుండా, వంటకాలకు చివరగా ప్రత్యేక రుచిని జోడించేందుకు కూడా హిమాలయన్ రాక్ సాల్ట్‌ను ఉపయోగించవచ్చని పేర్కొన్నారు.

కోమటికుంటలోకి మురుగునీరు చేరడంతో దుర్గంధం

- ఇంకుడుగుంత నిర్మించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి

నాంపల్లి,నవంబర్,24(విజన్ ఆంధ్ర):నాంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నుంచి వెలువడుతున్న మురుగునీరు సమీపంలోని కోమటికుంటలోకి ప్రవహిస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుంటకు సమీపంలో నివాసాలు ఉండటంతో మురుగునీటి నుంచి వెలువడుతున్న దుర్వాసనతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. రోజురోజుకూ మురుగునీరు కుంటలోకి చేరుతుండటంతో పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి సమస్య కారణంగా పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఇబ్బందులు కలగడమే కాకుండా, దోమలు వ్యాప్తి చెంది అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి పాఠశాల నుంచి వెలువడే మురుగునీరు కోమటికుంటలోకి చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.పాఠశాల ఆవరణలోనే పెద్ద ఇంకుడు గుంత నిర్మించి, మురుగునీరు బయటకు ప్రవహించకుండా అవసరమైన పైపులైన్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపించి, ప్రజలకు దుర్వాసన సమస్య నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.

-కేజీబీవీ ప్రిన్సిపాల్ అరుణ వివరణ:

కేజీబీవీ పాఠశాల నుండి ప్రవహిస్తున్న మురికి నీరు కోమటికుంటలోకి చేరకుండా ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ.18,016 విరాళం.



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్24(విజన్ ఆంధ్ర) ; .వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు భక్తులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఆలయ ముఖద్వారం (దర్వాజా), సోమసూత్రం తయారీ కోసం ఆర్డర్ ఇవ్వగా, నిర్మాణ పనులకు సహకారంగా రాపోలు రవీందర్--అనిత దంపతులు రూ. 18,016 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి భక్తిశ్రద్ధలతో విరాళం అందించిన రవీందర్--అనిత దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు ఆ దంపతుల కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వాకర్స్ మిత్రుల పుట్టినరోజు వేడుకలు...

- శుభాకాంక్షలు తెలియజేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులు...



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) : ఓ సిటీ లోని వాకర్స్ ఆధ్వర్యంలో వాకర్స్ మిత్రులైన దేసు కృష్ణ దాస్ రిటైర్డ్ బ్యాంకు ఎంప్లాయ్ మరియు గంట రమేష్ రైస్ మిల్ ఓనర్ జన్మదిన వేడుకలు ఓ సిటీ రాకర్స్ అసోసియేషన్ గ్రౌండ్లో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మరియు స్నేహితులు, కేక్ కట్ చేసి, పూల బోకులతో శాలువాలతో సన్మానించి వారిరువురికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బర్త్డే బాయ్స్ దేసు కృష్ణ దాసు, గంట రమేష్ మాట్లాడుతూ, ఈరోజు మా ఇరువురి పుట్టినరోజును గుర్తుకు చేసుకొని ఉదయాన్నే కేక్ కట్ చేసి మాకు పుట్టినరోజు వేడుకలు తెలియజేసిన మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు,శ్రేయోభిలాషులకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని వారు అన్నారు. మీరు చూపించిన ఈ ప్రేమ, ఆప్యాయతలు, మా జీవితాంతం గుర్తుండిపోయే విధంగా ఉన్నాయని, మీ అందరి సమక్షంలో ఈ సంవత్సరం మా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని కృష్ణ దాస్ మరియు గంట రమేష్ అన్నారు. ఈ వేడుకల్లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ధనుంజయ్, ప్రకాష్, నజీర్, సత్యనారాయణ, దేవరాజ్,మల్లేశం, సూర్యనారాయణ, ఈసంపల్లి ప్రభాకర్, చేరాలు, శెట్టి మోహన్, సురేందర్, వెంకటస్వామి, పరుశరాములు, రాజు నారాయణ, రమేష్, శ్రీపతి రమేష్, రాజశేఖర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కిట్స్ వరంగల్ లో 43వ స్నాతకోత్సవం

- సాంకేతిక ఆవిష్కరణలకు పట్టం కట్టాలి

- ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి

- 2030 స్వర్ణోత్సవం నాటికి క్వాంటం కంప్యూటింగ్, ఎంబాడీడ్ ఏఐ రంగాల్లో ముందడుగు

- ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి

- ఏఐ, క్వాంటం సాంకేతికతే భవిష్యత్తు

- ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) : కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ (కిట్స్ వరంగల్)లో 43వ స్నాతకోత్సవం మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి పట్టభద్రులైన విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేసిన ఈ కార్యక్రమానికి కిట్స్ ఛైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు అధ్యక్షత వహించారు. కిట్స్ ట్రెజరర్ శ్రీ పి. నారాయణరెడ్డి, ముఖ్య అతిథిగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, గౌరవ అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ పాల్గొన్నారు. కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సాంకేతికతను వినియోగించడమే కాదు.. సృష్టించాలి ముఖ్య అతిథి ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, స్నాతకోత్సవం అనేది విద్యార్థుల జీవితంలో ఒక ముగింపు కాదు.. నూతన అవకాశాలు, బాధ్యతలతో కూడిన మరో ప్రయాణానికి ఆరంభమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. సమయం, వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు నిరంతర అభ్యాసం, విమర్శనాత్మక ఆలోచన, పట్టుదల విజయానికి కీలకమని చెప్పారు. వైఫల్యాలను చూసి వెనుకడుగు వేయకుండా వాటిని నేర్చుకునే అవకాశాలుగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. కాకతీయుల చారిత్రక వారసత్వం, ఇంజినీరింగ్ నైపుణ్యం, నిర్మాణ రంగంలో వారు చూపిన ప్రతిభను ప్రస్తావిస్తూ, ఆవిష్కరణలు, దృఢ సంకల్పంతో వారి వారసత్వాన్ని నేటి యువత కొనసాగించాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) కారణంగా ప్రపంచ సాంకేతిక రంగంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో పరిశ్రమలు--విద్యాసంస్థల మధ్య సమన్వయం, అంతరశాఖా అధ్యయనాలు మరింత అవసరమని వివరించారు.కిట్స్ చేపడుతున్న యుఆర్ఆర్-26 ప్రోగ్రామ్, వీఎల్ఎస్ఐ డిజైన్ అండ్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ కొత్త కోర్సులు, ఏఐసీటీఈ--ఐడియా ల్యాబ్, ఎంఎస్ఎంఈ బిజినెస్ ఇంక్యుబేటర్, పరిశ్రమలతో కుదుర్చుకున్న 26 అవగాహన ఒప్పందాలను ఆయన అభినందించారు. విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేవారిగా కాకుండా, నూతన ఆవిష్కరణలు చేసి సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే సృజనకర్తలుగా ఎదగాలని సూచించారు. స్వయం సమృద్ధ భారతదేశం, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో యువ ఇంజినీర్లు భాగస్వాములు కావాలని ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ పిలుపునిచ్చారు..నిరంతర అభ్యాసమే విజయానికి పునాది గౌరవ అతిథి, కిట్స్ పూర్వ విద్యార్థి & కేయూ ఇంజినీరింగ్ కళాశాల, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. రమణ మాట్లాడుతూ, విద్యార్థులు జీవితాంతం నేర్చుకునే తత్వాన్ని అలవర్చుకోవాలని, తమ ప్రాథమిక పరిజ్ఞానంపై పట్టు కోల్పోకూడదని సూచించారు. సౌకర్యవంతమైన పరిధి నుంచి బయటకు వచ్చి కొత్త ప్రయోగాలు చేయాలని, వాస్తవ జీవిత సమస్యలకు వినూత్న పరిష్కారాలు కనుగొనాలని అన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, వినయం, మానవతా విలువలను జీవితాంతం పాటించాలని విద్యార్థులకు సూచించారు. కిట్స్ ఛైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థులు భవిష్యత్ ఉద్యోగాన్వేషకులుగా కాకుండా ఉద్యోగ ప్రదాతలుగా ఉండాలి, వారి భవిష్యత్ ప్రయాణానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రెజరర్ శ్రీ పి. నారాయణరెడ్డి కూడా విద్యార్థులను అభినందించి, వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు. 1,098 మంది విద్యార్థులకు డిగ్రీ అర్హత కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి వార్షిక నివేదికను సమర్పిస్తూ, 2025--26 విద్యా సంవత్సరంలో సంస్థ సాధించిన ప్రగతిని వివరించారు. ఈ ఏడాది మొత్తం 1,098 మంది విద్యార్థులు డిగ్రీలకు అర్హత సాధించగా, వారిలో 998 మంది బీటెక్, 44 మంది ఎంటెక్, 56 మంది ఎంబీఏ విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. స్నాతకోత్సవానికి నమోదు చేసుకున్న 750 మంది విద్యార్థులకు కార్యక్రమంలో ఒరిజినల్ డిగ్రీలను ప్రదానం చేసినట్లు వెల్లడించారు. విద్యా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 16 బంగారు పతకాలు, 17 అకడమిక్ మెరిట్ అవార్డులు అందజేసినట్లు తెలిపారు. అలాగే తొమ్మిది మంది విద్యార్థులు బీటెక్ ఆనర్స్ డిగ్రీలు పొందినట్లు పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్లలో విద్యార్థుల ప్రతిభ ఉద్యోగ నియామకాల వివరాలను వెల్లడిస్తూ, 78 కంపెనీల ద్వారా 468 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఒరాకిల్ సంస్థ అత్యధికంగా ఏడాదికి రూ.15.50 లక్షల వేతన ప్యాకేజీని అందించిందని పేర్కొన్నారు. అదేవిధంగా 2,104 మంది విద్యార్థులు వివిధ పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్‌లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. పరిశోధన, ప్రచురణల్లో విశేష పురోగతి పరిశోధనా రంగంలో సంస్థ సాధించిన విజయాలను వివరిస్తూ, స్కోపస్‌లో సంస్థ హెచ్-ఇండెక్స్ 21గా, 11,618 సైటేషన్లతో నమోదైందని, వెబ్ ఆఫ్ సైన్స్‌లో హెచ్-ఇండెక్స్ 15గా, 6,000 సైటేషన్లు సాధించిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 62 ఎస్సీఐ ఇండెక్స్ జర్నల్ ప్రచురణలు, 51 స్కోపస్ ఇండెక్స్ జర్నల్ ప్రచురణలు, 55 జాతీయ, అంతర్జాతీయ సదస్సుల పరిశోధనా పత్రాలు ప్రచురితమయ్యాయని వివరించారు. అధ్యాపకులు ఐదు పుస్తకాలు, ఎనిమిది పుస్తక అధ్యాయాలు రచించారని, ఒక పేటెంట్ మంజూరవగా, మరో 17 పేటెంట్ దరఖాస్తులు ప్రచురణ దశకు చేరుకున్నాయని తెలిపారు. 2030 స్వర్ణోత్సవం లక్ష్యంగా భవిష్యత్ సాంకేతిక విద్య కిట్స్ సంస్థ 2030లో నిర్వహించుకోనున్న స్వర్ణోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ సాంకేతిక విద్యకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులను 'ఏఐ-రెడీ, క్వాంటం-రెడీ, ఫ్యూచర్-రెడీ'గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 2026--27 విద్యా సంవత్సరం నుంచి వీఎల్ఎస్ఐ డిజైన్ అండ్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ విభాగాల్లో రెండు నూతన బీటెక్ కోర్సులను ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా క్వాంటం కంప్యూటింగ్, ఎంబాడీడ్ ఏఐ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో ఎలక్టివ్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు వివరించారు. 1980లో ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో స్థాపించబడిన కిట్స్ వరంగల్, నాణ్యమైన సాంకేతిక విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం దిశగా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవ సభ్యులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పీఎంఎఫ ఎం ఈపథకం గొప్ప అవకాశం

- ప్రతి గ్రామ పంచాయతీలో ఒక ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి

- డిసెంబర్ 15, 2026 నాటికి సిద్దిపేట జిల్లాలో 100% గ్రామ పంచాయతీల్లో పి ఎమ్ ఎఫ్ ఎఫ్ ఈ యూనిట్ల ఏర్పాటు లక్ష్యం



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి నవంబర్ 23: (విజన్ ఆంధ్ర) : మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించి, స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలను కల్పించడమే పథకం ప్రధాన ఉద్దేశమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పేర్కొన్నారు. సిద్దిపేటలోని టవర్‌లో ఆధ్వర్యంలో నిర్వహించిన పీఎం ఈఎంఎఫ్ పథకం రీ-ఓరియంటేషన్ మరియు బ్యాంకర్ల కన్వర్జెన్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పీఎంఆర్ఈఎఫ్‌పథకం లక్ష్యాలు, జిల్లా ప్రత్యేక ఉత్పత్తుల జిల్లా ప్రోత్సాహం, ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపన, సబ్సిడీ రుణాల వినియోగం తదితర అంశాలపై ఎస్సీ ఆర్పి సిబ్బంది, బ్యాంకు అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ. -సిఎంఎఫ్ యఫ్ ఇ పథకం ద్వారా అర్హులైన మహిళా లబ్ధిదారులకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించి, మరింత మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి- మార్కెట్ అవసరాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, మహిళల్లో వ్యాపార ఆలోచనా శక్తిని, నూతన ఆవిష్కరణల సామర్థ్యాన్ని పెంపొందించాలి.- మహిళల భాగస్వామ్యంతో నాణ్యమైన, కల్తీలేని ఆహార ఉత్పత్తులను తయారు చేసి ప్రజలకు అందించాలి- గ్రామంలో తయారైన ఉత్పత్తులు స్థానిక మార్కెట్‌కే పరిమితం కాకుండా, ఆధునిక మార్కెటింగ్ విధానాల ద్వారా ప్రపంచ మార్కెట్‌కు చేరాలి.- పీఎంఎఫ్ యఫ్ ఇపథకం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన పెరిగి, లఖపతి దీదీ లక్ష్యాల సాధనకు దోహదపడాలి. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం ఒక పిఎం ఎఫ్ఇయూనిట్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో అధికారులు, ఎస్ ఈ ఆర్ పి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఇందుకు డిసెంబర్ 15, 2026 చివరి గడువుగా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఈ ఆర్ పిస్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఉమాపతి అదనపు డి ఆర్ డి ఓ పిఎంఎఫ్ ఎఫ్ ఈపథకం అమలు విధానం, జిల్లాలో సాధించిన ప్రగతి, యూనిట్ల స్థాపనలో క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. బ్యాంకుల తరఫున సహకారం:ఆర్ జి బిరీజినల్ మేనేజర్ రాజయ్య గారు మాట్లాడుతూ, పిఎంఆర్ ఎఫ్ ఎఫ్ పథకం కింద అర్హత కలిగిన ప్రతి యూనిట్‌కు రుణాలు అందించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇందుకోసం బ్యాంకు తరఫున ప్రత్యేక అధికారిని నియమించి, ప్రతి 15 రోజులకు ఒకసారి పెండింగ్ దరఖాస్తులను సమీక్షిస్తూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎస్బిఐ క్రెడిట్ మేనేజర్ మల్లేశ్వరరావు గారు మాట్లాడుతూ, ఆహార శుద్ధి మరియు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన మహిళా పారిశ్రామికవేత్తలను గుర్తించి, అవసరమైన ప్రాజెక్టు నివేదికలతో బ్యాంకులకుపంపించాలని ఎస్ ఈ ఆర్ పి సిబ్బందినికోరారు. కార్యక్రమం ద్వారా ప్రధానంగా తెలియజేసిన సందేశం:గ్రామీణ మహిళల ఆలోచనలకు పారిశ్రామిక రూపం కల్పించడం, స్థానిక వనరులతో నాణ్యమైన ఆహార ఉత్పత్తులను తయారు చేయడం, బ్యాంకు రుణాలు మరియు ప్రభుత్వ సబ్సిడీని సమర్థవంతంగా వినియోగించు కోవడం ద్వారా సిద్దిపేట జిల్లాను పి ఎం ఎస్ ఎం ఈయూనిట్ల స్థాపనలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిపిఎం వాసుదేవ్, టీఎస్ఎఫ్ పిఎస్ ప్రతినిధి రాజేష్, ఇక్రిశాట్ ప్రతినిధులు వంశీ,అమర్, డిసిసిబి అధికారులు, ఏపీఎంలు, సీసీలు, వివిధ బ్యాంకుల ప్రాంతీయ మరియు శాఖా అధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి - జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో వేసవి నాటికి ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ పనులు, మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మతులు, బోర్ల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, నీటి సంరక్షణ తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షిస్తూ, పట్టణానికి అవసరమైన 6 ఎంఎల్‌డీ తాగునీటిని ఫిబ్రవరి, మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురావాలని, మిషన్ భగీరథ సంపులు, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో పంపుసెట్ల మరమ్మతులు, కొత్త మోటార్ల ఏర్పాటులో ఒక్క రోజు కూడా జాప్యం చేయకూడదని, చిన్నపాటి మరమ్మతులను డీపీఓ, ఎంపీడీఓల సమన్వయంతో గ్రామ పంచాయతీల ద్వారానే పూర్తి చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా గ్రిడ్, ఇంట్రా పరిధిలో అవసరమైన అన్ని తాగునీటి పనులపై సమగ్ర ప్రతిపాదనలను రెండు, మూడు రోజుల్లోగా అందజేయాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో పైప్‌లైన్ల ఏర్పాటుకు అటవీ అనుమతుల కోసం దరఖాస్తు చేయాలని, కాలువల నుంచి రాత్రివేళ అక్రమంగా నీటిని తోడే ఆయిల్ ఇంజిన్లను జప్తు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. నాలాల వద్ద ఆక్రమణలు తొలగించిన తర్వాతే రక్షణ గోడలు నిర్మించాలని ఆదేశించారు. విద్యుత్ పెండింగ్ దరఖాస్తులు, మూడో వైరు పనులను వేగవంతం చేసి, పగటిపూట వీధిలైట్లు వెలగకుండా పర్యవేక్షించాలన్నారు. నీటి సంరక్షణలో భాగంగా పశువుల నీటి తొట్టెలు, ఇంకుడు గుంతలు, రీఛార్జ్ పిట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పట్టణంలో నీటి వృథాను అరికట్టాలని సూచించారు. రైతుల్లో పంట మార్పిడిని ప్రోత్సహించాలని, గ్రామాల్లో పశువైద్య టీకాల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, ఇన్‌ఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్, మిషన్ భగీరథ ఈఈ చంద్రమోహన్, భూగర్భజల శాఖ ఏడీ సతీష్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామారావు, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇరిగేషన్ ఈఈ, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో దొంగల బీభత్సం.. 150 మంది రైతులకు నష్టం!

ఇద్దరిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన రైతులు.. ఎఫ్ఐఆర్ నమోదుపై అసహనం



వడ్డేపల్లి నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం కొంకల, జులేకల్ గ్రామాల పొలాల్లో బోరు మోటార్ల కాపర్ వైర్ల చోరీలు కలకలం రేపుతున్నాయి. ఇప్పటివరకు సుమారు 150 మంది రైతుల పొలాల్లో వైర్లు కత్తిరించి ఎత్తుకెళ్లినట్లు బాధితులు చెబుతున్నారు. ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి రైతులు పొలాల్లో కాపలా ఉండగా, ఆటోలో వచ్చిన ఎనిమిది మంది మోటార్ వైర్లు కట్ చేస్తుండటాన్ని గుర్తించారు. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా ఆరుగురు పారిపోగా, ఇద్దరిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఆటో, కట్ చేసిన కాపర్ వైర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు రైతులు తెలిపారు. వీడియో ఆధారాలు ఇచ్చినా ఎఫ్ఐఆర్‌లో గుర్తుతెలియని వ్యక్తులుగా నమోదు చేయడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వైర్లు లేక బోర్ల నుంచి నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

బీఆర్ఎస్ రాజకీయంగా తుడిచిపెట్టుకుపోవడం ఖాయం వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం.. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్ 24(విజన్ ఆంధ్ర); రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నుంచి వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు మెజార్

గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం..

- పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 24 విజన్ ఆంధ్ర పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , జూ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు కొక్కిరాల సురేఖ , వంగపల్లి పూర్ణచందర్రావు, మాదంశెట్టి సత్యనారాయణ, సువర్ణం వెంకటరమణ, బొల్లం భీమయ్య, తాండ్ర లింగయ్య, బొలిశెట్టి కిషన్,అక్కల శకుంతల, పుప్పిరెడ్డి బాపురెడ్డి, ఆకుల తిరుపతి, బొద్దున సంధ్యారాణి, గట్టు స్రవంతి, అడ్డగురి రమేష్ప్రమాణ స్వీకారం చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ, భక్తుల విశ్వాసానికి అనుగుణంగా దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు..కార్తీక పౌర్ణమి పర్వదినాన నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు శాలువాలతో సన్మానించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగాకొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు దంపతులను ఆలయ అర్చకులు ఆశీర్వదించారు..అనంతరం స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు పులిహోర నైవేద్యం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సాయంగా స్వయంగా పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి-నర్సయ్య, వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి- వెంకటస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్లు నాగభూషణం, ముత్యాల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా RGPRS అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, మంచిర్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అర్కాల హేమలత, మంచిర్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 24 విజన్ ఆంధ్ర : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం గూడెంగుట్టలోని శ్రీ సత్యనారాయణ స్వామిని సతీ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడంతో పాటు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం, స్థానిక సంస్థల ఆధ్వర్యంలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలంకరణతో పాటు ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయగా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్యూలైన్ల నిర్వహణ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు లక్ష మందికి పైగా భక్తులు ఈ క్షేత్రాన్ని సందర్శిస్తున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సత్యనారాయణ స్వామివారి ఆశీస్సులతో జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర, దేశ ప్రజలందరికీ శాంతి, సామరస్యం, సుఖసంతోషాలు, సర్వతోముఖాభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల కబంధ హస్తాల్లో కప్పల కుంట కట్ట..!

- నాసర్పుర కప్పల కుంట కట్టకు ఇష్టారాజ్యంగా వెలిసిన ఇళ్లు..

- నిద్రావస్థలో అధికార యంత్రాంగం..?

- మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల మౌనం వెనుక మర్మమేమిటి?







సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 24 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట పట్టణంలోని నాసర్పుర ప్రాంతంలో ఉన్న కప్పల కుంట కబ్జాలకు గురవుతున్నా సంబంధిత ప్రభుత్వ శాఖలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కుంట కట్టను ఆనుకుని ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ వాటిని అడ్డుకోవడంలో మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువులు, కుంటలు, వాటి కట్టలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉన్నప్పటికీ, నాసర్పుర కప్పల కుంట విషయంలో మాత్రం ఆ బాధ్యతను ఎవరు నిర్వర్తిస్తున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. కుంట కట్టపై నిర్మాణాలు పూర్తయినప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం చెరువులు, కుంటల పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నామని చెబుతుంటే, మరోవైపు సిద్దిపేట పట్టణంలోనే కప్పల కుంట కట్ట ఆక్రమణలకు గురవుతోందనే ఆరోపణలు రావడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కప్పల కుంటకు సంబంధించిన ప్రభుత్వ రికార్డులు, కట్ట హద్దులు పరిశీలించి, ఇప్పటికే నిర్మించిన ఇళ్లకు సంబంధించిన అనుమతులపై విచారణ జరిపించాలి. ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకొని కుంట కట్టను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు. కప్పల కుంట కబ్జాలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తారా? మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడతారా? లేక కుంట కట్ట కబ్జాదారుల చేతుల్లోనే ఉండిపోతుందా? వేచీ చూడాల్సిందే..!!

సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల రీసర్వే ప్రక్రియ

- భూ హద్దులు, సమగ్ర వివరాలతో భూధార్ నెంబర్ల కేటాయింపు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

- అనంతగిరిలో రీ సర్వే ప్రక్రియ పరిశీలన



నిజామాబాద్, నవంబర్ 24 :(విజన్ ఆంధ్ర(భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలనే సదాశయంతో స్వతంత్ర భారతదేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే ప్రక్రియను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు. సెలవు దినం అయినప్పటికీ కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం నవీపేట మండలం అనంతగిరి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ రాజాగౌడ్తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల హద్దులను నిర్ధారించడం, భూ విస్తీర్ణాన్ని కొలవడం, రెవెన్యూ రికార్డులతో వివరాలను సరిపోల్చడం తదితర ప్రక్రియలను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, భూ యజమానుల వివరాలు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, హద్దులు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో



వివరాలు నమోదు చేయాలని, ఒక్క అంగుళం స్థలం కూడా వదిలిపెట్టకుండా రీ సర్వే జరపాలని అధికారులకు సూచించారు. భూ యజమానులకు ముందస్తు సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయాలని, భూముల హద్దులు, విస్తీర్ణంపై వారికి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, రీసర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులు మరింత కచ్చితత్వంతో అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్లో భూ వివాదాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ సూచించారు. రీ సర్వే జరిపిన మీదట భూ హద్దులు, సమగ్ర వివరాలతో కూడిన మ్యాప్ తో ఆధార్ తరహాలో భూధార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రీ సర్వే ప్రక్రియకు రైతులు, భూ యజమానులు సహకరించాలని సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహసీల్దార్ వెంకటరమణ, స్థానిక సర్పంచ్ సుమలత, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు ఉన్నారు.

గూడెం కార్తీక పౌర్ణమి జాతర బందోబస్తు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రామగుండం పోలీస్ కమిషనర్

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 24 విజన్ ఆంధ్ర రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించనున్న కార్తీక జాతరను పురస్కరించుకుని చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంతో పాటు రాయపట్నం గోదావరి ఘాట్ వద్ద భక్తుల రద్దీ,ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లు, పార్కింగ్,భక్తుల రాకపోకలు తదితర అంశాలను పోలీస్ కమిషనర్ సమీక్షించారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా క్యూలైన్లను క్రమబద్ధీకరించాలని, భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాల్లో కూడా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతర సందర్భంగా భారీగా వాహనాలు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేయాలని, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతోపాటు అవసరమైన ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ప్రధాన రహదారులు, ఆలయ పరిసర ప్రాంతాలు,రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. అదేవిధంగా రాయపట్నం గోదావరి ఘాట్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. నదిలోకి భక్తులు వెళ్లకుండా అవసరమైన చోట్ల భద్రతా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని సూచించారు.నదిలో భక్తుల భద్రత కోసం గజ ఈతగాళ్లను (శిక్షణ పొందిన ఈతగాళ్లను) అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా రక్షణ చర్యలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.భక్తుల రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా నిరంతర నిఘా మరియు సమన్వయంతో విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. మహిళలు,పిల్లలు, వృద్ధులు మరియు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జాతర సందర్భంగా విధులు నిర్వహించే ప్రతి పోలీసు అధికారి,సిబ్బంది తమకు కేటాయించిన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి సమన్వయంతో పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. భక్తుల భద్రతే పోలీసుల ప్రధాన ప్రాధాన్యత అని పేర్కొంటూ,అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్తీక పౌర్ణమి జాతరను ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి,ఎస్ఐ సురేష్, దండేపల్లి ఎస్ ఐ రాజవర్ధన్, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రియల్ మాఫియా బరితెగింపు..

- మన్సాన్పల్లి శివారులో రియల్ ఎస్టేట్ దందాపై దుమారం

- సండే మార్నింగ్ విల్లా ప్రాజెక్టులో నాలా మళ్లింపు ఆరోపణలు..

- బిల్డింగ్ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెనక్కి తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్...

- 47 ఎకరాల్లో విల్లాల నిర్మాణాలు

- ఎన్ఓసీలపై అనుమానాలు..

- హెచ్ఎండీపీ అనుమతులపై విచారణకు స్థానికుల డిమాండ్



నాలా దారి మళ్లించి.. ప్రకృతి ప్రవాహానికి అడ్డుకట్ట!

కొండాపూర్, నవంబర్ 24 (విజన్ ఆంధ్ర): చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగిన అధికారుల పర్యవేక్షణలోనే జలవనరులు కబ్జాలకు గురవుతున్నాయా? రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల కోసం సహజ నీటి ప్రవాహ మార్గాలనే మార్చేస్తున్నారా? సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మన్సాన్పల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్లు 187, 188, 189 పరిధిలో చేపడుతున్న క్రిషాంగ్ ప్రీమియం విల్లా ప్రాజెక్టుపై మన్సాన్పల్లి శివారులో నీటిని చేరవేసే ప్రధాన మార్గాల్లో ఒకటని స్థానికులు పేర్కొంటున్నారు. వర్షాకాలంలో 187,188,189 సర్వే నెంబర్లలో నుండి పెద్దవాగులోకి చేరుతుందని చెబుతున్నారు. అయితే ప్రస్తుతం ఈ నాలాకు సంబంధించిన సహజ ప్రవాహ మార్గాన్ని మార్చి, మట్టితో పూడ్చివేసి, వెడల్పును తగ్గించినట్లు స్థానికులు చేస్తున్న ఆరోపణలు ఈ ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. పెద్ద వాగుకు నీటిని చేరవేసే అనుసంధాన నాలాను మళ్లించి, సుమారు ఏడు మీటర్ల వెడల్పు ఉండాల్సిన నాలాను రెండు మీటర్లకు కుదించారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. నాలాపై మట్టిపోసి సహజ నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తూ విల్లాల నిర్మాణాలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్వీ గ్రీన్ హోమ్స్ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రాజెక్టు పరిధిలో సుమారు 47 ఎకరాల్లో విల్లాల నిర్మాణాల కోసం ప్రచారం జరుగుతుండగా, నాలా మళ్లింపు వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



ఆరోపిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భారీ వర్షాల సమయంలో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

అనుమతులున్నాయంటే ఆక్రమణలకు అనుమతిచ్చినట్లేనా?

ఈ ప్రాజెక్టుకు హెచ్ఎండీఏ నుంచి లేఅవుట్ అనుమతులు ఉన్నట్లు నిర్వాహకులు ప్రచురించిన పత్రాలు ప్రకటనల్లో పేర్కొన్న నంబర్లను బట్టి తెలుస్తోంది. అయితే లేఅవుట్ అనుమతులు ఉన్నంత మాత్రాన సహజ నాలాలను ఆక్రమించడం, వాటి ప్రవాహ మార్గాలను మార్చడం చట్టబద్ధం కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇరిగేషన్, చెబుతున్న ఎన్ఓసీల ఆధారంగా అనుమతులు ఇచ్చారా?





క్షేత్రస్థాయిలో నాలా అసలు వెడల్పు, సర్వే వివరాలను పరిశీలించారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

పంచాయతీ ఇరిగేషన్ అధికారుల పాత్రపై విచారణ జరపాలి!

నాలా మళ్లింపు వ్యవహారంలో ఇరిగేషన్ శాఖల అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి నాలా అసలు హద్దులను గుర్తించాలని కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు తేలితే సంబంధిత అనుమతులను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కొనుగోలుదారులారా.. అప్రమత్తంగా ఉండండి!

విలాసవంతమైన విల్లాలు, ఆధునిక సౌకర్యాలు, అనుమతుల పేరుతో ప్రచారం జరుగుతుండటంతో సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలు, ఎన్నారైలు భారీ మొత్తాలు పెట్టుబడిగా పెట్టే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో నాలా ఆక్రమణలు నిర్ధారణై ప్రభుత్వ శాఖలు చర్యలు తీసుకుంటే కొనుగోలుదారులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందువల్ల కొనుగోలుదారులు హెచ్ఎండీఏ లేఅవుట్ అనుమతులు, ఇరిగేషన్ ఎన్ఓసీలు, రెవెన్యూ రికార్డులు, నాలా హద్దులు, టీజీ రెరా వివరాలను స్వయంగా పరిశీలించుకోవాలని సూచిస్తున్నారు.

జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి!

మన్సాన్పల్లి శివారులోని నాలా మళ్లింపు ఆరోపణలపై జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత సర్వే నంబర్లలో సంయుక్త సర్వే నిర్వహించి నాలా అసలు వెడల్పును నిర్ధారించాలని, సహజ నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే నిర్మాణాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. జలవనరుల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

- కాళోజి శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి నవంబర్ 24 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లిపట్టణంలోని కాళోజి శాఖ గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి చదువు, పరీక్షల సన్నద్ధత, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మెరుగైన వసతులు కల్పించడం తమ బాధ్యతని పేర్కొన్నారు. గ్రంథాలయంలో తాగునీరు, విద్యుత్, లైటింగ్, ఫ్యాన్లు, కుర్చీలు, టేబుళ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడతానన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రంథాలయ అధికారులకు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో.. ఘనంగా అద్దాల మండపం యంత్ర ప్రతిష్ట



అల్వాల్,నవంబర్ 24, విజన్ ఆంధ్ర: దేవుని అల్వాల్ లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన అద్దాల మండపం యంత్ర ప్రతిష్ట కార్యక్రమం మంగళవారం.ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దంపతులు హాజరైనారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం లభించింది.అద్దాల మండపం యంత్ర ప్రతిష్ట ప్రారంభించిన అనంతరం మైనంపల్లి హనుమంతరావు దంపతులకు ఆలయ కార్యనిర్వహ ణాధికారి సతీష్, చైర్మన్ రాజగోపాల్ సైన్చార్ దంపతులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, రామ చందర్రావు, బాలకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, రవి, వెంకటేష్ గౌడ్, నిమ్మ సుజాత రెడ్డి, విజయలక్ష్మి, శారద, స్థానిక నాయకులు తోట లక్ష్మీకాంతరెడ్డి, రాజ్ జితేంద్రనాథ్, శ్రీనివాస్ గౌడ్, కేబుల్ శేఖర్,ఆచార్య విజయ సారథి, రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి బోర్ ను ప్రారంభించిన పీఏసీ చైర్మన్

- ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి. నవంబర్ 24:(విజన్ ఆంధ్ర) : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ గల జయశంకర్ పార్క్ లో నూతన భూగర్భ జల గొట్టపు బావి (మంచి నీటి బోర్) ను తాజా మాజీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జయశంకర్ పార్క్ లో భూగర్భ జల గొట్టపు బావి (బోర్) ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ,పార్క్ అభివృద్ధి కి ఎంతగానో ఉపయోగపడుతుంది అని , మొక్కల పరిరక్షణ కు ఈ మంచి నీటి బోర్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని, చక్కగా సద్వినియోగం చేసుకోవాలని . ప్రతి కాలనీలో ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటి ని ఒడిసి పట్టుకోవాలని, ఇంటి ఆవరణ ప్రాంతంలో ఇంకుడు గుంత ను ఏర్పాటు చేసుకొని ప్రతి కాలనీ కి ఆదర్శంగా నిలవాలని ఒక సామాజిక బాధ్యత గా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని , మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జయశంకర్ పార్కు లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, పార్కు ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగినది అని , మౌలిక వసతుల కల్పన కు పెద్ద పీట వేయడం జరిగినది అని , పార్క్ లో వాకింగ్ వచ్చేవారికి , సేద తీరే వృద్ధులకు అన్ని వసతులు కల్పించడం జరిగినది అని, చిన్న పిల్లలకు ఆటవిడుపు పరికరాలు ఏర్పాటు చేయడం జరిగినది అని, పుస్తక పఠనం కోసం లైబ్రరీ ని ఏర్పాటు చేయడం జరిగినది అని, జయ శంకర్ పార్క్ ను సుందర శోభిత వనం గా తీర్చిదిద్దుతామని, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని, మరియు హఫీజ్‌పేట్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత భీమా భరోసా

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



నవంబర్ 24, 2026:రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని ప్రారంభించిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం గంగారం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అజ్మత్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేదల సంక్షేమం కోసం గరీబీ హటావో నినాదంతో ఇందిరమ్మ ఇండ్లు, అసైన్డ్ భూముల పంపిణీ వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, గతంలో రైతులకు మాత్రమే పరిమితమైన రైతు భీమా పథకాన్ని మరింత విస్తరించి, రాష్ట్రంలో కోటి మందికి పైగా ప్రజలకు జీవిత భీమా భద్రత కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. గంగారం గ్రామంలో సుమారు 450 కుటుంబాలకు ఈ పథకం ద్వారా భీమా భద్రత కల్పించడం జరుగుతుందని, కుటుంబంలో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం సంభవించి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా 5 లక్షల రూపాయల భీమా పరిహారం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గత 10 సంవత్సరాల తర్వాత గంగారం గ్రామానికి మొదటి విడతలో 28 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 25 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. గ్రామంలో ఇంకా 35 ఇండ్లు అవసరమని అధికారులు గుర్తించారని, అందులో 20 ఇండ్లను తక్షణమే మంజూరు చేయిస్తామని, మిగిలిన 15 ఇండ్లను 3, 4 నెలలలో సమీక్షించి మంజూరు చేయిస్తామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఆర్.టి.సి.కి సుమారు 9 వేల కోట్ల రూపాయలు చెల్లించిందని, సన్నబియ్యం పంపిణీ కోసం 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని, వారంలో 5 రోజులు ఇడ్లీ, పూరీ, సెట్ దోశ, ఉప్మా వంటి అల్పాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. గంగారం గ్రామ అభివృద్ధికి ఇప్పటికే సుమారు 50 లక్షల రూపాయల వరకు సిఎస్ఆర్ నిధులు, ఇతర అభివృద్ధి నిధులు సమకూరాయని, వచ్చే ఏడాది మరో 15 నుంచి 20 లక్షల రూపాయలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో సి.సి. రోడ్లు, మురుగు కాలువలు, హైమాస్ట్ లైట్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మిషన్ భగీరథ ద్వారా నిరంతర త్రాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో పంచాయతీరాజ్, ఆర్ & బి శాఖల ద్వారా పెద్ద ఎత్తున రహదారుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గంగారం నుంచి ఊటుపల్లి వరకు 3 కోట్ల రూపాయలతో బి.టి. రోడ్డు నిర్మాణం పూర్తయిందని, ఇతర రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా 70 కోట్ల రూపాయలు, హామ్ క్రింద సుమారు 80 కోట్ల రూపాయలు, ఆర్ & బి శాఖ ద్వారా 63 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని, గోదావరి పుష్కరాల పనులకు 70 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని సోమనపల్లి ప్రాంతంలో సుమారు 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు వసతి సౌకర్యంతో కూడిన పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని, చెన్నూర్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయిందని, త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రికి 20 మంది వైద్యులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గంగారం గ్రామంలో అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతో జగన్ దోస్తి



విజయవాడ, నవంబరు 24 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ వచ్చే ఎన్నికల్లో కూటమితో వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనపడుతుంది. ప్రధానంగా కమ్యునిస్టు పార్టీలతో ఆయన కలిసి నడిచే అవకాశముంది. కమ్యునిస్టులతో పెద్దగా ఓటు బ్యాంకు లేకపోయినప్పటికీ 2029 ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బలంగా నిలబడేందుకు, అధికార పార్టీపై పోరాడేందుకు వామపక్ష పార్టీల సహకారం అవసరమని జగన్ గుర్తించినట్లు కనపడుతుంది. ఇప్పటికే కొంత సీపీఐకి దగ్గరయ్యారు. సీపీఎంతో కూడా కలసి నడిచేందుకు ఆయన సిద్ధమవుతున్నారని సమాచారం. పొత్తులో భాగంగా వారికి పెద్దగా పెద్ద సంఖ్యలో సీట్లు ఇవ్వాల్సిన అవసరం ఉండదు. అలాగే అధికారంలో ఉన్న కూటమిపై క్షేత్రస్థాయి పోరాటంలోనూ, విమర్శల విషయంలోనూ తనకు అండగా నిలుస్తారని జగన్ భావిస్తున్నారు. అందుకే తొలి అడుగులో కాకినాడ కార్పొరేషన్ లో సీపీఐ తో పొత్తు పెట్టుకోవడంతో రానున్న ఎన్నికల్లోనూ కామ్రేడ్లతో నడుస్తారన్న విషయం స్పష్టమయింది.రాజకీయాలు చూడండి 2029 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి వైసీపీ మరియు కమ్యూనిస్టు పార్టీల మధ్య పొత్తుపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడకపోయినాసానుకూల వాతావరణం నెలకొని ఉందన్న అభిప్రాయం పార్టీ నేతల్లోనూ వ్యక్తమవుతుంది. అయితే, ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సహకారం అందుకోవడంతో ఈ చర్చ మొదలయింది. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల మరియు మున్సిపల్ ఎన్నికల్లో అధికార కూటమిని ఎదుర్కొనేందుకు వైఎస్సార్‌సీపీ మరియు సీపీఐ పరస్పర అవగాహనతో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సీపీఎం తో కూడా స్థానిక స్థాయిలో సర్దుబాట్లు చేసుకున్నట్లు వార్తలు రావడంతో కామ్రేడ్లతో ఫ్యాన్ పార్టీ బంధం బలపడినట్లు కనపడుతుందన్నది వాస్తవమనే చెప్పాలి. రాజకీయాలు చూడండికమ్యూనిస్టు నేతల షరతులు 2029 సార్వత్రిక ఎన్నికల్లో పొత్తు గురించి కమ్యూనిస్టు నేతలు స్పష్టమైన వైఖరిని వ్యక్తం చేస్తున్నారు. వైఎస్ జగన్ బీజేపీకి వ్యతిరేకంగా బహిరంగంగా నిలిస్తేనే భవిష్యత్తులో కమ్యూనిస్టులతో పొత్తుకు అవకాశం ఉంటుందని సీపీఐ నేతలు పేర్కొంటున్నారు. అయితే ఆ విషయంలోనే జగన్ కొంత స్పష్టత ఇవ్వాల్సి ఉంది. కాంగ్రెస్ తో జాతీయ స్థాయిలో పొత్తులో ఉండకపోయినా, బీజేపీకి బయట నుంచి కూడా మద్దతు ఇవ్వబోమని ప్రకటిస్తేనే రాష్ట్రంలోని కమ్యునిస్టు పార్టీలు ఆయనతో జత కడతాయి. లేకుండా అవి ఒంటరిపోరాటం చేస్తాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతానికి రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటంలో కలసి నడవనున్నాయని అర్థమవుతుంది సెప్టెంబర్ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గ సభ్యుడు కె. రామకృష్ణ తదితరులు తాడేపల్లిలో వైఎస్ జగన్‌ను కలిసి కరువు పరిస్థితులు, డీఎస్సీ నియామకాల అంశాలపై ఉమ్మడి పోరాటానికి ఆహ్వానించారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేసిన వైసీపీ, 2029 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో పూర్తిస్థాయి పొత్తు పెట్టుకుంటుందా లేదా అనేది రాబోయే రోజుల్లో జగన్ తీసుకునే జాతీయ రాజకీయ నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది.

ఓటు మన ఆత్మగౌరవం..!!

- హక్కు కాపాడుకోవడమే మన ప్రథమ కర్తవ్యం

- 'సంవిధాన్ రక్షా మార్చ్'కు కదలిరండి

- ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ భావోద్వేగ పిలుపు



పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 24 (విజన్ ఆంధ్ర): "సామాన్యుడి చేతిలో ఉన్న బ్రహ్మాస్త్రం 'ఓటు'. అది కేవలం ఒక బటన్ నొక్కే ప్రక్రియ కాదు.. మన భవిష్యత్తును, మన బిడ్డల తలరాతను మార్చుకునే రాజ్యాంగబద్ధమైన హక్కు. అలాంటి పవిత్రమైన హక్కుపై నేడు నీలినీడలు కమ్ముకుంటున్నాయి" అంటూ రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ గొంతు విప్పాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

13 కోట్ల ఓట్ల తొలగింపు..! ప్రజాస్వామ్యానికి పెను ముప్పు

దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు గల్లంతవ్వడంపై రాజ్ ఠాకూర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఒక పౌరుడి ఓటు తొలగించడం అంటే, ప్రజాస్వామ్యంలో అతని ఉనికిని ప్రశ్నించడమే. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, ఉన్న ఓట్లను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపిస్తే ప్రజాస్వామ్య పునాదులే కదిలిపోతాయి. ఓటు హక్కు కోసం, అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువల కోసం కాంగ్రెస్ పార్టీ తుదిశ్వాస వరకు పోరాడుతుంది" అని స్పష్టం చేశారు.

26న హైదరాబాద్‌లో 'సంవిధాన్ రక్షా మార్చ్'.. తరలిరండి!

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ (గురువారం) హైదరాబాద్‌లో చారిత్రాత్మక 'సంవిధాన్ రక్షా మార్చ్ -- రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ' నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. 26వ తేదీ ఉదయం 10:30 గంటలకు ట్యాంక్ బండ్ (లిబర్టీ) వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహావిగ్రహం వద్ద నుండి ర్యాలీ మొదలవుతుంది అని నెక్లెస్ రోడ్‌లోని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ విగ్రహం వరకు ఈ మహా ప్రదర్శన కొనసాగుతుంది అని ఈ ర్యాలీలో ఏఐసీసీ ఇంచార్జ్ బి.ఎం. సందీప్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ మార్చ్‌లో అడుగులో అడుగు వేయనున్నారు అని తెలిపారు. "మన ఓటు -- మన హక్కు.. ప్రజాస్వామ్యం -- మన బలం" ఇదే మన నినాదం కావాలి. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడానికి రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, యువత, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ర్యాలీని విజయవంతం చేయాలని రాజ్ ఠాకూర్ హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ ముస్తఫా, కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

- శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు..

- దీపాల వెలుగులతో ఆధ్యాత్మిక శోభ







నిజామాబాద్ నవంబర్24:(విజన్ ఆంధ్ర) : కార్తీక మాసం పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా నగరంలోని వివిధ శైవ, వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. హరహర మహాదేవ, ఓం నమఃశివాయ అనే శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. కార్తీక మాసంలో అత్యంత విశిష్టమైన రోజుగా భావించే పౌర్ణమి సందర్భంగా భక్తులు తెల్లవారుజామునే పవిత్ర స్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలు చేపట్టారు. శివాలయాల్లో పంచామృత అభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి ఉసిరి చెట్టు వద్ద దీపారాధనలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ ప్రాంగణాల్లో దీపాలను వెలిగించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు తమ కుటుంబాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. పలుచోట్ల సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, దీపారాధనలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్తీక దీపోత్సవం సందర్భంగా ఆలయాలు విద్యుత్ దీపాలంకరణతో పాటు ప్రమిదల వెలుగులతో ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. సాయంత్రం వేళ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించి భక్తిని చాటుకున్నారు. కార్తీక మాసమంతా కొనసాగిన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పౌర్ణమి వేడుకలు మరింత ప్రత్యేకతను తీసుకువచ్చాయి. భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన కార్తీక పౌర్ణమి వేడుకలు నగరంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. ఆలయాలన్నీ భక్తుల రాకతో సందడిగా మారడంతో ఎటుచూసినా ఆధ్యాత్మిక శోభ కనిపించింది.

నగరంలోని నీలకంఠేశ్వరాలయంలో..

కార్తీక మాసం పౌర్ణమి పురస్కరించుకొని నగరంలోని నీలకంఠేశ్వర ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు హారతి అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీరామ్ రవీందర్ జూనియర్ అసిస్టెంట్ సాయి, ఆలయపురహితులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

శంభు లింగేశ్వర ఆలయంలో..

నగరంలోని శంభు లింగేశ్వర ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు హారతి అర్చన విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి రాములు, జూనియర్ అసిస్టెంట్ శేఖర్, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లలితా దేవి ఆశ్రమాలయంలో..

నగరంలోని లలితా దేవి ఆశ్రమాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేలేటి రాజేందర్ శర్మ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు శ్రీ చక్ర చతుర్ షష్టి. అర్చన మహా పూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యువతకు పట్టం కట్టిన టీడీపీ

అనంతపురం, నవంబరు 24 : ఆంధ్రప్రదేశ్‌లో మండల పరిషత్ , జిల్లా పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవుల ఎంపికలో తెలుగుదేశం పార్టీ అనుసరించిన వ్యూహం ఆ పార్టీ భవిష్యత్ నాయకత్వ పునాదులను ఎంత జాగ్రత్తగా నిర్మించుకుంటుందో స్పష్టమవుతోంది. ముఖ్యంగా జెడ్పీ చైర్మన్ జాబితాలో పరిటాల శ్రీరామ్ , చింతమనేని సాయి సవ్యశ్రీ , మజ్జి సిరి సహస్ర , సుగవాసి ప్రసాద్ బాబు వంటి రాజకీయ వారసుల పేర్లు ఉండటంతో?టీడీపీ కేవలం వారసులకే పెద్దపీట వేసిందనే ప్రచారం మీడియా, సోషల్ మీడియా వేదికలపై జోరుగా సాగింది. ప్రధాన స్రవంతి మీడియాకు, సామాన్య ప్రజలకు రాజకీయ కుటుంబాల పేర్లు సుపరిచితం కావడంతో సహజంగానే వారికే ఎక్కువ కవరేజ్ లభించింది. కానీ, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ గెలుచుకున్న 22 జెడ్పీ చైర్మన్ స్థానాలు, 533 ఎంపీపీ అధ్యక్ష పదవుల పూర్తి జాబితాను నిశితంగా పరిశీలిస్తే, అసలు వాస్తవం అందుకు పూర్తి భిన్నంగా ఉందని స్పష్టమవుతోంది.నిజానికి, భవిష్యత్ నాయకత్వాన్ని తయారుచేసే క్రమంలో తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఈసారి అత్యంత అనూహ్యంగా,సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ కింది స్థాయి నుంచి కష్టపడి ఎదిగిన సామాన్య కార్యకర్తలకే ఎక్కువ అవకాశాలు కల్పించింది. జెడ్పీ చైర్మన్ల జాబితానే తీసుకుంటే?విశాఖపట్నంలో గాదు అలివేణి, పోలవరంలో వంతల రాజేశ్వరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమలో గొల్లపల్లి అమూల్య, ఎన్టీఆర్ జిల్లాలో కోట పుల్లమ్మ, గుంటూరులో ధార అరుణ, బాపట్లలో పుష్పడప రోహిణి, ప్రకాశంలో కొక్కిలిగడ్డ ప్రభాకరరావు, కర్నూలులో చూడి ఉలిగయ్య, నంద్యాలలో షేక్ బ్రుహానుద్దీన్, అనంతపురంలో గంజే నాగరాజు, తిరుపతిలో హేమలత, చిత్తూరులో మాదలం శైలజ వంటి పేర్లు బయటి ప్రపంచానికి, రాష్ట్ర స్థాయి మీడియాకు పెద్దగా పరిచయం లేనివే. వీరంతా దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తూ, స్థానిక సమస్యలపై పోరాడుతూ క్షేత్రస్థాయి నుంచి ఎదిగిన నాయకులు.అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కైవసం చేసుకున్న 533 ఎంపీపీ అధ్యక్ష, 445 ఉపాధ్యక్ష పదవుల్లో దాదాపు 90 శాతానికి పైగా స్థానాలను పూర్తిగా సామాన్య కార్యకర్తలు, బడుగు, బలహీన, మైనారిటీ , గిరిజన వర్గాల నేతలకే అప్పగించారు.కేవలం మూడు నాలుగు జిల్లాల జెడ్పీ పీఠాలలో యువ వారసులకు అవకాశం ఇచ్చినంత మాత్రాన మొత్తం ఎంపిక ప్రక్రియను వారసత్వ రాజకీయాలుగా ముద్ర వేయడం వాస్తవాలను విస్మరించడమే అవుతుంది. పైగా, ఆ వారసులు కూడా క్షేత్రస్థాయిలో జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల తీర్పుతో గెలిచిన తర్వాతే ఆ పదవులకు ఎంపికయ్యారు.రాబోయే పదేళ్ల పాటు పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలంగా నడిపించగల కొత్త తరం నాయకత్వాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఈ ఎంపికలను చేపట్టారు.పేరున్న రాజకీయ కుటుంబాల వారసుల పేర్లు మీడియాలో హైలైట్ అవ్వడం వల్ల సామాన్య కార్యకర్తలకు దక్కిన భారీ ప్రాధాన్యత మరుగున పడిందే తప్ప, క్షేత్రస్థాయిలో మాత్రం పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకూ ఈ స్థానిక ఎన్నికలు ఒక అద్భుతమైన రాజకీయ ఎలివేషన్‌ను అందించాయనడంలో సందేహం లేదు.

టూరిజం ఎట్రాక్షన్ గా విశాఖ

విశాఖపట్టణం, నవంబరు 24 : ఏపీలో అందమైన నగరంగా విశాఖ ఉంది. అలాగే ఆర్థిక సాంస్కృతిక రాజధానిగా కూడా ఉంది. విశాఖ ఎన్నో జాతీయ అంతర్జాతీయ సదస్సులకు వేదికగా నిలుస్తోంది. ఆసియా ఖండంలోనే శర వేగంగా అభివృద్ధి చెందుతున్న సిటీగా ఉంది. అలాటి విశాఖను టూరిజం పరంగా కూడా అగ్ర స్థానంలో నిలబెట్టాలని కూటమి ప్రభుత్వం సీరియస్ ఆలోచిస్తోంది. ఈ మేరకు యాక్షన్ ప్లాన్ ని రెడీ చేస్తోంది. టూరిజం వల్ల పెద్ద ఎత్తున ఆదాయాలను సంపాదించే అనేక దేశాలు ఉన్నాయి. అలాగే దేశంలో కూడా అనేక ప్రాంతాలు ఉన్నాయి. ఆ విధంగా విశాఖను తీర్చిదిద్దాలని కూటమి సర్కార్ భావిస్తోంది. విశాఖను పర్యాటకానికి గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను రూపొందించే పనిలో విశాఖ జిల్లా యంత్రాంగం ప్రస్తుతం ఉంది. కేవలం నగరాన్ని మాత్రమే కాకుండా విశాఖ జిల్లాను దేశంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేసేందుకు పర్యాటక శాఖ, వీఎంఆర్డీఏ అధికారులు సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం విశాఖ జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల్ని సందర్శిస్తున్న పర్యాటకుల వివరాల్ని ప్రాంతాల వారీగా పర్యాటకుల విభిన్న విభాగాల వారీ విశ్లేషించాలని జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖల అధికారులకు సూచించింది. పర్యాటకులు ఏయే ప్రాంతాల నుంచి వస్తున్నారు, వారి ఆసక్తులు, సందర్శన ప్రాధాన్యతలు తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి, అందుకనుగుణంగా పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించేందుకు ప్రణాళికలు రూపొందించేందుకు సిద్ధం అవుతోంది. విశాఖకు టూరిస్టులు పెద్ద ఎత్తున వచ్చేలా వారిని ఆకట్టుకోవాలని కూటమి ప్రభుత్వం చూస్తోంది. దీని కోసం ఏపీటీడీసీతో పాటు ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్న పర్యాటక ప్యాకేజీలు, సాహస క్రీడలు, ఇతర పర్యాటక కార్యకలాపాల పూర్తి వివరాల్ని సేకరించి పర్యాటకులకు సులభంగా అందుబాటులో ఉండేలా జీవీఎంసీ, వీఎంఆర్డీఏ అధికారిక వెబ్‌సైట్లలో పొందుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విశాఖ అధికారులకు సూచిస్తున్నారు. పర్యాటకులు తమ పర్యటనలను ముందుగానే ప్రణాళిక చేసుకునేందుకు, అందుబాటులో ఉన్న పర్యాటక సేవలు మరియు కార్యకలాపాలపై సమగ్ర సమాచారం పొందేందుకు వీలవుతుందని భావిస్తున్నారు. విశాఖ జిల్లా పరిధికే పరిమితం కాకుండా చుట్టుపక్కల ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కేంద్రాలను కూడా గుర్తించి, వాటిని అనుసంధానం చేస్తూ సమగ్ర పర్యాటక సర్క్యూట్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కూడా ఆలోచిస్తున్నారు. ఈ యాక్షన్ ప్లాన్ అమలు అయితే విశాఖకు పర్యాటకులు పోటెత్తడం ఖాయమని అంటున్నారు.: ఈ క్రమంలో డిసెంబర్ నెలలో విశాఖ ఉత్సవ్‌ను ఘనంగా వైవిధ్యభరితమైన కార్యక్రమాలతో నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈసారి ఉత్సవాల్లో పర్యాటకుల్ని ఆకర్షించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు, సాహస క్రీడలు, వివిధ ప్రత్యేక ఆకర్షణలను ఏర్పాటు చేయాలను

తెలుగు రాష్ట్రాలకు మూడు కొత్త రైల్వే లైన్లు



కర్నూలు, నవంబర్ 24 : రాష్ట్రంలో రైల్వే కనెక్టివిటీని మరింత విస్తరించేందుకు మూడు కొత్త రైల్వే మార్గాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. మార్కాపురం?శ్రీశైలం?సికింద్రాబాద్, రాజంపేట?నెల్లూరు, సామర్లకోట?చింతూరు మార్గాల్లో కొత్త లైన్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని దక్షిణ కోస్తా రైల్వేజోన్ అధికారులు రైల్వే బోర్డుకు తాజాగా ప్రతిపాదనలు పంపారు. ఈ మూడు మార్గాల అవసరం, ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలు, సరకు రవాణాకు ఉన్న అవకాశాలను వివరించారు. వీటికి ఆమోదం లభిస్తే ఫైనల్ లొకేషన్ సర్వే చేపట్టడంతోపాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రైల్వే బోర్డుకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుల ఆవశ్యకతను వివరిస్తూ రైల్వేశాఖకు లేఖలు రాసింది.సామర్లకోట నుంచి జగ్గంపేట, రంపచోడవరం, మారేడుమిల్లి మీదుగా పోలవరం జిల్లా చింతూరు సమీపం వరకు సుమారు 150 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలోని అనేక మండలాలకు రైలు సదుపాయం అందుబాటులో లేదు. ఈ మార్గం నిర్మిస్తే సామర్లకోట, రాజమహేంద్రవరం వైపు నుంచి ఏజెన్సీ ప్రాంతానికి రైల్వే కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇప్పటికే ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం మీదుగా తెలంగాణలోని భద్రాచలం, పాండురంగాపురం వరకు 173 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ మంజూరైంది. తాజాగా ప్రతిపాదించిన సామర్లకోట?చింతూరు మార్గం ఈ లైన్‌తో అనుసంధానమైతే మూడు రాష్ట్రాల మధ్య రైల్వే రవాణా మరింత విస్తరించనుంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ప్రాంతాల నుంచి బొగ్గు, ఇనుప ఖనిజాన్ని కాకినాడ పోర్టుకు తరలించేందుకు కూడా ఈ మార్గం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు.రాజంపేట నుంచి నెల్లూరు వరకు 120 కిలోమీటర్ల మేర మరో కొత్త రైల్వే లైన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం రాజంపేట పరిసర ప్రాంతాల నుంచి నెల్లూరుకు నేరుగా రైలు మార్గం లేకపోవడంతో రేణిగుంట మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. ఓబుళవారిపల్లె నుంచి కృష్ణపట్నం పోర్టుకు ఇప్పటికే రైల్వే లైన్ ఉన్నప్పటికీ అది కృష్ణపట్నం రైల్ కంపెనీ లిమిటెడ్ ఆధీనంలో ఉంది. ఈ మార్గంలో ప్రయాణికుల రైళ్లు నడపాలనే డిమాండ్ ఉన్నా.. మధ్యలో ఉన్న పొడవైన సొరంగం భద్రతాపరమైన సమస్యగా మారుతోంది. ప్రమాదం సంభవిస్తే ప్రయాణికులను బయటకు తీసుకురావడం కష్టమనే ఆందోళనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాజంపేట నుంచి నెల్లూరుకు ప్రత్యేకంగా కొత్త లైన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఇది అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రాకపోకలతోపాటు కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు సరకు రవాణా కనెక్టివిటీ మెరుగుపడనుంది.మార్కాపురం నుంచి శ్రీశైలం మీదుగా సికింద్రాబాద్ వరకు సుమారు 290 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ నిర్మించాలనేది మరో కీలక ప్రతిపాదన. ప్రస్తుతం శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయానికి నేరుగా రైల్వే సదుపాయం లేదు. ఈ మార్గం నిర్మిస్తే సికింద్రాబాద్ వైపు నుంచి తెలంగాణతోపాటు ఉత్తరాది రాష్ట్రాల భక్తులు, మార్కాపురం వైపు నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలు, దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు రైలులో శ్రీశైలం చేరుకునేందుకు వీలవుతుంది. యాత్రికుల రాకపోకలు పెరగడంతో స్థానిక పర్యాటక, వాణిజ్య రంగాలకు కూడా ప్రయోజనం కలగనుంది. మరోవైపు దొనకొండ?ఒంగోలు మధ్య కొత్త రైల్వే లైన్‌కు సంబంధించి ఇప్పటికే సర్వే, డీపీఆర్ తయారీ ప్రక్రియ కొనసాగుతోంది. మార్కాపురం?శ్రీశైలం?సికింద్రాబాద్ మార్గం కూడా నిర్మితమైతే కృష్ణపట్నం, రామాయపట్నం నౌకాశ్రయాలకు రైల్వే కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని అంచనా వేస్తున్నారు.ఈ మూడు ప్రతిపాదిత రైల్వే మార్గాలు అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రవాణాతోపాటు పారిశ్రామిక అవసరాలు, ఖనిజాల తరలింపు, పోర్టుల అనుసంధానానికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలకు రైలు సదుపాయం కల్పించడం, శ్రీశైలం క్షేత్రాన్ని రైల్వే నెట్‌వర్క్‌లోకి తీసుకురావడం, రాయలసీమ?కోస్తా మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఇవి రైల్వే బోర్డు పరిశీలనకు వెళ్లిన ప్రతిపాదనల దశలోనే ఉన్నాయి. ఎఫ్ఎల్ఎస్, డీపీఆర్‌కు అనుమతులు లభించి, ఆ తర్వాత నిధులు, నిర్మాణానికి ఆమోదం లభిస్తేనే పనులు ముందుకు సాగనున్నాయి.

అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐజీ విగ్రహం వద్ద హెల్మెట్ బ్యాంక్ ప్రారంభం

- ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి:

- జి.శంకర్ రాజు, తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ

అల్వాల్, నవంబర్ 24, విజన్ ఆంధ్ర: వాహనదారులు అందరూ తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. మంగళవారం అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐజీ విగ్రహం వద్ద హెల్మెట్ బ్యాంక్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఏసీపీ జి.శంకర్ రాజు మాట్లాడుతూ..ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించేలా వారిని ప్రోత్సహించడం, వారి ప్రాణాలకు రక్షణ కల్పించడం ఈ హెల్మెట్ బ్యాంక్ కార్యక్రమం ఏర్పాటు ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడుపుతూ పట్టుబడిన వారికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్ సీ), డ్రైవింగ్ లైసెన్స్ వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు లేదా వాహన సంబంధిత పత్రాలను సమర్పించిన అనంతరం ఉచితంగా హెల్మెట్ అందజేయబడుతుందని తెలిపారు. హెల్మెట్ తీసుకున్న వాహనదారుడు 24 గంటలలోపు తన సొంత హెల్మెట్ కొనుగోలు చేసి, పోలీసుల వద్ద నుండి తీసుకున్న హెల్మెట్‌ను తిరిగి హెల్మెట్ బ్యాంకుకు అప్పగించాల్సి ఉంటుందని వివరించారు. తద్వారా ఆ హెల్మెట్‌ను ఇతర అవసరమైన వాహనదారులకు కూడా అందుబాటులో ఉంటుం దన్నారు. హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడం, రోడ్డు ప్రమాదాల సమయంలో తలకు సంభవించే తీవ్ర గాయాలు, ప్రాణాపాయ ప్రమాదాలను తగ్గించడం ఈ కార్యక్రమం నిర్వహణ ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహన దారులం దరూ తప్పనిసరిగా హెల్మెట్





ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదివరకే మూడు నెలల క్రితం గోపాలపురం, బేగంపేట, తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధుల్లో హెల్మెట్ బ్యాంకులను ప్రారంభించగా, అవి విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో లభించిన సానుకూల స్పందనను దృష్టిలో ఉంచుకొని, మరింత మంది ద్విచక్ర వాహనదారులకు చేరువ కావడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధికి కూడా విస్తరించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్-1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ చొరవతో, ఈ రోజు ఇక్కడ హెల్మెట్ బ్యాంక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిం చేందుకు 150 హెల్మెట్లను విరాళంగా అందించిన వాల్యూ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ హెడ్ ఆఫ్ మార్కెటింగ్ అంజని, సంస్థ ప్రతినిధి నితిన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హెల్మెట్ అనేది కేవలం జరిమానా నుంచి తప్పించుకునే సాధనం కాదు... అది ప్రాణాలను కాపాడే రక్షణ కవచం. జరిమానా భయంతో కాదు, మీ ప్రాణాల విలువను గుర్తించి హెల్మెట్ ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులందరూ ఐఎస్ఐ (ఐఎస్ ఐ) గుర్తింపు కలిగిన హెల్మెట్లను తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఇన్స్పెక్టర్ జి. జనకిరాము లు, బేగంపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసులు, అడిషనల్ ఇన్స్పెక్టర్ డి.ప్రమోద్ కుమార్, తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన వి.సర్దార్ నాయక్, అడిషనల్ ఇన్స్పెక్టర్ వెంకట రమణయ్య పాల్గొన్నారు.

హాయ్ బోలోదిల్ ఖోలో నో సోలో సాథ్ చలో సైబరాబాద్ మూ వ్స్ తో-ట్రాఫిక్ రద్దీకి స్వస్తి చెప్పండి

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్

శేరిలింగంపల్లి .నవంబర్ 24: (విజన్ ఆంధ్ర) : సైబరాబాద్: ఒక వాహనంలో ఒక్కరే ప్రయాణించే పద్ధతికి స్వస్తి పలికి, వాహనాలను పంచుకొని ప్రయాణించే ఉమ్మడి విధానాన్ని (షేర్డ్ మొబిలిటీ), ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (SCSC) ఛైర్మన్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో రాయదుర్గంలోని టీ-హబ్ (T-Hub) వేదికగా జరగనున్న మూడు రోజుల పట్టణ రవాణా కార్యక్రమం 'సైబరాబాద్ మూవ్స్ 2026' (Cyberabad Moves 2026)పై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సైబరాబాద్‌లో నివసించేవారు, ఇక్కడ విధులు నిర్వర్తించేవారు, ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించేవారు 'మేము సైతం' అంటూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని "హాయ్ బోలో, దిల్ ఖోలో, నో సోలో, సాథ్ చలో!" అనే నినాదంతో పిలుపునిచ్చారు. ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ తీవ్రమవుతున్న పట్టణ సమస్య అని, దీని పరిష్కారంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం, బాధ్యత కీలకమని సీపీ స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనంపై వచ్చేవారు



మరొకరిని వెంట తీసుకురావాలని, ఐదు సీట్ల కారులో ఒక్కరే ప్రయాణించకుండా కనీసం మరొకరితో కలిసి రావాలని సూచించారు. పిల్లలను పాఠశాలలకు చేర్చేందుకు కార్లలో పలుమార్లు రాకపోకలు సాగించే తల్లిదండ్రులు పునరాలోచించాలని కోరారు. సైకిళ్లపై వచ్చేవారికి ప్రత్యేక మార్గం, సురక్షిత ప్రయాణంతో పాటు కోరిన సమయంలో ఆటంకం లేని రాకపోకలకు వెసులుబాటు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పోలీసుల వద్ద ఉన్న సమాచారం, సీసీటీవీ కెమెరాలు, వాహన గణన యంత్రాల ద్వారా ప్రతి వీధిలో గతంలో ఉన్న రద్దీని ఈ మూడు రోజులతో పోల్చి, రద్దీ లేని రహదారులను ప్రత్యక్షంగా చూపిస్తామని వెల్లడించారు. జేఎన్‌టీయూ నుంచి ఐకియా ఐటీ కారిడార్ వైపు వచ్చేవారిలో దాదాపు 65% మంది అదే ప్రాంతం నుంచి గంట, గంటన్నర వ్యవధిలోనే చేరుకుంటుండటంతో రహదారులు స్తంభిస్తున్నాయని సీపీ పేర్కొన్నారు. ఆ సమయంలో ఆర్టీసీ సహకారంతో అధిక సంఖ్యలో బస్సులు నడుపుతున్నామని తెలిపారు. గత నెల రోజులుగా నివాసితుల సంక్షేమ సంఘాలు, ఐటీ సంస్థలు, ఆసుపత్రులు, ఇతర భాగస్వామ్య వర్గాలతో విస్తృతంగా చర్చలు జరిపామని, ఫీనిక్స్, ఇన్ఫోసిస్ సంస్థలు ఉద్యోగుల్లో కార్‌పూలింగ్‌ను ప్రోత్సహించేందుకు, ప్రోత్సాహకాలు అందించే అవకాశాలను పరిశీలించేందుకు ముందుకొచ్చాయని వివరించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (CMC), ఆర్టీసీ, హెచ్ఎండీఎల్ (HMRL), హెచ్ఎండీఏ (HMDA) ఈ ఉద్యమంలో భాగస్వాములుగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. శేరిలింగంపల్లి డీసీపీ శ్రీ సిహెచ్. శ్రీనివాస్, ఐపీఎస్ మాట్లాడుతూ.. కేవలం సాధారణ సూచనలకే పరిమితం కాకుండా ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యంతో పరిష్కారాలను అన్వేషించాలని తెలిపారు. ఐటీ సంస్థలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలతో నిర్వహించిన చర్చల్లో పలు ఆచరణాత్మక సూచనలు వచ్చాయని, ప్రతి ఒక్కరూ తమ ఆలోచనలను పంచుకుంటూ సమాజ స్థాయిలో ట్రాఫిక్ క్రమశిక్షణ, పౌర బాధ్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్ మాట్లాడుతూ.. సీపీ చొరవతో చేపట్టిన 'ట్రాఫిక్ టాక్స్' (Traffic Talks) ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పరిష్కారాలు రూపొందుతాయని, ఈ మూడు రోజులు మెట్రో, ఎంఎంటీఎస్ (MMTS), ఆర్టీసీ సేవలను వినియోగించాలని సూచించారు. టీ-హబ్‌లో ఐటీ సంస్థలు, పాఠశాలలు, ఆసుపత్రులు, వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో కార్యశా లలు (వర్క్‌షాప్‌లు), సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి విసూత్న ఆలోచనలను స్వీకరిస్తా మని ట్రాఫిక్-I డీసీపీ డా. ఎస్. రవికుమార్ తెలిపారు. "ట్రాఫిక్‌ను సృష్టించేది మనమే; దాన్ని తగ్గించాల్సిన బాధ్యత కూడా మనదే" అని ట్రాఫిక్-I అదనపు డీసీపీ శమ హనుమంత రావు ఉద్ఘాటించారు. కేవలం సమావేశానికి హాజరై ప్రదర్శనను తిలకించడమే కాకుండా, రద్దీ లేని సైబరాబాద్‌ను స్వయంగా అనుభవించి పదిమందికి తెలియజేయాలని సీపీ డా. ఎం. రమేష్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్. శ్రీనివాస్, ఐపీఎస్, ఎస్సీఎస్‌సీ సీఈఓ నవీద్ ఆలం ఖాన్, ఇతర సీనియర్ ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువనాయకత్వమే లక్ష్యంగా వైసీపీ.... బీలో 50 వారికే ఛాన్స్



కర్నూలు, నవంబరు 24 : వైసీపీ లేట్ గా అయినా లేటెస్ట్ గా కీలక నిర్ణయం తీసుకోబోతోంది అని అంటున్నారు. ఇంకా చెప్పాలీ అంటే ఏపీలో టీడీపీ విజయవంతంగా అమలు చేస్తున్న విధానాన్ని వైసీపీ కూడా రానున్న కాలంలో అమలు చేసేందుకు రెడీ అవుతోంది. దాంతో వైసీపీలో ఇది అతి పెద్ద చర్చగానే కాదు భారీ ప్రక్షాళనకు నాందీ ప్రస్థానం గా ఉంటుంది అని అంటున్నారు. ఎందుకంటే వైసీపీలో అత్యధికులను ప్రభావితం చేసే సంచలన నిర్ణయంగా ఇది ఉండబోతోంది అని అంటున్నారు. భారతదేశంలో రాజకీయ పరంగా చూస్తే జగన్ యువ నేతగానే పరిగణిస్తారు. నిజానికి వైసీపీని ఏర్పాటు చేసినపుడు జగన్ 35 ఏళ్ళ యువకుడు. అలా యువ నాయకత్వంలో ఒక కొత్త పార్టీ ఏపీలో ఏర్పాటు అవుతుందని ఆనాడు అంతా అనుకున్నారు. తీరా చూస్తే అందులో అంతా సీనియర్లకే పెద్ద పీట వేస్తూ వచ్చారు. అప్పటికే యాభైలు దాటిన వారు అంతా కాంగ్రెస్ నుంచి వైసీపీలో చేరి జిల్లాల స్థాయిలో రాజకీయంగా కుదురుకున్నారు. తమ మాటే వేదం అన్నట్లుగా వారు జిల్లాలను శాసిస్తూ వచ్చారు. గత మూడు ఎన్నికల్లో కూడా వైసీపీ వారికే టికెట్లు ఇస్తూ వచ్చింది. వైసీపీ సామాజిక సమీకరణలు రాజకీయ వ్యూహాలు బాగానే ఉన్నా పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో మాత్రం విఫలం అయింది అన్నది అయితే ఎపుడూ ఒక చర్చగా ఉంది. ఇక తెలుగుదేశం పార్టీ చూస్తే నాలుగున్నర దశాబ్దాలు చూసిన పార్టీ. ఒక విధంగా చెప్పాలంటే టీడీపీలోనే ఎక్కువ సీనియర్ నేతలు ఉన్నారు. వైసీపీ కోరి ఆ భారాన్ని తగిలించుకుంటే టీడీపీ నెమ్మదిగా వదిలించుకుంటూ వస్తోంది. ఆ పార్టీ 2024 ఎన్నికల నుంచి ఈ ప్రయోగాన్ని అమలు చేస్తూ వస్తోంది. దాంతో టీడీపీ ఎమ్మెల్యేలలో సగానికి సగం మంది యువతే కనిపిస్తున్నారు. అలాగే మంత్రులలో కూడా యంగ్ బ్యాచ్ ఎక్కువగా ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం ఏరి కోరి యువతకే టీడీపీ పట్టం కట్టింది. అది మంచి ఫలితాలను ఇచ్చింది. వైసీపీ విషయానికి వస్తే ఈ విషయంలో పూర్తిగా వెనుకబడి ఉందని అంటున్నారు. దాంతో వైసీపీ ఇపుడు రూట్ మార్చి అయినా కొత్త తరానికి యువతకు చాన్స్ ఇవ్వాలని చూస్తోంది. ఈ మధ్య కాలంలో జగన్ నోట పదే పదే జెన్ జీ అన్న మాట వస్తోంది. జెన్ జీ తరాన్ని ఆకట్టుకోవాలంటే కచ్చితంగా యువతకే పెద్ద పీట వేయాల్సి ఉంటుందని అధినాయకత్వం ఆలోచనలు చేస్తోంది అని అంటున్నారు. దాని కోసం వైసీపీ భారీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది అని చెబుతున్నారు. సగానికి పైగా ఇంచార్జిల పనితీరు బాగు లేదని ప్రచారం సాగుతున్న నేపధ్యంలో ఇదే అదనుగా పార్టీలో యువ రక్తాన్ని కూడా ఎక్కించాలని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారువైసీపీలో ఇక మీదట ఎంపీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినపుడు ఏజ్ 50 లోపు ఉండేలా చర్యలు తీసుకుంటుందని ప్రచారం అయితే సాగుతోంది. ఇంకా గట్టిగా చెప్పాలీ అంటే పార్టీలో పాతిక నుంచి నలభై మధ్యలో ఉన్న వారికే నాయకత్వ పగ్గాలు అప్పగించాలని చూస్తోంది అని అంటున్నారు. అదే కనుక జరిగితే వైసీపీలో అత్యధికులు గా ఉన్న సీనియర్లకు గండం తప్పదని అంటున్నారు. అయితే చాలా మంది ఇప్పటికే దీని మీద ఆలోచిస్తున్నారని తాము కనుక కాకపోతే తమ వారసులను బరిలోకి దింపి 2029 లో పోటీకి ఉంచాలని ప్లాన్స్ చేస్తున్నారు అని అంటున్నారు. మరి వారసులకే టికెట్లు ఇచ్చుకుంటూ పోతే కనుక వైసీపీ అనుకుంటున్న కొత్త నెత్తురు, ఫ్రెష్ లుక్ వస్తుందా అన్నది కూడా చర్చగా ఉంది. అయితే సమర్ధులైన వారసులకు ప్రాధాన్యత ఇస్తూనే ఎక్కువగా కొత్త వారికి ప్రోత్సాహం అందిస్తేనే పార్టీకి సుదీర్ఘ కాలంలో ప్రయోజనం ఉంటుందని ఫ్యాన్ పార్టీలో చర్చ అయితే సాగుతోంది అంటున్నారు.

ఫంక్షన్లపై కొత్త మార్గదర్శకాలు



హైదరాబాద్, నవంబరు 24 : సాధారణంగా ఎక్కడైనా సరే పార్టీలు కానీ , ఫంక్షన్లు కానీ జరిగాయి అంటే జరిగిన ఆ సమయం.. అక్కడ ఎంతో అందంగా అలంకరించబడి ఉంటుంది. ఒక్కసారి ఆ పార్టీ గాని ఫంక్షన్ గాని అయిపోయిందంటే ఆ ప్రదేశం ఎంత చెత్తగా మారిపోతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం మరీ ఎక్కువ అవుతున్న నేపథ్యంలో పార్టీలు లేదా ఫంక్షన్లు పూర్తయిన తర్వాత ఏర్పడే వీటి చెత్త పర్యావరణానికి కూడా హానిని కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఎంతమంది ఎన్ని రకాలుగా చెప్పినా పార్టీ, సమావేశాలు ,బహిరంగ సభలు , ఫంక్షన్ నిర్వాహకులు వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం లేదు దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఇకపై రూల్స్ అతిక్రమిస్తే శిక్ష తప్పదు అంటూ హుకుం జారీ చేశారు కార్పొరేషన్ పరిధిలో భారీగా జరిగే వేడుకలు, బహిరంగ సభలు, సమావేశాలు , ఫంక్షన్ ల నిర్వహణ విషయంలో కఠిన నిర్ణయాలకు సిద్ధం అయ్యారు సైబరాబాద్ కమిషనర్. వేడుకల పేరుతో ఎక్కడపడితే అక్కడ చెత్త వేసి చేతులు దులుపుకునే నిర్వాహకల తీరుకు అడ్డుకట్ట వేస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. అందులో భాగంగానే వందమందికి పైగా పాల్గొనే ఎలాంటి కార్యక్రమం నిర్వహించాలన్నా సరే.. కనీసం మూడు పని రోజుల ముందే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పోర్టల్ ద్వారా స్థానిక సంస్థకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అంతేకాదు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలోని రూల్ 5(1)(జే) ప్రకారం ఈ ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని తడి చెత్త , పొడి చెత్తను వేరు చేసి ఆథరైజ్డ్ ఏజెన్సీలకు ఇవ్వాలి అని సీఎంసీ పరిధిలోని డెప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. అంతేకాదు అనుమతులు లేని బహిరంగ సభ ప్రదేశాలలో జరిగే సమావేశాలు, ఈవెంట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని, తమ పరిధిలోని ఫంక్షన్ హాల్ యాజమాన్యాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థలు నిర్వహకులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి అంటూ డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. సిఎంసి పరిధిలో పరిశుభ్రతను కాపాడడానికి ఈ ఆదేశాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపిన ఆయన.. పోర్టల్ వినియోగంపై అవగాహన కల్పించడంతోపాటు శానిటేషన్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ఆదేశాలు అమలు అయ్యేలా పర్యవేక్షించాలని కూడా స్పష్టం చేశారు. మొత్తానికైతే కమిషనర్ తీసుకొచ్చిన ఈ రూల్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఇలాంటి రూల్స్ అన్ని ప్రదేశాలలో వస్తే ఇకపై చెత్తకు చోటు ఉండదు అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. శుభ్రతపై అవగాహన ఉన్న కొంతమంది పాటించకపోవడం, పరిసరాలను అపరిశుభ్రంగా మార్చడం పర్యావరణానికి హాని కలిగించడం లాంటి పనుల వల్ల ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు అందుకే ఇలాంటి ఆంక్షలు విధిస్తే కచ్చితంగా ఇటువంటి ఇబ్బందులకు చోటు ఉండదు అంటూ ప్రజలు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. ఇక ఇలాంటి రూల్స్ అన్నిచోట్ల రావాలని కూడా కోరుకుంటుండడం గమనార్హం.

రంగంలోకి దిగిన ఏఐసీసీ



హైదరాబాద్, నవంబరు 24 : తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత క్రమశిక్షణ ఉల్లంఘనలపై అధిష్టానం దృష్టి సారించినట్లు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్,నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రకటించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పార్టీ లక్ష్మణ రేఖ ను దాటి మాట్లాడినట్లు వచ్చిన ఫిర్యాదులను తాను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు వివరించానని, ఆయన ఆ విషయాన్ని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దృష్టికి తీసుకెళ్లారని మల్లు రవి పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వ విధానాలు, నాయకత్వంపై వీరు చేసిన బహిరంగ వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి.అయితే, తెలంగాణ కాంగ్రెస్ నూతన వ్యవహారాల ఇంచార్జ్‌గా బి.ఎం. సందీప్ ఇప్పుడే బాధ్యతలు స్వీకరించినందున, అధిష్టానం తక్షణమే కఠిన చర్యలకు ఉపక్రమించకపోవచ్చని అభిప్రాయపడుతున్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జ్ రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, నేతల మధ్య ఉన్న సమీకరణాలు , అసంతృప్తికి గల కారణాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశాలతో పాటు, అసమ్మతి వ్యక్తం చేస్తున్న నేతలతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలు సేకరించేందుకే అధిష్టానం ప్రాధాన్యత ఇస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం.తక్షణమే వేటు వేయడం వంటి నిర్ణయాలు తీసుకోకపోయినప్పటికీ, భవిష్యత్తులో ఎవరైనా మరోసారి గీత దాటి బహిరంగ విమర్శలకు దిగితే మాత్రం ఉపేక్షించేది లేదన్న బలమైన సంకేతాలను ఏఐసీసీ పంపించనుందని పరిశీలకులు భావిస్తున్నారు.పార్టీలో అంతర్గత సమస్యలు లేదా అభిప్రాయ భేదాలు ఏవైనా ఉంటే వాటిని పార్టీ వేదికలపైనే చర్చించాలని, బహిరంగ వేదికలపై మాట్లాడటం వల్ల ప్రతిపక్షాలకు ఆయుధాలు ఇచ్





సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జమ్మూ క్రీడల్లో గిరిజన ఖమ్మం బిడ్డకు బంగారు పతకాల పంట

- బీటెక్ మొదటి సంవత్సరం నుండి ఫైనల్ ఇయర్ వరకు ఖోఖోలో వరుసగా నాలుగుసార్లు స్వర్ణ పతకాలు..
- పరుగుపందెంలోనూ ప్రథమ స్థానం
- రాబోయే (ఏఐయు) జాతీయ క్రీడల ఖోఖో జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైన ఎర్రబంజర తండా ముత్యం సిద్ధార్థ రాథోడ్..
- అభినందనల వెల్లువ

కల్లూరు, నవంబర్ 24: విజన్ ఆంధ్ర : కల్లూరు మండల పరిధిలోని మారుమూల గిరిజన తండాలో పుట్టి, ఉన్నత చదువుల నిమిత్తం సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జమ్మూకు వెళ్లి, విశ్వవిద్యాలయ స్థాయి క్రీడా పోటీల్లో బంగారు పతకాలు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు గిరిజన విద్యార్థి బానోతు సిద్ధార్థ రాథోడ్. కల్లూరు మండలం ఎర్రబంజర గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టి, సెలవులకు ఇంటికొస్తే వ్యవసాయ కూలీ పనులకు వెళ్లే సిద్ధార్థ.. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకొస్తున్నాడు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జమ్మూ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వవిద్యాలయ స్థాయి క్రీడా పోటీల్లో పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అంతేకాకుండా, బీటెక్ మొదటి సంవత్సరం నుండి చివరి సంవత్సరం వరకు జరిగిన యూనివర్సిటీ స్థాయి ఖోఖో పోటీల్లో వరుసగా నాలుగుసార్లు బంగారు పతకాలు సాధించి తన తిరుగులేని సత్తా చాటాడు. సిద్ధార్థ క్రీడా ప్రతిభను గుర్తించిన విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, రాబోయే ఆల్ ఇండియా ఇంటర్-యూనివర్సిటీ (ఏఐయు) క్రీడల ఖోఖో జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేయడం విశేషం. ప్రస్తుతం సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జమ్మూలో బీటెక్ సైబర్ సెక్యూరిటీ కోర్సు చివరి సంవత్సరం చదువుతున్న సిద్ధార్థ, చిన్న వయసులోనే క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకు, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విజయాలను అందుకుంటున్నాడు. తాజా విజయాన్ని పురస్కరించుకుని విశ్వవిద్యాలయ యాజమాన్యం, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ (హెచ్ ఓ డి), ప్రొఫెసర్లు, అధ్యాపక బృందం సిద్ధార్థను ఘనంగా సన్మానించి అభినందించారు. ఆయన సాధించిన విజయాలు, (ఏ ఐ యు) జట్టు కెప్టెన్‌గా ఎంపిక కావడం ఇతర విద్యార్థులకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కల్లూరు మండలం గోకవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రబంజర గ్రామానికి చెందిన కారు డ్రైవర్ కుమారుడైన సిద్ధార్థ.. రెక్కాడితే కానీ డొక్కాడని పేదరికంలో, హాస్టల్ ఫీజు కట్టడానికి కూడా డబ్బులు లేక తల్లి వ్యవసాయ కూలీ పనులకు వెళ్తూ చదివించగా, నేడు జాతీయ స్థాయిలో రాణిస్తున్నాడు. బానోతు కృష్ణ రాథోడ్, పద్మ దంపతుల చిన్న కుమారుడైన సిద్ధార్థ సాధించిన విజయాలతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మారుమూల తండా నుంచి సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జమ్మూ వరకు ఎదిగి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్న తమ బిడ్డను చూసి గ్రామస్తులు గర్వపడుతున్నారు. ఇలాంటి ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులను ప్రభుత్వం గుర్తించి, క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు తగిన ప్రోత్సాహం, ఆర్థిక సహకారం అందించాలని గ్రామస్తులు, క్రీడాభిమానులు కోరుతున్నారు. సరైన ప్రోత్సాహం లభిస్తే గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించగలరని అభిప్రాయపడుతున్నారు.

టవర్లు, సిమ్ లేకుండానే పనిచేసే రేడియో

- సైన్యం కోసం హైదరాబాద్ విద్యార్థి అద్భుత ఆవిష్కరణ
- సైన్యం కోసం బిట్స్ పిలానీ విద్యార్థి స్వదేశీ పరికరం
- సిమ్ కార్డులు, శాటిలైట్ లేకుండా పనిచేసే టెక్నాలజీ
- కేవలం 180 గ్రాముల బరువుతో 'క్రాత్ కంట్రోల్'
- విదేశీ పరికరాల కంటే నాలుగింతలు తక్కువ ధర
- ఇప్పటికే ఆర్మీ యూనిట్లకు డెమో ప్రదర్శన



హైదరాబాద్, నవంబర్ 24: విజన్ ఆంధ్ర : భారత సైనిక సమాచార వ్యవస్థలో సరికొత్త విప్లవానికి హైదరాబాద్ బిట్స్ పిలానీ విద్యార్థి శ్రీకారం చుట్టాడు. బిట్స్ పిలానీ హైదరాబాద్ క్యాంపస్‌కు చెందిన 20 ఏళ్ల విద్యార్థి సమర్థ్ అలోక్ శ్రీవాస్తవ, తన స్టార్టప్ 'క్రాత్‌వీల్ ప్రైవేట్ లిమిటెడ్' (Krathveil Private Limited) ద్వారా సైన్యం కోసం అత్యాధునిక స్వదేశీ కమ్యూనికేషన్ పరికరాన్ని అభివృద్ధి చేశాడు. దీనికి 'క్రాత్ కంట్రోల్' (Krath Control) అని పేరు పెట్టాడు. 'క్రాత్ కంట్రోల్' అనేది జేబులో సులభంగా ఇమిడిపోయే, పూర్తి ఎన్‌క్రిప్టెడ్ మెష్-రేడియో కమ్యూనికేషన్ వ్యవస్థ. దీని బరువు కేవలం 180 గ్రాముల కంటే తక్కువగా ఉంటుంది. ఎలాంటి మొబైల్ టవర్లు, సిమ్ కార్డులు లేదా శాటిలైట్ నెట్‌వర్క్ ఆధారపడకుండానే ఇది పనిచేయడం దీని ప్రత్యేకత. సరిహద్దుల్లో, అటవీ ప్రాంతాల్లో సైనికులు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి, లైవ్ లొకేషన్ షేర్ చేసుకోవడానికి, మ్యాప్‌లు మరియు ఇతర కీలక సమాచార డేటాను వేగంగా మార్పిడి చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ పరికరంలో అత్యంత కీలకమైన 'సెల్ఫ్-హీలింగ్ నెట్‌వర్క్' సాంకేతికతను జోడించారు. ఒకవేళ ఆపరేషన్ సమయంలో ఏదైనా ఒక డివైస్ పాడైపోయినా లేదా నెట్‌వర్క్ కోల్పోయినా, మొత్తం వ్యవస్థ ఆగిపోదు. వెంటనే నెట్‌వర్క్ స్వయంచాలకంగా వేరొక ప్రత్యామ్నాయ మార్గాన్ని కనుగొని సమాచార ప్రసారానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూస్తుంది. అత్యవసర మిలిటరీ ఆపరేషన్లలో ఈ ఫీచర్ సైనికులకు ఎంతగానో రక్షణగా నిలుస్తుంది. ఈ వ్యవస్థ ద్వారా సైన్యానికి భారీగా ఖర్చు తగ్గే అవకాశముంది. ప్రస్తుతం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ఇలాంటి కమ్యూనికేషన్ వ్యవస్థల ఖర్చు యూనిట్‌కు సుమారు రూ.2 లక్షల వరకు ఉంటోంది. అయితే స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'క్రాత్ కంట్రోల్' పరికరం కేవలం రూ.40,000 నుంచి రూ.50,000 లోపే అందుబాటులోకి రానుంది. సమర్థ్ అభివృద్ధి చేసిన ఈ డివైస్‌ను ఇప్పటికే భారత సైన్యంలోని రెండు యూనిట్లతో పాటు ఆర్మీ డిఫెన్స్ కాలేజీ ముందు విజయవంతంగా ప్రదర్శించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ప్రోటోటైప్ దశలో ఉందని, త్వరలోనే అధికారిక ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేసుకుని భారత సైన్యంలోకి ప్రవేశించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. తక్కువ ఖర్చుతో అద్భుతమైన టెక్నాలజీని సైన్యానికి అందించేందుకు ఒక భారతీయ విద్యార్థి చేసిన ఈ ప్రయత్నంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

11వ తరగతి బోర్డు పరీక్షలు ఉంటాయా, ఉండవా?

- విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ
- ఇంటర్ విద్య పాఠశాల విద్యలో విలీనం వేళ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చర్చ
- హాజరు, ఉత్తీర్ణతపై ప్రభావం పడుతుందా?



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 24, విజన్ ఆంధ్ర: పాఠశాల విద్యలో ఇంటర్ విలీనం వేళ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతోంది. 11వ తరగతికి బోర్డు పరీక్షలు ఉంటాయా, ఉండవా అనే అంశంపై విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. 11వ తరగతికి బోర్డు పరీక్షలు వద్దని చాలా మంది అభిప్రాయపడుతున్నారని విద్యాశాఖలోని ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో 11వ తరగతికి బోర్డు పరీక్షలు లేని విధానం అమల్లో ఉందని, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని కొందరు వాదిస్తున్నారు. 11వ తరగతి అనేది 12వ తరగతికి పునాది వేసే సంవత్సరమని, ఆ సంవత్సరంలో పరీక్షల ఒత్తిడి లేకుండా చదువుకోవడానికి అవకాశం ఇవ్వాలని వారు కోరుతున్నారు. అయితే దీనిపై మరో వాదన కూడా బలంగా వినిపిస్తోంది. జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల హాజరు సగటున 65 శాతానికి మించడం లేదని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు 11వ తరగతి బోర్డు పరీక్షలు రద్దు అయితే ఈ హాజరు శాతం మరింత తగ్గే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోర్డు పరీక్షలు ఉంటేనే విద్యార్థులు కాలేజీకి వచ్చి చదువుతారని, పరీక్షలు లేకపోతే కాలేజీకి రావడం తగ్గిపోతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పరీక్షలు ఉంటేనే చదువుపై దృష్టి పెడతారని వారు చెబుతున్నారు.

ఉత్తీర్ణత శాతంపై ప్రభావం

ఇంటర్ మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 66.94గా ఉంది. బోర్డు పరీక్షలు రద్దు అయితే విద్యార్థులు పరీక్షలను తేలికగా తీసుకుంటే ఈ ఉత్తీర్ణత శాతం మరింత తగ్గుతుందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. పరీక్షలు అనేవి విద్యార్థులను చదివించే ఒక సాధనమని, పరీక్షలు లేకపోతే విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేసే అవకాశం ఉందని వారు అంటున్నారు. 11వ తరగతిలో సరిగా చదవకపోతే 12వ తరగతిలో ఇబ్బందులు ఎదురవుతాయని వారు స్పష్టం చేస్తున్నారు.

JEE, NEET లపై ప్రభావం

11వ తరగతి పాఠ్యాంశాలను తేలికగా తీసుకుంటే 12వ తరగతి పాఠ్యాంశాలు అర్థం కావని నిపుణులు చెబుతున్నారు. ఈ రెండేళ్ల సిలబస్ ఆధారంగానే JEE మెయిన్, అడ్వాన్స్, నీట్, CUET ప్రవేశ పరీక్షలు ఉంటాయి. కాబట్టి 11వ తరగతి పరీక్షలు రద్దు చేస్తే విద్యార్థులు ఆ సంవత్సరాన్ని తేలికగా తీసుకొని 12వ తరగతిలో ఎక్కువ ఒత్తిడికి లోనవుతారని విశ్లేషకుల అభిప్రాయం. ముఖ్యంగా JEE, NEET వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు 11వ తరగతి పునాది చాలా ముఖ్యమని వారు చెబుతున్నారు. 11వ తరగతిలోనే సిలబస్ పూర్తిగా చదవకపోతే, 12వ తరగతిలో రెండేళ్ల సిలబస్ ఒకేసారి చదవాల్సి వస్తుందని, దీనివల్ల విద్యార్థులపై ఒత్తిడి రెట్టింపు అవుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

ఏం జరగబోతోంది?

ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు, హాజరు, ఉత్తీర్ణత, పోటీ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. బోర్డు పరీక్షలు ఉంచాలా, వద్దా అనే అంశంపై విద్యాశాఖ అధికారులు, నిపుణులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

హైదరాబాద్‌లో విషాద ఘటన: సెప్టిక్ ట్యాంక్‌లో విషవాయువులు.. క్లీనింగ్ కు దిగి ముగ్గురు మృతి

- బాచుపల్లి దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్‌లో ఘటన
- సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ చేస్తూ ముగ్గురు కార్మికులు మృతి
- విషవాయువులు పీల్చి ఊపిరాడక ప్రాణాలు కోల్పోయిన వైనం
- మృతులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారిగా గుర్తింపు
- మృతదేహాలను బయటకు తీసిన హైడ్రా, ఫైర్ సిబ్బంది



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ అపార్ట్‌మెంట్‌లోని సెప్టిక్ ట్యాంక్‌ను శుభ్రం చేసేందుకు లోపలికి దిగిన ముగ్గురు కార్మికులు విషవాయువులు పీల్చి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బాచుపల్లి పరిధిలోని ఏపీఆర్ ఎన్‌క్లేవ్, దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్‌లో ఈ దుర్ఘటన జరిగింది. మృతులను శ్రీకాకుళం జిల్లాకు చెందిన పవన్ యల్లా (20), కె.షణ్ముఖరావు అలియాస్ సుమన్ (26), సురేష్ (24)గా గుర్తించారు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన ముగ్గురు యువకులు ఇలా అర్ధాంతరంగా మృతి చెందడంతో వారి కుటుంబాల్లో తీవ్ర శోకం అలుముకుంది. దినేష్ ఆరిక్ అపార్ట్‌మెంట్ యాజమాన్య సంఘానికి, 'హెచ్ఆర్ ఇన్విరో' అనే ప్రైవేట్ కాంట్రాక్టు సంస్థకు మధ్య సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే పనులకు సంబంధించి ఒప్పందం ఉంది. అపార్ట్‌మెంట్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు సదరు సంస్థ సిబ్బంది తరచూ ఇక్కడ క్లీనింగ్ పనులు నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా హెచ్ఆర్ ఇన్విరో సంస్థకు చెందిన ముగ్గురు కార్మికులు సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయడానికి అపార్ట్‌మెంట్‌కు వచ్చారు. పని ప్రారంభించే క్రమంలో ఒకరి తర్వాత ఒకరు ట్యాంకు లోపలికి దిగారు. అయితే ట్యాంక్ లోపల తీవ్రమైన విషవాయువులు పేరుకుపోయి ఉండటంతో వారు ఊపిరాడక స్పృహతప్పి పడిపోయారు. ఎంతసేపటికీ వారు బయటకు రాకపోవడంతో తోటి సిబ్బంది, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురై పోలీసులకు, అత్యవసర విభాగాలకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే హైడ్రా ఎస్ఎఫ్ఓ శ్రీనివాస్ నేతృత్వంలోని డీఆర్ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) బృందాలు, అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్యాంక్ లోపల దట్టమైన విషవాయువులు వ్యాపించి ఉండటంతో సహాయక చర్యలు క్లిష్టంగా మారాయి. అయినప్పటికీ హైడ్రా, ఫైర్ సిబ్బంది సంయుక్తంగా శ్రమించి, పాతాళకాంత వంటి ప్రత్యేక రెస్క్యూ పరికరాల సాయంతో ముగ్గురి మృతదేహాలను ట్యాంక్ నుంచి బయటకు తీశారు. సెప్టిక్ ట్యాంక్‌లో నిల్వ ఉన్న ప్రమాదకరమైన విషపూరిత వాయువులను పీల్చడం వల్లే ఊపిరాడక వారు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ పనుల్లో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తన సహాయకుడి అకాల మరణం పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి

- రోడ్డు ప్రమాదంలో కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడు మహేందర్ రెడ్డి మృతి
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేసీఆర్
- స్వగ్రామం బందనకల్‌లో అంత్యక్రియలకు హాజరై పాడె మోసిన సంతోష్ కుమార్
- మహేందర్ రెడ్డి చెల్లి చదువు, పెళ్లి బాధ్యతలను కేసీఆర్ చూసుకుంటారని వెల్లడి
- కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పార్టీ భరోసా



హైదరాబాద్, నవంబర్ 24: విజన్ ఆంధ్ర : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన వ్యక్తిగత సహాయకుడు మహేందర్ రెడ్డి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహేందర్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం తెలిసిందే. అతడి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు. మహేందర్ రెడ్డి మరణవార్త తెలియగానే కేసీఆర్ తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. వెంటనే అంత్యక్రియల ఏర్పాట్లను దగ్గరుండి చూసుకోవాలని మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్‌ను ఆదేశించారు. అధినేత ఆదేశాల మేరకు సంతోష్ కుమార్.. ఇతర పార్టీ నేతలు, కేసీఆర్ వ్యక్తిగత సిబ్బందితో కలిసి మహేందర్ రెడ్డి స్వగ్రామమైన బందనకల్‌కు చేరుకున్నారు. అక్కడ మహేందర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో సంతోష్ కుమార్ స్వయంగా పాడె మోశారు. మహేందర్ రెడ్డితో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. మహేందర్ రెడ్డి కుటుంబాన్ని కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకుంటారని స్పష్టం చేశారు. మహేందర్ రెడ్డికి తండ్రి, చెల్లెలు, నాయనమ్మ ఉన్నారని.. వారి బాధ్యతను పార్టీ తీసుకుంటుందని తెలిపారు. మహేందర్ రెడ్డి సోదరి చదువుతో పాటు ఆమె వివాహ బాధ్యతలను స్వయంగా కేసీఆరే చూసుకుంటారని వెల్లడించారు. అలాగే తండ్రి, నాయనమ్మల ఆరోగ్య బాగోగులను కూడా కేసీఆర్ స్వయంగా పర్యవేక్షిస్తారని ఆయన కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు, నేతలు అంజిరెడ్డి, జుబేర్, కేసీఆర్ వ్యక్తిగత కార్యదర్శి (పీఎస్) నాగేందర్ రెడ్డితో పాటు పలువురు కార్యాలయ సిబ్బంది, స్థానిక పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- తెలంగాణ మాదిగ విద్యార్థి జేఏసీ



నవంబర్ 29న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మాదిగ మరియు ఉపకులాల వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లిమాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్రలి లిఅధ్యక్షులు జోగు గణేష్‌లి ఆధ్వర్యంలో ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కళాశాల వద్ద కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. నవంబర్ 29 ఉదయం 11 గంటల నుంచి 4 గంటల వరకు పబ్లిక్ గార్డెన్స్ హైదరాబాదులో మాదిగ ఉపకులాల వనభోజనాలు అలయ్& బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లిబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్‌లి మాదిగ విద్యార్థిని జేఏసీ నాయకులు లిదేవరకొండ నరేష్‌లి రాష్ట్ర కన్వీనర్ లిమీసాల మహేష్‌లి దీూఖీ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు లికల్వకుర్తి శ్రీశైలంలి ఉపాధ్యక్షులు లిఆరెకంటి శ్రీకాంత్‌లి నేతలు ణ. ఓంకార్ దేవరపాగ నాగరాజు సతీష్ ఉపేందర్ రాజగోపాల్, మహేందర్. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు మరో సరికొత్త రవాణా విప్లవం

కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్



కోహెడలో ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్న సీఎం, పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ మార్కెట్ హైదరాబాద్‌కు అత్యంత కీలకమైనదని, దీని ద్వారా రైతులు, వ్యాపారులు, వినియోగదారులందరికీ ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు.

నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని తెలిపిన ముఖ్యమంత్రి, మార్కెట్ నిర్మాణంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. మార్కెట్ అభివృద్ధి పనులతో సమాంతరంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్న సీఎం, మార్కెట్ ప్రారంభమయ్యే నాటికి రోడ్లు, డ్రైనేజీ, నీటి సౌకర్యం, పార్కింగ్ వంటి అన్ని మౌలిక సౌకర్యాలు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

కోహెడ మార్కెట్ పూర్తయితే నగరంలోని పండ్ల వ్యాపారం మరింత వ్యవస్థీకృతమవుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అధికారులు వివరించారు.

IIIT జంక్షన్ వద్ద ఫుట్ బ్రిడ్జి - మల్టీ లెవెల్ పార్కింగ్

సీఎంసీ పరిధిలో IIIT జంక్షన్ వద్ద ఫుట్ బ్రిడ్జికి సంబంధించి పలు డిజైన్లను సీఎం దృష్టికి తీసుకెళ్లిన కమిషనర్. ఆ డిజైన్లను పరిశీలించి పలు సూచనలు చేసిన సీఎం, ఫుట్ బ్రిడ్జి కేవలం దాటడానికి మాత్రమే కాకుండా, ప్రజలకు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉండాలని అన్నారు.

ఫుట్ బ్రిడ్జి సమీపంలో మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించిన ముఖ్యమంత్రి, ఆ ప్రాంతంలో పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉందని, దానిని పరిష్కరించేందుకు మల్టీ లెవెల్ పార్కింగ్ అవసరమని అన్నారు. ఫుట్ బ్రిడ్జి, పార్కింగ్ రెండూ కలిపి ఒకే ప్రణాళికగా రూపొందించాలని ఆదేశించారు.

హైదరాబాద్‌లో PRTS - కొత్త రవాణా వ్యవస్థ

హైదరాబాద్ లో PRTS (Personal Rapid Transit System) ఫేజ్-1 కు సంబంధించి టెక్నో ఎకానమీ ఫీజిబిలిటీని సీఎంకు వివరించిన అధికారులు. PRTS అనేది భవిష్యత్తు రవాణా వ్యవస్థగా చెప్పబడుతోంది. చిన్న చిన్న డ్రైవర్ లెస్ వాహనాలు ప్రత్యేక ట్రాక్‌పై తిరుగుతూ ప్రజలను గమ్యస్థానాలకు చేరుస్తాయి. మెట్రో, బస్సులకు అనుబంధంగా ఈ వ్యవస్థ పనిచేస్తుందని అధికారులు వివరించారు.

కూకట్ పల్లి నుంచి రాయదుర్గ్ మీదుగా బయో డైవర్సిటీ వరకు అలైన్ మెంట్ సాధ్య సాధ్యాలను సీఎంకు తెలిపిన అధికారులు. ఈ మార్గం ఐటీ కారిడార్‌కు ఎంతో కీలకమని, రోజూ లక్షలాది మంది ఉద్యోగులు ఈ మార్గంలో ప్రయాణిస్తారని చెప్పారు.

బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి సెక్రటేరియట్, బషీర్ భాగ్ మీదుగా రాణీ గంజ్ వరకు అలైన్ మెంట్ ప్రతిపాదనలను సీఎంకు వివరించిన అధికారులు. ఈ మార్గం నగర మధ్య ప్రాంతాలను కలుపుతుందని, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య ప్రాంతాలకు ప్రజలు సులభంగా చేరుకోగలుగుతారని వివరించారు.

నెక్లెస్ రోడ్, రాయదుర్గ్, పీపుల్స్ ప్లాజా పరిసరాల్లో PRTS డిపోలను నిర్మించేందుకు అనువైన స్థలాలను గుర్తించి, సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని సూచించిన సీఎం. డిపో పరిసరాల్లో మల్టీ లెవెల్ పార్కింగ్ ఉండేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్న ముఖ్యమంత్రి, ప్రజలు తమ వాహనాలను పార్క్ చేసి PRTS లో ప్రయాణించేలా వ్యవస్థ ఉండాలని అన్నారు.

రూట్స్, డిపోల నిర్మాణం, ఇతర అంశాలపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించిన సీఎం, తొందరపడకుండా అన్ని కోణాల్లో అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

చెరువుల పునరుద్ధరణ - హైడ్రా కమిషనర్ నివేదిక

చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ పురోగతిని సీఎం కు వివరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్. నగరంలోని చెరువులను కాపాడటం, ఆక్రమణలను తొలగించడం, ప్రభుత్వ భూములను పరిరక్షించడంపై హైడ్రా చేపట్టిన చర్యలను వివరించారు.

చెరువుల పునరుద్ధరణలో భాగంగా అవసరమైన చోట ఎస్టీపీల ఏర్పాటు ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన కమిషనర్. చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా ఎస్టీపీలు ఎంతో అవసరమని వివరించారు.

ఎస్టీపీల నిర్మాణం వేగవంతం చేయాలని అధికారులకు సూచించిన సీఎం, చెరువులు శుభ్రంగా ఉంటేనే భూగర్భ జలాలు పెరుగుతాయని, నగరం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.

నగరంలో మెట్ల బావుల పునరుద్ధరణ విషయంలోనూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన సీఎం. మెట్ల బావులు హైదరాబాద్ చరిత్ర, సంస్కృతికి ప్రతీకలని, వాటిని కాపాడి పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.

మొత్తంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ సమీక్ష కీలకంగా మారింది. ౮=ూ వంటి ఆధునిక రవాణా వ్యవస్థ, కోహెడ మార్కెట్, చెరువుల పునరుద్ధరణ వంటి పనులు పూర్తయితే నగర రూపురేఖలే మారిపోతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.